
బుధవారం 1 జూలై 2026
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



నాయకత్వ కేంద్రాలుగా ట్రైబల్ వర్సిటీలు

సీటీయూఏపీ తొలి స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముర్ము

- వివరాలు 3 లో.

## ఖనిజ నిల్వలపై

# మినరల్ మ్యాపింగ్

- ఖనిజాలకు విలువ జోడింపుపై ప్రత్యేక దృష్టి
- మినరల్ వెల్త్ మార్కెట్ క్యాపిటలైజేషన్‌పై స్టడీ
- టెక్నాలజీతో ఉచిత ఇసుక సరఫరా కట్టదిట్టం
- గనుల శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో విలువైన ఖనిజ నిల్వల్ని గుర్తించేలా మినరల్ మ్యాపింగ్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. క్రిటికల్ మినరల్స్, బల్క్ మినరల్స్‌తోపాటు విలువైన లోహాలు లభ్యమయ్యే ప్రాంతాల మ్యాపింగ్ జరగాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వెలికి తీసే ఖనిజాలకు విలువ జోడించేలా ప్రాసెసింగ్ ప్రక్రియను నిర్వహించే అంశంపైనా దృష్టి సారించాలని సూచించారు.

2

# లక్ష్యం.. లాస్ట్‌మైల్ కనెక్టివిటీ!

2

- మరింత పటిష్టంగా సమాచార నెట్వర్క్
- డిజిటల్ లిటరసికీ ఆపరేటర్ల సహకారం అవసరం
- నెట్వర్క్ బలోపేతంపై సర్వీసు ప్రొవైడర్లకు ఆదేశాలు
- కమ్యూనికేషన్ నెట్వర్క్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష



## ప్రజా జీవితాల్లో

# మార్పుతెచ్చేదే అసలైన విద్య

- నాణ్యమైన విద్య సమాజంలోని ప్రతి వర్గానికీ చేరాలి
- అన్ని ప్రాంతాల అభివృద్ధితోనే వికసిత్ భారత్ సాకారం
- స్వయంకృషితో రాష్ట్రపతిగా ఎదిగిన వ్యక్తి ద్రౌపది ముర్ము
- విద్యార్థులను భవిష్యత్ నాయకులుగా తీర్చిదిద్దుతాం
- విశాఖ కేంద్రీయ గిరిజన వర్సిటీ స్నాతకోత్సవంలో మంత్రి లోకేష్

4

ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే అసలైన విద్య అని, నాణ్యమైన విద్య సమాజంలోని ప్రతి వర్గానికి చేరాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖ నోవాటెల్ హోటల్‌లో జరిగిన కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం తొలి స్నాతకోత్సవంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ వేడుకకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.



# మంగళగిరిలో క్రికెట్ పండుగ

- ఐపీఎల్ ఫైనల్స్‌ను తలపించిన ఏపీఎల్ ఫైనల్స్
- ఆధునీకరించిన ఏసీఏ అంతర్జాతీయ స్టేడియంలో తుది పోరు
- శ్రీకారం చుట్టిన విద్యా మంత్రి నారా లోకేష్
- సింహాద్రి వైజాగ్ లయన్స్ జట్టుపై భీమవరం బుల్స్ ఘన విజయం
- గెలిచిన, రన్నర్ రప్‌గా నిలిచిన జట్లకు ట్రోఫీ ప్రదానం చేసిన యువనేత

6

## మామిడి రైతును మోసగించింది

# గొడ్డలిపార్టీనే



- నేడు కూటమి ప్రభుత్వంపై బురద చల్లే కుట్ర
- రైతును ఆదుకునేందుకు మేము కట్టుబడి ఉన్నాం
- గత ఏడాది రూ.190 కోట్ల సాయం చేశాం
- ఈ ఏడాది కూడా అండగా నిలబడతాం
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

9


## పారిశ్రామిక ప్రగతిలో

# సరికొత్త రికార్డ్



- రెండేళ్లలో ఏపీకి క్యూ కట్టిన పరిశ్రమలు
- రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు బ్రాండ్‌తోనే ఇది సాధ్యం
- 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే మా బాధ్యత
- పరిశ్రమల శాఖ మంత్రి టి.జి.భరత్

9



## మహిళా సాధికారత: దేశానికే దిక్సూచి ఏపీ!



8

కట్టెలు ఏరుకునే చేతులు ఇవాళ కంపెనీలు నడిపిస్తున్నాయి. పూట గడవని జీవితాలు ఇవాళ లక్షల రూపాయల వ్యాపారాలను పరిగెత్తిస్తున్నాయి. డ్వాక్రా సంఘం గుమ్మం దగ్గర నిలబడి అప్పు అడిగే మహిళ, ఇవాళ తన సొంత పరిశ్రమకు యజమానురాలిగా మారిన దృశ్యం ఆంధ్రప్రదేశ్‌లో నిత్యకృత్యమైంది. రూ.1,495.50 కోట్ల రుణాలు, 1.47 లక్షల మంది మహిళల కలలు –ఇవి కేవలం గణాంకాలు కావు, బతుకుపోరులో గెలిచిన కథలు! తమిళనాడు, బీహార్, బెంగాల్‌వంటి రాష్ట్రాలు వెనుకబడిపోయినా, ఏపీ మహిళలు మాత్రం దేశానికే ఆశాకిరణంగా నిలిచారు. సీఎం చంద్రబాబు ఆశీస్సులు, మంత్రి లోకేష్ తపన ఫలించి... ఇవాళ ఆంధ్రప్రదేశ్ మహిళ తలెత్తుకుని నడుస్తోంది. దేశానికే దారి చూపుతోంది!!

చైతన్యరథం

# లక్ష్యం.. లాస్ట్‌మైల్ కనెక్టివిటీ!

- మరింత పటిష్టంగా సమాచార నెట్వర్క్
- డిజిటల్ లిటరసీకి ఆపరేటర్ల సహకారం అవసరం
- నెట్వర్క్ బలోపేతంపై సర్వీసు ప్రొవైడర్లకు ఆదేశాలు
- కమ్యూనికేషన్ నెట్వర్క్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష



అమరావతి (చైతన్య రథం): సమాచార నెట్వర్క్ అంశంలో ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో కమ్యూనికేషన్ నెట్వర్క్‌ను ఏర్పాటు చేయటం ద్వారా సమాచార వ్యవస్థలో లాస్ట్ మైల్ కనెక్టివిటీ దిశగా పని చేస్తున్నామని సీఎం వెల్లడించారు. కమ్యూనికేషన్ నెట్ వర్క్‌ను మరింత బలోపేతం చేసేలా కృషిచేయాలని సూచించారు. క్యాంపు కార్యాలయంలో రాష్ట్రంలో కమ్యూనికేషన్ నెట్వర్క్‌పై సీఎం వివిధ సర్వీసు ప్రొవైడర్లు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మొబైల్ కవరేజీ విషయంలో సర్వీసు ప్రొవైడర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సీఎం సూచించారు. మారుమూల ప్రాంతాల్లో సెల్ టవర్లు, కమ్యూనికేషన్ నెట్వర్క్ ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఏపీ వ్యాప్తంగా కమ్యూనికేషన్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేలా మరిన్ని సెల్ టవర్లను ఏర్పాటు చేయాలని వివిధ కంపెనీల ప్రతినిధులకు సూచనలు జారీ చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 30,694 సెల్ టవర్లు ఉన్నాయని.. మరో 2310 సెల్ టవర్లను ఏర్పాటు చేయాల్సి ఉందని ఐటీ, కమ్యూనికేషన్ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం అవసరమైన మేరకు సర్వీసు ప్రొవైడర్‌లకు ప్రభుత్వంనుంచి సహకారం అందిస్తామని తెలిపారు. వంద రోజుల్లో సెల్ టవర్లను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. భౌగోళికంగా కవరేజి లేని ప్రాంతాల వివరాలను ఇస్తామని స్పష్టం చేశారు. రాజధాని అమరావతిలో ఫైబర్ ద్వారా సమాచార నెట్వర్క్‌ను ఏర్పాటు చేస్తున్నామని ఎక్కడా తవ్వకాలు జరగకుండా ప్రతీ ఇంటికీ ఫైబర్ నెట్వర్క్ అందిస్తామన్నారు. ఏపీ వ్యాప్తంగా 1,69,638 కిలోమీటర్ల ఫైబర్ ఆప్టిక్ నెట్వర్క్‌తోపాటు 28.67 లక్షల బ్రాడ్ బ్యాండ్ కనెక్షన్లు ఉన్నాయని అధికారులు తెలిపారు.

## డిజిటల్ లిటరసీకి సహకారం

రాష్ట్రవ్యాప్తంగా మొబైల్ వినియోగదారుల్లో డిజిటల్ లిటరసీకి కూడా సర్వీసు ప్రొవైడర్లు సహకారం అందించాలని ముఖ్యమంత్రి కోరారు. ప్రభుత్వం వాట్సప్ గవర్నెన్సు మనమిత్ర ద్వారా అందిస్తున్న వివిధ సేవలు, సంజీవని పథకం సహా వివిధ టచ్ పాయింట్‌ల సేవల్ని సమర్ధంగా వినియోగించుకునేలా డిజిటల్ లిటరసీ ఉపకరిస్తుందన్నారు. ప్రజలను డిజిటల్ లిటరేట్లుగా మారిస్తే మొబైల్ ఫోన్ ద్వారా ఎక్కువ సేవలు అందించేందుకు అస్కారం ఉంటుందన్నారు. త్వరలో ఏఐ ఆగ్రానమిస్ట్, ఏఐ డాక్టర్, ఏఐ ట్యూటర్‌లాంటి వేర్వేరు సేవల్ని వినియోగదారులు ఉపయోగించుకునేందుకు అవకాశం ఉందని వివరించారు. కుప్పం నియోజకవర్గంలో పైలట్ ప్రాతిపదికన అన్ని ప్రాంతాలకూ పూర్తి మొబైల్ కవరేజీ అందిస్తున్నట్టు తెలిపారు. సమీక్షకు ఐటీ, కమ్యూనికేషన్ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్, బీఎస్ఎన్ఎల్, ఎయిర్ టెల్, జియో, వోడా ఫోన్ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు.

# ఖనిజ నిల్వలపై మినరల్ మ్యాపింగ్

- ఖనిజాలకు విలువ జోడింపుపై ప్రత్యేక దృష్టి
- మినరల్ వెల్త్ మార్కెట్ క్యాపిటలైజేషన్‌పై స్టడీ
- టెక్నాలజీతో ఉచిత ఇసుక సరఫరా కట్టదిట్టం
- గనుల శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో విలువైన ఖనిజ నిల్వల్ని గుర్తించేలా మినరల్ మ్యాపింగ్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. క్రిటికల్ మినరల్స్, బల్క్ మినరల్స్‌తో పాటు విలువైన లోహాలు లభ్యమయ్యే ప్రాంతాల మ్యాపింగ్ జరగాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వెలికి తీసే ఖనిజాలకు విలువ జోడించేలా ప్రాసెసింగ్ ప్రక్రియను నిర్వహించే అంశంపైనా దృష్టి సారించాలని సూచించారు. క్యాంపు కార్యాలయంలో గనుల శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని ఖనిజ సంపదకు సంబంధించి మార్కెట్ క్యాపిటలైజేషన్‌కు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. రాష్ట్రప్రభుత్వ రంగ సంస్థ ఏపీఎండీసీ ద్వారా విలువైన ఖనిజాల మార్కెట్ క్యాపిటలైజేషన్‌కు అవకాశం ఉందన్నారు. దీనిపై నిపుణులతో కలిసి అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. బీచ్ శాండ్, రేర్ ఎర్త్ మినరల్స్, ముడి ఇనుము, మాంగనీస్, అల్యూమినా లాంటి వివిధ ఖనిజాలకు విలువ జోడింపు ప్రక్రియ ద్వారా గరిష్టంగా రెవెన్యూను ఆర్జించేందుకు ఆస్కారం ఉందని సీఎం అన్నారు. దేశంలోని కొన్ని రాష్ట్రాలు ఖనిజ ఆదాయం కారణంగానే రెవెన్యూ మిగులు సాధించాయని సీఎం వ్యాఖ్యానించారు. ఖనిజాల వ్యాల్యూ అడిషన్‌కు సంబంధించి విస్తృతంగా చర్చించి ఓ ప్రత్యేక విధానం తీసుకువచ్చే అంశాన్ని పరిశీలించాలన్నారు. రాష్ట్రంలోనే ఈ ఖనిజాల విలువ జోడింపు ప్రక్రియ జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఏపీ, ఒడిశా, కేరళ లాంటి రాష్ట్రాల్లో లభ్యమయ్యే అత్యంత విలువైన రేర్ ఎర్త్ మినరల్స్‌పై క్లస్టర్ ఏర్పాటు చేయాలని సూచించారు. టైటానియం, ఇలమనైట్, మోనజైట్ లాంటి హై వాల్యూ మినరల్స్ నిల్వలు ఏమేరకు ఉన్నాయన్న దానిని గుర్తించాలన్నారు. ఎలక్ట్రానిక్స్, మాగ్నెట్స్ సహా విలువైన లోహాలను తయారు చేసేందుకు రేర్ ఎర్త్ మినరల్స్ వెలికితీత జరగాలన్నారు. ప్రత్యేకమైన పరికరాల తయారీకి కీలకమైన ఈ లోహాలు అణు ఇంధనం సహా వ్యూహాత్మకంగా దేశానికి కూడా అత్యంత కీలకమని సీఎం అన్నారు. రాష్ట్రంలో జొన్నగిరి సహా చిత్తూరు జిల్లా చిగురుగుంట వద్ద కూడా బంగారం నిల్వలు ఉన్నాయని, మిగతా బ్లాక్స్‌పై కూడా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి గనుల శాఖకు సూచనలిచ్చారు.



## టెక్నాలజీతో ఇసుక సరఫరా కట్టుదిట్టం

రాష్ట్రంలోని 126ప్రాంతాల్లో క్రిటికల్, బల్క్ ఖనిజాలు సహా ఇతర విలువైన ఖనిజాలను గుర్తించామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రస్తుతం మైనింగ్ ఆపరేషన్స్ ద్వారా రెవెన్యూలో 18శాతం మేర వృద్ధి నమోదైనట్టు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం గనుల తవ్వకాలను కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశించారు. ఖనిజ సంపద ద్వారా రాష్ట్రానికి గరిష్ట ఆదాయంవచ్చేలా చూడాలని సూచించారు. ఇసుక తవ్వకాల,సరఫరాపై కూడా పూర్తిస్థాయి నిఘా ఉంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇసుక రీచ్‌ల వద్ద సీసీ కెమెరాలతో పాటు శాటిలైట్ చిత్రాల ద్వారా విశ్లేషించటంతో పాటు వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రజల కోసమే ఇసుకపై వెయ్యి కోట్ల రూపాయల మేర ఆదాయాన్ని వదిలేసి ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని అన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఈ సమీక్షలో గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, సీఎస్ సాయి ప్రసాద్, గనుల శాఖ, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శులు ముఖేష్ కుమార్ మీనా, పీయుష్ కుమార్ సహా ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నాయకత్వ కేంద్రాలుగా ట్రైబల్ వర్సిటీలు

- సీటీయూఏపీ తొలి స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభిభాషణం
- వికసిత్ భారత్‌కు గిరిజన విద్యావ్యవస్థ దోహదమని వ్యాఖ్య

విశాఖపట్నం (చైతన్యరథం): గిరిజన విశ్వవిద్యాలయాలు నాయకత్వం, ఆత్మవిశ్వాసం, విధాన నిర్ణయాల రూపకల్పనలో గిరిజన సమాజాలకు కేంద్రాలుగా మారాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు. వారి విద్య, జీవనోపాధి, సమగ్రాభివృద్ధిలో ఈ విశ్వవిద్యాలయాలు కీలక పాత్ర పోషించాలని స్పష్టం చేశారు. మంగళవారం విశాఖపట్నంలో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (సీటీయూఏపీ) తొలి స్నాతకోత్సవ కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ము ప్రసంగించారు. సామాజిక న్యాయ లక్ష్యంతో ఏర్పాటైన సంస్థలు విద్య, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, జీవనోపాధి, అటవీ హక్కులవంటి రంగాల్లో క్షేత్రస్థాయిలో పనిచేయాల్సిన బాధ్యత కలిగి ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. గిరిజన, అట్టడుగు వర్గాల యువత సమగ్రాభివృద్ధికి, ప్రాంత మొత్తం పురోగతికి ఈ విశ్వవిద్యాలయం అర్థవంతమైన తోడ్పాటు అందిస్తుందని తాను విశ్వసిస్తున్నట్లు రాష్ట్రపతి ముర్ము తెలిపారు. అటవీ ఉత్పత్తులు, హస్తకళలు, చిరుధాన్యాలు, ఔషధ మొక్కలు, పర్యావరణ పర్యాటకం, స్థానిక వ్యాపారోత్సాహంవంటి అంశాల్లో విలువ జోడింపును ప్రోత్సహిస్తూ గిరిజనుల జీవనోపాధిని



మెరుగుపరిచేందుకు గిరిజన వర్సిటీలు నూతన విధానాలను రూపొందించాలని ముర్ము సూచించారు. ప్రతి విద్యార్థి జీవితంలో స్నాతకోత్సవం ఒక ముఖ్యమైన మైలురాయిగా అభివర్ణిస్తూ, వేగంగా మారుతున్న ప్రపంచంలో ఔచిత్యం కోల్పోకుండా ఉండేందుకు నైపుణ్యాభివృద్ధిలో అందుబాటులో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని పట్టభద్రులకు ఆమె పిలుపునిచ్చారు. పాఠ్యపుస్తక విజ్ఞానానికే పరిమితం కాకుండా తమ చుట్టూ ఉన్న పర్యావరణ వ్యవస్థనుంచి ఆచరణాత్మక జ్ఞానాన్ని పొందాలని, తమ సమాజాలు, సంస్కృతి, సంప్రదాయాలతో అనుబంధాన్ని కొనసాగించాలని విద్యార్థులకు ఆమె సూచించారు. భారతదేశం తన వారసత్వంలో మూలాలు కలిగి ఉంటూనే, ఆధునిక విజ్ఞానశాస్త్ర ప్రయోజనాలు సమాజంలోని ప్రతి వర్గానికీ చేరేలా చూడాలని రాష్ట్రపతి సూచించారు. ఉత్తర ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజన సమాజాలను సాధికారం చేసేందుకు విశ్వవిద్యాలయంలోని సైన్స్ అండ్ టెక్నాలజీ హబ్ కృషి చేస్తోందని, గిరిజన సంక్షేమం, ప్రజారోగ్యం, వాతావరణ మార్పు, ఆహార–పోషకాహార భద్రత, ఇంధన పొదుపువంటి రంగాల్లో దాని కార్యక్రమాలను ఆమె ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ ప్రయత్నాలు సమానత్వంతో కూడిన అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి దోహదపడతాయని ఆమె అన్నారు.

2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని ప్రస్తావిస్తూ, సమ్మిళిత, ఆచరణాత్మక, పర్యావరణ స్పృహతో కూడిన విద్యా విధానం ద్వారా సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గణనీయమైన తోడ్పాటు అందిస్తుందని తాను ఆశిస్తున్నట్టు రాష్ట్రపతి ముర్ము పేర్కొన్నారు. గిరిజన సమాజాలను ఆధునిక విద్యా ప్రయోజనాలతో అనుసంధానం చేయడం వల్ల స్థానిక యువత దేశ సమతుల్య, సమ్మిళిత అభివృద్ధిలో కీలక పాత్ర పోషించగలుగుతారని ఆమె తెలిపారు. అంతకుముందు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు పతకాలు అందజేశారు. కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్, గిరిజన మహిళా శిశు సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, హోంమంత్రి అనిత, సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ మదన్ లాల్ మీనా, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టీ.శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబును కలిసిన ఏపీ జ్యూడిషియల్ ఆఫీసర్స్ అసోసియేషన్

**జ్యుడిషియల్ జిల్లాల పునర్విభజన, కొత్త కోర్టుల ఏర్పాటుకు వినతి**



అమరావతి (చైతన్య రథం): జిల్లాల పునర్విభజన తర్వాత తలెత్తిన సాంకేతికపరమైన ఇబ్బందులను పరిష్కరించాలని, జ్యుడీషియల్ జిల్లాల పునర్విభజన, కొత్త కోర్టులను ఏర్పాటు చేయాలని ఏపీ జ్యుడీషియల్ ఆఫీసర్స్ అసోసియేషన్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేసింది. ఈమేరకు క్యాంపు కార్యాలయంలో ఏపీ జ్యుడీషియల్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు సీఎంను కలిసి వివిధ అంశాలను వివరించారు. జ్యుడీషియల్ అధికారుల సమస్యలు, సంక్షేమం సహా అసోసియేషన్ భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని కోరారు. జ్యుడీషియల్ అధికారుల కుటుంబ సభ్యులకు క్యాష్ లెస్ వైద్య చికిత్స సౌకర్యాన్ని కల్పించటంతోపాటు సాఫ్ట్ లోన్ పరిమితిని కూడా పెంచాలని అసోసియేషన్ ప్రతినిధులు ముఖ్యమంత్రిని కోరారు. అలాగే ఇంటి స్థలాలను కూడా కేటాయించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ ప్రతినిధులు తన దృష్టికి తెచ్చిన అంశాలపై సీఎం సానుకూలంగా స్పందించారు. కొత్త కోర్టుల ఏర్పాటు, జ్యుడిషియల్ జిల్లాల పునర్విభజనవంటి అంశాల గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ అంశాలన్నిటినీ దశలవారీగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని సీఎం అసోసియేషన్ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. ఏపీ జ్యుడీషియల్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జి చక్రపాణి, ఉపాధ్యక్షులు జె శ్రీనివాసరావు, కె శైలజ, ప్రధాన కార్యదర్శి ఎన్ రమేష్‌నాయుడు, సంయుక్త కార్యదర్శి ఎ కృష్ణప్రసాద్, కార్యవర్గ సభ్యుల వెన్నెల, రాధారాణి ముఖ్యమంత్రిని కలిశారు.



## కాడెద్దుల మృతి కలచివేసింది

**సీఎం చంద్రబాబు నాయుడు విచారం**

అమరావతి (చైతన్య రథం): "పశువులను సంపదగా భావిస్తాం. రైతన్నకు వెన్నుదన్నుగా ఉండేవి కాడెద్దులు. కుటుంబ సభ్యుల్లా భావించే రెండు ఎద్దులు తుంగభద్ర నదిలో ప్రమాదవశాత్తూ చనిపోవడం ఎంతో బాధ కలిగించింది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. "అన్నదాతకు పవిత్రమైన రోజైన ఏరువాక పౌర్ణమి నాడు ఇవి మృతి చెందడం, ఆ యజమాని కుటుంబం ఆవేదనతో విలపించడం నన్నెంతో కలిచివేసింది. ఎడ్లులేని లోటు పూడ్చలేనిదైనప్పటికీ... వాటి యజమాని కర్నూలు జిల్లా మంచాలకు చెందిన కురవ సురేష్ కుటుంబానికి ప్రభుత్వం తరపున పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ఇప్పటికే ఆదేశించాను. ప్రాణంలా చూసుకునే ఎడ్లను కోల్పోయిన ఆ కుటుంబానికి కొంత సాయంగా నిలవాలని సూచించాను" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



*కేంద్రీయ గిరిజన విశ్వ విద్యాలయం ప్రథమ స్నాతకోత్సవంలో పాల్గొనే నిమిత్తం విశాఖపట్నం చేరుకున్న భారత రాష్ట్రపతికి ఐఎన్ఎస్ డేగా వద్ద పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలుకుతున్న గవర్నర్ అబ్దుల్ నజీర్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, జిల్లా ఇంచార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర హోంమంత్రి వంగలపుడి అనిత. స్వాగతం పలికినవారిలో విశాఖపట్నం ఎంపీ శ్రీ భరత్, రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు, చింతకాయల విజయ్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, స్థానిక ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, గణబాబు, విష్ణుకుమార్ రాజు, జిల్లా కలెక్టర్ ఎం అభిషిక్త్ కిశోర్ ఉన్నారు.*





# ప్రజా జీవితాల్లో మార్పుతెచ్చేదే అసలైన విద్య

- నాణ్యమైన విద్య సమాజంలోని ప్రతి వర్గానికీ చేరాలి
- అన్ని ప్రాంతాల అభివృద్ధితోనే వికసిత్ భారత్ సాకారం
- స్వయంకృషితో రాష్ట్రపతిగా ఎదిగిన వ్యక్తి ద్రౌపది ముర్ము
- విద్యార్థులను భవిష్యత్ నాయకులుగా తీర్చిదిద్దుతాం
- విశాఖ కేంద్రీయ గిరిజన వర్సిటీ స్నాతకోత్సవంలో మంత్రి లోకేష్

విశాఖపట్నం (చైతన్య రథం): ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే అసలైన విద్య అని, నాణ్యమైన విద్య సమాజంలోని ప్రతి వర్గానికి చేరాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖ నోవాటెల్ హోటల్‌లో జరిగిన కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం తొలి స్నాతకోత్సవంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ వేడుకకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. "ప్రతితరం ఒక దేశాన్ని వారసత్వంగా స్వీకరిస్తుంది. కానీ ఆ తరం దేశాన్ని ఎలా వదిలి వెళ్తుందో నిర్ణయించేది విద్య. అందుకే విశ్వవిద్యాలయాలు కేవలం డిగ్రీలు అందించే విద్యాసంస్థలు మాత్రమే కావు... అవి కలలకు రూపమిస్తాయి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి, నాయకులను తీర్చిదిద్దుతాయి, తరాల భవిష్యత్తును మార్చేస్తాయి. ఈ రోజు కేవలం ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవం మాత్రమే కాదు... ఇది అవకాశాల, సమ్మిళిత అభివృద్ధి వేడుక. నాణ్యమైన విద్య దేశంలోని ప్రతి మూలకు, సమాజంలోని ప్రతి వర్గానికి చేరాలనే విశ్వాసానికి ప్రతీకగా నిలిచే వేడుక" అని ఉద్ఘాటించారు.

## అన్ని ప్రాంతాలు అభివృద్ధితోనే వికసిత్ భారత్ సాకారం

"అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందితేనే, అన్ని వర్గాలు భాగస్వామ్యం అయితేనే వికసిత్ భారత్ కల సాకారమవుతుంది. గిరిజన ప్రాంతాల్లోని విశ్వవిద్యాలయాలు కేవలం విద్యా కేంద్రాలు మాత్రమే కావు... అవి సామాజిక పరివర్తనకు, సమాన అవకాశాలకు మార్గదర్శకాలు. ఒక కుటుంబంలో తొలి తరం విద్యార్థి పట్టభద్రుడైతే... ఆ కుటుంబం మొత్తం ముందుకు సాగుతుంది. దీంతో పాటు దేశం కూడా అభివృద్ధి చెందుతుంది. పరిశోధన, ఆవిష్కరణలు, అభివృద్ధి ద్వారా ప్రతి పౌరుడికి సాధికారత కల్పిస్తూ.. మన గొప్ప గిరిజన వారసత్వాన్ని కాపాడుకోవడమే వికసిత్ భారత్ స్ఫూర్తి" అని పిలుపునిచ్చారు.



## రాష్ట్రపతికంటే ముఖ్య అతిథి మరొకరు ఉండరు

"ఈరోజు మీరు మీ డిగ్రీలను అందుకుంటున్న ఈ వేళ.. మీ ముందున్న ముఖ్య అతిథిని ఒక్కసారి చూడాలని నేను కోరుతున్నా. గిరిజన విశ్వవిద్యాలయం తొలి స్నాతకోత్సవానికి మన రాష్ట్రపతి కంటే మరింత అర్థవంతమైన ముఖ్య అతిథి మరెవరూ ఉండరు. ఆమె జీవితం స్వయంగా ఈ విశ్వవిద్యాలయం వంటి విద్యాసంస్థలు ఎందుకు అవసరమో చెప్పే అత్యుత్తమ సమాధానం. రాష్ట్రపతి ఒడిశాలోని మయూర్‌భంజ్ జిల్లాలో ఉన్న ఉపర్‌బేడా అనే చిన్నగిరిజన గ్రామంలో జన్మించారు. ఆ రోజుల్లో పాఠశాలకు చేరుకోవాలంటే ఎంతోదూరం నడిచివెళ్లాల్సి వచ్చేది. గిరిజన బాలికలు ఉన్నత విద్యను అభ్యసించడం చాలా అరుదు. అయిన ప్పటికీ ఆమె తన గ్రామం నుంచి డిగ్రీ పూర్తి చేసిన తొలి మహిళగా నిలిచారు. ఆమె వేసిన ఆ ఒక్క అడుగు ఆమె భవిష్యత్తునే కాదు.. ఆమె తర్వాత వచ్చిన వేలాది గిరిజన బాలికల ఆశయాలను కూడా మార్చింది" అని స్పష్టం చేశారు.

## స్వయంకృషితో రాష్ట్రపతిగా ఎదిగిన వ్యక్తి ద్రౌపది ముర్ము

"ప్రజా జీవితంలోకి ప్రవేశించే ముందు.. ఆమె రాయరంగ్‌పూర్‌లోని శ్రీ అరవిందో ఇంటిగ్రల్ ఎడ్యుకేషన్ సెంటర్‌లో ఉపాధ్యాయురాలిగా సేవలందించారు. ఉపాధ్యాయ వృత్తి తనకుఅత్యంత సంతృప్తిని ఇచ్చిందని, ప్రజా విధానాలను రూపొందించే ముందు విద్యార్థుల జీవితాలను మలిచే అవకాశం తనకు దక్కిందని ఆమె తరచూ చెబుతుంటారు. నాయకత్వం అనేది సేవతోనే ప్రారంభమవుతుందని ఇది మనకు గుర్తుచేస్తుంది. ఆమె ప్రజా జీవితం వారసత్వ ఆధారంగా వచ్చింది కాదు. రాయరంగ్‌పూర్ నోటిఫైడ్ ఏరియా కౌన్సిల్‌లో కౌన్సిలర్‌గా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. అనంతరం వైస్ ఛైర్‌పర్సన్‌గా, ఎమ్మెల్యేగా, ఒడిశా రాష్ట్ర మంత్రిగా, జార్ఖండ్ గవర్నర్‌గా, చివరకు భారత రాష్ట్రపతిగా ఎదిగారు. ప్రజాసేవ ద్వారా ఒక్కో మెట్టు ఎక్కుతూ స్వయంకృషితో సాధించారు" అంటూ మంత్రి లోకేష్ ప్రేరణనింపారు.

## సంకల్ప బలంతో ప్రజాసేవలోకి తిరిగొచ్చారు

"అయితే రాష్ట్రపతి ప్రయాణాన్ని అసాధారణంగా నిలబెట్టింది ఆమె అధిరోహించిన పదవులు మాత్రమే కాదు.. ఆమె జీవితంలో ఎదుర్కొన్న వ్యక్తిగత



విషాదాలు కూడా. 2009 నుంచి 2014 మధ్య ఆమె తన పెద్ద కుమారుడు, చిన్న కుమారుడు, భర్త, తల్లి, సోదరుడిని కోల్పోయారు. అలాంటి దుఃఖాన్ని ఊహించడం కూడా మనలో చాలామందికి సాధ్యం కాదు. అయినప్పటికీ ఆమె నిరాశకు గురికాలేదు. ఆధ్యాత్మికతలో బలాన్ని వెతుక్కొని.. కొత్త సంకల్పంతో తిరిగి ప్రజాసేవలోకి వచ్చారు. తన వ్యక్తిగత బాధను సమాజం పట్ల కరుణగా, సేవా సంకల్పంగా మలిచారు. 2022లో భారత రాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం సందర్భంగా.. భారతదేశంలోని పేదలు కలలు కనడమే కాదు, ఆ కలలను నిజం చేసుకోగలరనే విషయానికి నా ఎన్నికే నిదర్శనం అని చెప్పారు. అవి కేవలం ప్రమాణ స్వీకార సభలో పలికిన మాటలు కావు. ఎన్నో ప్రతికూల పరిస్థితులను అధిగమిస్తూ సాగిన ఆమె జీవితానికి నిదర్శనంగా నిలిచాయి. నేడు ఒక గిరిజన చిన్నారి రాష్ట్రపతి భవన్‌ను చూసినప్పుడు.. అది ఇకపై తనకు దూరంగా ఉన్న ఒక అధికార సంస్థగా కనిపించదు. గ్రామీణ పాఠశాలలో చదివిన, ఉపాధ్యాయురాలిగా పనిచేసిన, గ్రామీణ మార్గాల్లో ప్రయాణించిన, జీవితంలో వ్యక్తిగత కష్టాలను ఎదుర్కొన్నప్పటికీ విద్య, ప్రజాస్వామ్యం, ప్రజాసేవలపై విశ్వాసాన్ని ఎన్నడూ కోల్పోని వ్యక్తి అక్కడ ఉన్నారనే స్ఫూర్తి కనిపిస్తుంది" అన్నారు.

## ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే అసలైన విద్య

"ఈ రోజు మీరు ఒక డిగ్రీని అందుకుంటున్నారు. కానీ రేపు జీవితం మిమ్మల్ని ఒక పెద్ద ప్రశ్న అడుగుతుంది. మీ వల్ల సమాజానికి ఎలాంటి మార్పు వచ్చిందని అడుగుతుంది. విద్య అసలు ఉద్దేశం కేవలం డిగ్రీ సంపాదించడం మాత్రమే కాదు... ప్రజల జీవితాలను మార్చే పరిష్కారాలను చూపడమే అసలైన విద్య. ప్రస్తుతం మనం ఏఐ యుగంలో జీవిస్తున్నాం. ఏఐ సమాధానాలను ఇవ్వగలదు. కానీ మానవీయ విలువలు, జిజ్ఞాస, కరుణ, వ్యక్తిత్వాన్ని ఎన్నటికీ భర్తీ చేయలేదు. ఈ విలువలు గొప్ప విశ్వవిద్యాలయాల్లోనే పెంపొందుతాయి. అవే గొప్ప వ్యక్తులను తీర్చిదిద్దుతాయి. అందుకే విశ్వవిద్యాలయాలు కేవలం నైపుణ్యం కలిగిన వృత్తి నిపుణులను మాత్రమే కాదు.. బాధ్యతాయుతమైన పౌరులను, మానవతా దృక్పథం కలిగిన నాయకులను, జీవితాంతం నేర్చుకునే వ్యక్తులను తయారు చేయాలి" అని లక్ష్యాన్ని విశదీకరించారు.

## విద్యార్థులను భవిష్యత్ నాయకులుగా తీర్చిదిద్దుతాం

"ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కలలుగన్న వికసిత్ భారత్‌లో నాణ్యమైన విద్య, ఆవిష్కరణలు, పరిశోధనలు అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి కేంద్ర బిందువులుగా నిలుస్తాయి. ఉన్నత విద్యను మరింత బలోపేతం చేస్తూ.. భారత యువతకు మరిన్ని అవకాశాలను కల్పిస్తున్న కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు అభినందనలు. ఈ జాతీయ దార్శనికత నుంచి స్ఫూర్తి పొందుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏపీ ఉన్నత విద్యలో సమూల మార్పులు తీసుకువస్తున్నాం. జ్ఞానాన్ని సృష్టించే, ఆవిష్కరణలకు ప్రేరణనిచ్చే విద్యార్థులను కేవలం ఉద్యోగాలకే కాకుండా నాయకత్వానికి సిద్ధం చేసే విశ్వవిద్యాలయాలను నిర్మిస్తున్నాం. మా లక్ష్యం కేవలం డిగ్రీలు అందుకున్న విద్యార్థులను తయారు చేయడం కాదు... భవిష్యత్ నాయకులుగా తీర్చిదిద్దడం. నాణ్యమైన అధ్యాపక బృందం, పరిశ్రమల అవసరాలకు అనుసంధానమైన నైపుణ్యాలు, పరిశోధన, ఆవిష్కరణల ద్వారా వేగంగా మారుతున్న ప్రపంచంలో ప్రతి విద్యార్థి విజయవంతం అయ్యేలా భవిష్యత్ విశ్వవిద్యాలయాలను నిర్మిస్తున్నాం" అని లోకేష్ స్పష్టం చేశారు.

## యువతలో ఆత్మవిశ్వాసం నెలకొల్పడమే లక్ష్యం

"మా లక్ష్యం సులభంగా ఉన్నప్పటికీ ఎంతో ఉన్నతమైంది. ప్రతి విద్యార్థి ఉపాధికి అర్హుడు కావాలి, ప్రతి విశ్వవిద్యాలయం ఆవిష్కరణలకు కేంద్రంగా మారాలి, ప్రతి పరిశోధకుడు సాధికారత పొందాలనేది మా లక్ష్యం. ముఖ్యంగా ప్రపంచంలోని అత్యుత్తమ ప్రతిభతో పోటీ పడగలమనే ఆత్మవిశ్వాసం ప్రతి యువతలో ఉండాలని మేం కోరుకుంటున్నాం. ఈ రోజు మీ తల్లిదండ్రులు మీ డిగ్రీని గర్వంగా ఫ్రేమ్ చేయించుకుంటారు. కానీ మీ నిర్ణయాలు, మీ విలువ లు, సమాజానికి మీరు చేసిన సేవలనే జీవితం గుర్తుంచుకుంటుంది. మీవల్ల ఎన్నిజీవితాలు మారాయి, ఎన్ని సమస్యలకు పరిష్కారాలు చూపించారు, ఎంతమందికి అవకాశాలు కల్పించారనేదే మీ విజయానికి ప్రామాణికం కావాలి" అన్నారు.

## వ్యక్తిత్వాన్ని కాపాడుకోవాలి

"ఇతరుల జీవితాలను మార్చగల శక్తిని మనకు ఇచ్చినప్పుడే విద్య పరమార్థం నెరవేరుతుంది. ఈ రోజు మీరు ఈ విశ్వవిద్యాలయం నుంచి బయటకు అడుగుపెడుతున్నప్పుడు... మీ జ్ఞానాన్ని ఆత్మవిశ్వాసంతో, మీ మూలాలను గర్వంతో, మీ విలువలను వినయంతో మీతో పాటు తీసుకెళ్లండి. డిగ్రీ మీకు ఒక వృత్తిని అందించవచ్చు... కానీ మీ వ్యక్తిత్వమే మీకు గౌరవాన్ని సంపాదించి పెడుతుంది. సమాజానికి మీరు చేసే సేవే మీకు చిరస్థాయిగా నిలిచిపోయే వారసత్వాన్ని అందిస్తుంది. మీ ప్రయాణం మరెందరో జీవితాలకు స్ఫూర్తిగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా" అని మంత్రి పేర్కొన్నారు. అంతకుముందు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా బంగారు పతకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ మదన్ లాల్ మీనా, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టీ.శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.

# భోగాపురం మోడల్ స్కూల్లో ప్రధాన్, లోకేష్

- పీఎంశ్రీ ఏపీ మోడల్ స్కూల్ సందర్శన
- ఆధునిక విద్యా బోధన, మౌలిక వసతుల పరిశీలన
- విద్యారంగ అభివృద్ధిపై మంత్రి లోకేష్‌కు ధర్మేంద్ర ప్రధాన్ అభినందన



భోగాపురం (చైతన్య రథం): కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో కలిసి రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ విజయనగరం జిల్లా భోగాపురంలోని పీఎంశ్రీ ఏపీ మోడల్ స్కూల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఆధునిక విద్యా బోధన, మౌలిక వసతులను మంత్రులు పరిశీలించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ముందుగా పాఠశాల ప్రాంగణానికి చేరుకున్న కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సి.పార్వతి, విద్యార్థులు, సిబ్బంది ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.

## పాఠశాలలో ఆధునిక విద్యా బోధన, మౌలిక వసతుల పరిశీలన

పాఠశాల మొత్తం కలియతిరిగిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ వసతులను పరిశీలించారు. ముందుగా జాదు పిటారా కిట్‌ను కేంద్ర మంత్రి పరిశీలించారు. జాదు పిటారా కిట్ గురించి సిబ్బంది, మంత్రి లోకేష్ కేంద్ర మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠశాల విద్యాశాఖ అందిస్తున్న స్టూడెంట్ ప్రోగ్రెస్ కార్డ్, అసెస్‌మెంట్ బుక్‌లెట్‌ను కేంద్ర మంత్రికి లోకేష్ చూపించారు. విలువల విద్య కోసం ప్రవచన కర్త చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలతో రూపొందించిన పుస్తకాల గురించి మంత్రి లోకేష్ విశదీకరించారు. విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్‌ను ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పరిశీలించారు. టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, వర్క్ బుక్స్, యూనిఫాం, స్కూల్ బ్యాగ్, షూ, బెల్ట్, సాక్స్‌లను పరిశీలించారు. పిక్టోరియల్, ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ గురించి సిబ్బంది వివరించారు.

## పాఠశాల విద్యాశాఖ డ్యాష్‌బోర్డును పరిశీలించిన కేంద్ర మంత్రి

ఈ సందర్భంగా విద్యాశాఖ రూపొందించిన డ్యాష్‌బోర్డును కేంద్ర మంత్రి ఆసక్తిగా పరిశీలించారు. లీప్ డ్యాష్‌బోర్డు గురించి మంత్రి లోకేష్ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు వివరించారు. డ్యాష్‌బోర్డ్‌లో ఎన్‌రోల్‌మెంట్, లెర్నింగ్ అవుట్‌కమ్స్, అటెండెన్స్, మధ్యాహ్న భోజన పథకం, ఎంఈవో, డీఈవోల ఇన్‌స్పెక్షన్, డ్రాప్‌అవుట్స్, లీప్ యాప్ డౌన్‌లోడ్స్, స్మార్ట్ కిచెన్స్, ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు భవిత సెంటర్స్, అకడమిక్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పర్ఫార్మెన్స్ వంటి అంశాల గురించి విశదీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో తీసుకురానున్న స్మార్ట్ కిచెన్ల వ్యవస్థపై రూపొందించిన ఏవీని వీక్షించారు. కడపలో పైలట్ ప్రాజెక్ట్‌గా చేపట్టిన స్మార్ట్ కిచెన్ గురించి కేంద్రమంత్రికి వివరించారు. అనంతరం స్పోర్ట్స్ రూమ్, స్కిల్ ల్యాబ్‌ను మంత్రులు పరిశీలించారు. విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పైథాన్ లాంగ్వేజ్‌ను ఉపయోగించి విద్యార్థి రూపొందించిన హోం వర్క్ అండ్ పీరియాడికల్ అసెస్‌మెంట్ అప్లికేషన్‌ను ఆసక్తిగా గమనించారు. ప్రీ ఒకేషనల్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ గురించి సిబ్బంది వివరించారు. ఇందుకు సంబంధించిన కౌశల్ బోధ్ పుస్తకాలను కేంద్ర మంత్రి పరిశీలించారు. స్కూల్ లైబ్రరీని సందర్శించి విద్యార్థులతో సంభాషించారు. లైబ్రరీలోని పుస్తకాలపై కేంద్ర మంత్రి ఆరా తీశారు.

## చాణక్య అంటే ఎవరో తెలుసా?

అనంతరం మంత్రులు పాఠశాలలోని 9వ తరగతి బీ సెక్షన్‌ను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థుల మధ్య కూర్చొని ఫిజియో గ్రాఫిక్ డివిజన్ ఆఫ్ ఇండియా అంశంపై రూపొందించిన క్లిక్కర్ వీడియోను వీక్షించారు. సదరు పాఠ్యాంశం గురించి ఉపాధ్యాయురాలువిద్యార్థులకు వివరించారు. క్లిక్కర్ వీడియోకు సంబంధించి ఫ్లిప్ ప్యానల్ ద్వారా క్విజ్ నిర్వహించగా 55శాతం మంది విద్యార్థులు సరైన సమాధానాలు చెప్పారు. ఈసందర్భంగా తరగతి గదిలోని విద్యార్థులతో కేంద్ర మంత్రి సంభాషించారు. ఈరోజు ఏం టిఫిన్ తిన్నావని ఓవిద్యార్థిని ప్రశ్నించగా దోశ తిన్నానని సమాధానం ఇచ్చాడు. మధ్యాహ్న భోజనం గురించి ఆరాతీశారు. అనంతరం ఓ విద్యార్థి పేరు అడగ్గా చాణక్య అనిచెప్పాడు. "చాణక్య అంటే ఎవరో తెలుసా? కింగ్‌ఆ, కింగ్‌మేకరా?" అని కేంద్ర మంత్రి ప్రశ్నిం చారు. కింగ్‌మేకర్ అని విద్యార్థి సమాధానం చెప్పాడు. మరో విద్యార్థి రాం ప్రసాద్‌ను పాఠ్యాంశాలపై అను మానాలు ఉంటే ఎవరిని అడుగుతావని ప్రశ్నించగా..తన సోదరుడిని అడుగుతానని విద్యార్థి సమాధానం చెప్పాడు. ఏ భాష సౌకర్యంగా భావిస్తావని సదరు విద్యార్థిని ప్రశ్నించగా తెలుగు అని సమాధానం చెప్పా డు. ఈ సందర్భంగా బైలింగ్యువల్ టెక్స్ట్ బుక్స్ గురించి మంత్రి లోకేష్ వివరించారు. అనంతరం విద్యార్థిస్థాయి ఆధారంగా నేర్చుకునే పాల్ (PAL)ల్యాబ్‌ను పరిశీలించారు. విద్యార్థులను, సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తమ పేర్లతో రూపొందించిన త్రీడి ప్రింటింగ్‌ను కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ఓ విద్యార్థి బహుమతిగా అందజేశాడు.

ఏపీలో విద్యారంగం అభివృద్ధికి కృషిచేస్తున్న మంత్రి నారా లోకేష్‌ను ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ధర్మేంద్రప్రధాన్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఎసఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి, సమగ్రశిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు, డీఈవో మాణిక్యం, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి, చీపురుపల్లి ఎమ్మెల్యే కళా వెంకట్రావు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు, డీసీసీబీ ఛైర్మన్ కిమిడి నాగార్జున, మార్క్‌ఫెడ్ రాష్ట్ర ఛైర్మన్ కర్రోతు బంగారు రాజు తదితరులు పాల్గొన్నారు.



















# మంగళగిరిలో క్రికెట్ పండుగ



- ఐపీఎల్ ఫైనల్స్‌ను తలపించిన ఏపీఎల్ ఫైనల్స్
- ఆధునీకరించిన ఏసీఏ అంతర్జాతీయ స్టేడియంలో తుది పోరు
- శ్రీకారం చుట్టిన విద్యా మంత్రి నారా లోకేష్
- సింహాద్రి వైజాగ్ లయన్స్ జట్టుపై భీమవరం బుల్స్ ఘన విజయం
- గెలిచిన, రన్నర్ రప్‌గా నిలిచిన జట్లకు ట్రోఫీ ప్రదానం చేసిన యువనేత

మంగళగిరి (చైతన్య రథం): మంగళగిరిలోని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) ఫైనల్స్ ఐపీఎల్ ఫైనల్స్‌ను తలపించేలా అత్యంత వైభవంగా జరిగింది. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్, జీఎంఆర్ సంయుక్తంగా నిర్వహించిన మెగా ఫైనల్‌కు వేలాది క్రికెట్ అభిమానులు తరలివచ్చారు. ప్రేక్షకుల కేరింతలు, యువత ఉత్సాహం, ఆకట్టుకునే డ్రోన్ షో, విద్యుద్దీపాల వెలుగులతో స్టేడియం మొత్తం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఫైనల్ మ్యాచ్ తిలకించేందుకు వచ్చిన రాష్ట్ర ఐటీ, మానవవనరులు, ఆర్టీజీఎస్ శాఖ మంత్రి నారా లోకేష్ సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచారు. ఆయన రాకతో స్టేడియం మొత్తం హర్షధ్వానాలతో మారుమోగింది.



### లోకేష్ చేతుల మీదుగా తుది పోరుకు శ్రీకారం



టాస్ నిర్వహించి సింహాద్రి వైజాగ్ లయన్స్, భీమవరం బుల్స్ జట్ల మధ్య తుది పోరును మంత్రి లోకేష్ ప్రారంభించగా, టాస్ గెలిచిన సింహాద్రి వైజాగ్ లయన్స్ బ్యాటింగ్ ఎంచుకుంది. ఇరు జట్ల ఆటగాళ్లకు అభినందనలు తెలియజేస్తూ క్రీడాస్ఫూర్తితో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చాలని యువనేత ఆకాంక్షించారు. ఫైనల్ మ్యాచ్ చివరి వరకు ఉత్కంఠభరితంగా సాగి అభిమానులను ఉర్రూతలూగించింది. ప్రతి బౌండరీకి కేరింతలు, ప్రతి వికెట్‌కు హర్షధ్వానాలు, ప్రేక్షకుల స్పందనతో స్టేడియం మొత్తం మార్మోగింది. ప్రత్యేకంగా నిర్వహించిన డ్రోన్ షో అభిమానులను విశేషంగా ఆకట్టుకుని ఏపీఎల్ ఫైనల్స్‌కు మరింత ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

### భీమవరం బుల్స్ దూకుడు... సింహాద్రి వైజాగ్‌లయన్స్‌పై ఘన విజయం

ఫైనల్ మ్యాచ్‌లో భీమవరం బుల్స్ జట్టు ఆరంభంనుంచే పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన సింహాద్రి వైజాగ్ లయన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 139 పరుగులు మాత్రమే చేయగలిగింది. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన భీమవరం బుల్స్ బ్యాటర్లు దూకుడుగా ఆడి కేవలం 9 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి ఘన విజయాన్ని నమోదు చేశారు. భీమవరం బుల్స్ విజయానికి రేవంత్‌రెడ్డి, హేమంత్‌రెడ్డి మెరుపు ఇన్నింగ్స్ ప్రధాన బలంగా నిలిచింది. వీరిద్దరూ అతి తక్కువ బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేసి ప్రత్యర్థి బౌలర్లపై పూర్తి ఆధిపత్యం చెలాయించారు. వీరిద్దరి అద్భుత బ్యాటింగ్‌తో భీమవరం బుల్స్ ఏకపక్ష విజయాన్ని సొంతం చేసుకుని ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) ఛాంపియన్‌గా అవతరించింది.

మ్యాచ్ అనంతరం విజేతగా నిలిచిన భీమవరం బుల్స్, రన్నరప్‌గా నిలిచిన సింహాద్రి వైజాగ్ లయన్స్ జట్లకు ట్రోఫీని మంత్రి నారా లోకేష్ అందజేశారు. టోర్నమెంట్‌లో ప్రతిభ కనబర్చిన ఆటగాళ్లకు అవార్డులు, నగదు బహుమతులు ప్రదానం చేసి అభినందించారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేశినేని శివనాథ్ (చిన్ని), ఏసీఏ కార్యదర్శి సానా సతీష్ బాబు,ఎంపీ మతుకుమిల్లి భరత్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణతో కలిసి క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు.








### క్రీడాభివృద్ధి సంకల్పానికి ప్రతీకగా నిలిచిన మంగళగిరి స్టేడియం

గత ఐదేళ్లుగా నిర్లక్ష్యానికి గురై శిథిలావస్థకు చేరిన మంగళగిరి ఏసీఏ స్టేడియం నేడు సరికొత్త రూపుతో అందరినీ ఆకట్టుకుంది. కేవలం 60రోజుల్లోనే డ్రైనేజీ వ్యవస్థ, అంతర్గత రహదారులు, ఆటగాళ్ల డ్రెస్సింగ్ రూములు, ప్రేక్షకుల సౌకర్యాలు, ఇతర ఆధునిక వసతులను అభివృద్ధి చేసి అంతర్జాతీయ ప్రమాణాలతో స్టేడియాన్ని సిద్ధం చేయడంలో మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. దీంతో ఒకప్పుడు నిర్లక్ష్యానికి గురైన ఈ క్రీడా వేదిక నేడు రాష్ట్రంలో క్రీడల పునరుజ్జీవనానికి ప్రతీకగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్‌లో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి మరో మైలురాయిగా నిలిచేలా మంగళగిరిలోని ఏసీఏ క్రీడా ప్రాంగణంలో ఆధునీకరించిన అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం స్మారక ఫలకాన్ని మంత్రి నారా లోకేష్ ఘనంగా ఆవిష్కరించారు. అత్యాధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దిన స్టేడియం భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రికెట్ మ్యాచ్‌లకు, యువ క్రికెటర్ల శిక్షణకు ప్రధాన కేంద్రంగా మారనుందని ఆయన పేర్కొన్నారు. చివరగా ఏపీఎల్‌ను అత్యంత విజయవంతంగా నిర్వహించిన ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ), ఏపీఎల్ నిర్వాహకులు, అధికారులు, క్రీడాకారులు, సిబ్బందిని మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా అభినందించారు.






చైతన్యరథం

# వైసీపీ ప్రభుత్వంలో మా స్థలాన్ని ప్రభుత్వ భూమిగా మార్చారు

- ఆ పార్టీ కార్యాలయ నిర్మాణానికి కేటాయించారు
- మీ ఇంటికొచ్చి.. నా స్థలమంటే ఊరుకుంటారా?
- కలెక్టర్‌కు ఫిర్యాదు చేశా.. విచారణ జరిపించాలి
- గోవా గవర్నర్ పూసపాటి అశోక్‌గజపతిరాజు



విజయనగరం(చైతన్యరథం): తమ కుటుంబానికి చెందిన స్థలాన్ని ప్రభుత్వానికి చెందినదిగా రికార్డుల్లో మార్చి చూపి గత వైసీపీ ప్రభుత్వంలో ఆ పార్టీ కార్యాలయ నిర్మాణానికి కేటాయించారని గోవా గవర్నర్ పూసపాటి అశోక్‌గజపతిరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేటు స్థలమనడానికి తన వద్ద అన్నిరికార్డులు ఉన్నాయని, ఓ రాజకీయ పార్టీకి ఎలా లీజుకిచ్చారని అధికారులను ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై ఏడాది క్రితం అప్పటి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశానని, నాలుగు నెలల క్రితం మరోసారి గుర్తు చేశానని చెప్పారు.అయినా పట్టించుకోలేదు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని కోరారు.విజయనగరంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విజయనగరం రింగురోడ్డు సమీపంలోని సర్వే నంబరు 569లో మా కుటుంబానికి చెందిన స్థలం ఉంది. వైకాపా అధికారం లోకి వచ్చాక 2021 అక్టోబరు- 2022 ఫిబ్రవరి మధ్య రికార్డులను మార్చారు. దీనిని వదిలిపెట్టిన ఆస్తిగా పేర్కొనడంతో పాటు ఎవరినీ సంప్రదించకుండా అప్పటి అధికారులను మభ్యపెట్టారు. అనంతరం వైకాపా కార్యాలయ నిర్మాణానికి కేటాయించారు.తొలుత శాశ్వతంగా రెండెకరాలు, తరువాత లీజు కింద ఎకరంన్నర, చివరగా ఎకరా ఇచ్చారు. ఓ మండల స్థాయి అధికారి కనుసన్నల్లో ఈ ప్రక్రియ జరిగింది. కలెక్టర్‌ను కలిసి జరిగిన పరిణామాలను వివరించినట్లుచెప్పారు.వైకాపా హయాంలో తనపై ఎన్నో తప్పుడు కేసులు బనాయించారని,తమ కుటుంబాన్ని అనేక ఇబ్బందులకు గురిచేశారని తెలిపారు. క్రిమినల్ కేసు వేయడంతో మూడేళ్లపాటు కోర్టుల చుట్టూ తిరిగా..చట్టాలను తుంగలో తొక్కి వైకాపా కార్యాలయాన్ని ఎలా నిర్మించారో చెప్పాలని నిలదీశారు. గవర్నర్ అయ్యే ముందే రాజకీయాలు వదిలేశానని,ఇప్పుడు సొంత ఆస్తులను కూడా వదులు కోవాలని పలువురు మాట్లాడుతున్నారని మండి పడ్డారు. మీ ఇంటి కొచ్చి.. నా స్థలమంటే అంగీకరిస్తారా? అని అధికారులను ప్రశ్నించారు.



## ధైర్యంగా ఉండండి

**రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ టీడీపీ కార్యకర్తకు చంద్రబాబు పరామర్శ**

అమరావతి (చైతన్యరథం): రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న తెలంగాణ రాష్ట్రం భద్రాద్రికొత్తగూడెం జిల్లా సత్యనారాయణపురంనకు చెందిన బసని నాగేశ్వరావురావును ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పరామర్శించారు. సీనియర్ కార్యకర్త రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారన్న విషయం తన దృష్టికి రావడంతో సీఎం చంద్రబాబు ఫోన్ చేసి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నాగేశ్వరరావుతో మాట్లాడారు. ప్రమాదం దురదృష్టకరమంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అధైర్య పడొద్దని... తానున్నానంటూ చంద్రబాబు భరోసా ఇచ్చారు. అలాగే ఆయన కుమారుడు నవీన్‌తో కూడా మఖ్యమంత్రి మాట్లాడారు. తన తండ్రికి తీవ్ర ప్రమాదం జరిగిందని... తలకు 52 కుట్లు వేసినట్టు సీఎం చంద్రబాబుకు నవీన్ వివరించారు. నాగేశ్వరరావు చికిత్సకు అయ్యే ఖర్చులు పార్టీ భరిస్తుందని, భయపడొద్దని సీఎం ధైర్యం చెప్పారు.

# మహారాష్ట్ర సీఎంతో పవన్ భేటీ

- తూర్పు కనుమల్లో పులుల సంరక్షణ చర్యలపై చర్చ
- ఏపీకి రెండు ఆడ పులుల కేటాయింపుపై కృతజ్ఞతలు



మహారాష్ట్ర(చైతన్యరథం): మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌ని మంగళవారం ముంబైలో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ భేటీలో ఇరు రాష్ట్రాల మధ్య పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో తూర్పుకనుమల్లో పులుల సంరక్షణ, మహారాష్ట్ర నుంచి రాష్ట్రానికి రెండు ఆడ పులులు ఇచ్చే అంశాలపై ఇరువురు నేతల మధ్య ఫలవంతమైన చర్చలు సాగాయి. ఉమ్మడి ప్రయోజనాలకు సంబంధించి భవిష్యత్తులో మరింత సహకరించుకోవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా పవన్‌కళ్యాణ్ మాట్లాడు తూ ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు కనుమల ప్రాంతంలో ఆడ పులుల సంఖ్య గణనీయంగా తగ్గడంతో జన్యుపరమైన సమస్యలు తలెత్తాయి. ఈ క్రమంలో పులులసంఖ్య పునరుద్ధరణకు మహారాష్ట్ర ప్రభుత్వ సహకారం తీసుకుంటున్నాం. ఆంధ్రప్రదేశ్‌కు రెండు ఆడ పులులు ఇచ్చేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. వారు అందిస్తున్న సహకారానికి మన స్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. తూర్పు కనుమలలో పులుల సంరక్షణ చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచి పోతుందని తెలిపారు.తూర్పుకనుమల్లో ఆడ పులుల ప్రవేశంతో అంతర సంతానోత్పత్తి సమస్యలను అధిగమించడంతోపాటు, జన్యు వైవిధ్యం పెరిగి పులుల సంఖ్య దీర్ఘకాలిక స్థిరత్వానికి దోహదపడుతుంది. తద్వారా తూర్పుకనుమలలో స్వయం సమృద్ధి కలిగిన పులుల ఆవాస వ్యవస్థ ఏర్పడుతుందని తెలిపారు. శాస్త్రీయ విధానాలు, స్థిరమైన వన్యప్రాణి నిర్వహణ ఆధారంగా జీవ వైవిధ్య పరిరక్షణకు ఇరు రాష్ట్రాలు కట్టుబడి ఉన్నాయన్న అంశాన్ని ఈ సంయుక్త సంరక్షణ కార్యచరణ ప్రతిబింబిస్తోంది. ఆంధ్రప్రదేశ్-మహారాష్ట్ర రాష్ట్రాల మధ్య ఏర్పడిన ఈ భాగస్వా మ్యం తూర్పు కనుమలలో పులుల దీర్ఘకాలిక సంరక్షణకు విశేషంగా దోహదపడుతుందని విశ్వసిస్తున్నాం.ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో మార్గదర్శకత్వం అందిస్తున్న కేంద్ర అటవీ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. వన్యప్రాణి సంరక్షణ, జీవవైవిధ్య పరిరక్షణ లక్ష్యాల సాధనలో మహారాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, ఇతర భాగస్వామ్య సంస్థలతో కలిసి ముందుకు వెళతామని తెలిపారు.

# ఎన్టీఆర్ జీవితాన్ని పాఠ్య గ్రంథంగా చేర్చాలి

## టీడీ జనార్ధన్ నిబద్ధత గల రాజకీయ నాయకుడు - మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

హైదరాబాద్ (చైతన్యరథం): ఆంధ్రుల ఆరాధ్య దైవంగా వెండితెరపై మూడున్నర దశాబ్దాల పాటు వెలిగి తెలుగువారి గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించిన నందమూరి తారక రామారావు రాజకీయ నాయకుడిగా రాష్ట్ర, దేశ రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారని మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. రాజకీయాల్లోకి యువతను, బడుగులను ప్రోత్సహించి రాజకీయాలను మలుపుతిప్పిన మహనీయుడన్నారు. అటువంటి వ్యక్తి పేరిట నెలకొల్పిన అవార్డును నిజాయితీపరుడు, నిబద్ధత కలిగిన నేత టీడీ జనార్ధన్‌కు అందించడం సముచితమని అన్నారు. ప్రముఖ సాంస్కృతిక సంస్థ రసమయి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 104వ జయంతి వేడుకలు హైదరాబాదులోని త్యాగరాజ గానసభలో మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ అధ్యక్షుడు అయిన టీడీ జనార్ధన్‌కు ఎన్టీఆర్ అవార్డును వెంకయ్యనాయుడు ప్రదానం చేశారు. సభలో ముఖ్య అతిథులుగా హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలాచారి, తెలుగు వన్ న్యూస్ చానల్ మేనేజింగ్ డైరెక్టర్ కంఠమనేని రవిశంకర్, రసమయి సంస్థ అధ్యక్షుడు ఎంకే రాము పాల్గొన్నారు.




ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు ఎన్టీఆర్ సినీ, రాజకీయ జీవితాల్లోని ప్రధాన ఘట్టాలను, విశేషాలను తనదైన శైలిలో వివరించారు. పౌరాణిక చిత్రాల్లో రాముడు, కృష్ణుడు, రావణుడు... ఇంకా అనేక పాత్రల్లో జీవించిన జీవించిన ఎన్టీఆర్ తెలుగు ప్రజలకు ఆరాధ్య దైవంగా మారారని పేర్కొన్నారు. పౌరాణికంతో పాటు సాంఘిక చిత్రాల్లో ఆయన ధరించిన పాత్రలు సమాజంపై ఎనలేని ప్రభావాన్ని చూపించాయన్నారు. రాజకీయాల్లోకి వచ్చాక పేదలు, మహిళలు, యువత కోసం అనేక వినూత్న కార్యక్రమాలు చేపట్టారని, ఓ కొత్త రాజకీయ సంస్కృతికి శ్రీకారం చుట్టారన్నారు. మహిళల సాధికారత కోసం ఎన్టీఆర్ తీసుకొచ్చిన అనేక పథకాలు, చేసిన నిర్ణయాలు చరిత్ర సృష్టించాయన్నారు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చిన అరుదైన చరిత్ర ఎన్టీఆర్‌ది అన్నారు. పేదల కోసం, అణగారిన వర్గాల కోసం ఆయన తపించేవారన్నారు. ఎన్టీఆర్ చేపట్టిన సంస్కరణలు ఒక ఆంధ్రప్రదేశ్‌కే కాక యావత్ దేశానికి ఆదర్శప్రాయమయ్యాయని చెప్పారు. ఎన్టీఆర్ జీవితంలో అనేక గొప్ప సంఘటనలు ఉన్నాయని... ఒకసారి పదవి కోల్పోయిన తర్వాత ప్రజాస్వామ్య పోరాటం చేసి 30 రోజుల్లోనే అధికారంలోకి వచ్చిన చరిత్ర ఎన్టీఆర్‌ది అన్నారు. ఎన్టీఆర్ జీవితాన్ని పాఠ్యాంశంగా చేయాలని, రాబోయే తరాల వారు ఆయ న ఔన్నత్యాన్ని తెలుసుకోవాలని కోరారు. ముఖ్యంగా రాజకీయాల్లో విలువలను పాదుగొల్పటానికి ఎన్టీఆర్ చేసిన కృషి అనన్య సామాన్యమని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. ఎన్టీఆర్ పేరిట నెలకొల్పిన అవార్డును రసమయి సంస్థ జనార్ధన్‌కు అందించడం ఎంతో సముచితమన్నారు. తెలుగుదేశం పార్టీలో రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన టీడీ జనార్ధన్ అత్యంత నిజాయితీపరుడని, సమర్థ నేత అన్నారు. ఆయనలాంటివారు ప్రతి పార్టీకి అవసరం అని తాను భావిస్తున్నట్టు వెంకయ్య చెప్పారు.

మరో ముఖ్య అతిథి, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ ఎన్టీఆర్ లాంటి రాజకీయ నాయకులు అరుదుగా ఉంటారని, ఆయనతో తనకు ఎంతో అనుబంధం ఉందన్నారు. పార్టీలు వేరైనా ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ గౌరవం ఇచ్చేవారన్నారు. టీడీ జనార్ధన్‌తో తనకు ఎంతో అనుబంధం ఉందని, టీడీపీలో కీలకంగా వ్యవహరిస్తూ అన్ని పార్టీల నేతలతో చక్కటి సంబంధాలు కొనసాగించడం ఆయన ప్రత్యేకత అన్నారు.

కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి మాట్లాడుతూ అన్నగారితో తన అనుబంధం ఎంతో గొప్పదని పేర్కొన్నారు. ఎన్టీఆర్ అభిమానిగా ఉన్న తనను ప్రోత్సహించి పార్టీలో కీలకమైన బాధ్యతలు అప్పజెప్పారన్నారు. తాను కేంద్ర మంత్రి స్థాయికి వెళ్లడానికి ఎన్టీఆరే కారణమన్నారు. జనార్ధన్‌తో కలిసి పనిచేశానన్నారు. ఎన్టీఆర్ ఔన్నత్యాన్ని రాబోయే తరాల వారికి తెలియజేయడం కోసం ఆయన చేస్తున్న కార్యక్రమాలు ఎంతో గొప్పవని కొనియాడారు.

తెలుగు వన్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కంఠమనేని రవిశంకర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ గురించి ఎంత మాట్లాడినా తరగదని, అటువంటి మహానుభావుడు పేరిట నెలకొల్పిన అవార్డును తన మిత్రుడు జనార్ధన్‌కు ప్రదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడంలో ఆయన కృషి ఎంతో ఉందన్నారు.

అవార్డు గ్రహీత జనార్ధన్ మాట్లాడుతూ... ఈరోజు తనకెంతో ప్రత్యేకమన్నారు. తన రాజకీయ జీవితం ఎన్టీఆర్ స్థాపించిన టీడీపీతో మొదలైందని, ఆనాటి నుంచి ఈనాటి వరకు పార్టీ శ్రేయస్సే పరమావధిగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తెలిపారు. ఎన్టీఆర్ ఆశీస్సులతో తొలుత కృష్ణా జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ అయ్యానని, చంద్రబాబు ఆశీస్సులతో 9 సంవత్సరాలు ఆప్కాబ్ చైర్మన్‌గా పని చేశానన్నారు. పార్టీలో అనేక బాధ్యతలు నిర్వహించడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. ఏ బాధ్యత అప్పగించినా నిబద్ధతతో చేయడమే తనకు తెలిసిన పని అన్నారు. ఎన్టీఆర్ శత జయంతిని పురస్కరించుకుని 2023లో ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఏర్పాటుచేసి దానికి చైర్మన్‌గా అనేక కార్యక్రమాలు చేయడం తన జీవితంలో సాధించిన గొప్ప విజయంగా భావిస్తున్నానని తెలిపారు. ఎన్టీఆర్ భావజాలాన్ని శాశ్వతం చేయడానికి గత మూడు సంవత్సరాలుగా తెలుగు రాష్ట్రాల్లోనే కాక దేశ, విదేశాల్లో అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్టు చెప్పారు. కార్యక్రమ నిర్వాహకుడు, రసమయి అధ్యక్షుడు ఎంకే రాము వందన సమర్పణ చేశారు.

# మహిళా సాధికారత: దేశానికే దిక్సూచి ఏపీ!

**కట్టెలు ఏరుకునే చేతులు ఇవాళ కంపెనీలు నడిపిస్తున్నాయి. పూట గడవని జీవితాలు ఇవాళ లక్షల రూపాయల వ్యాపారాలను పరిగెత్తిస్తున్నాయి. డ్వాక్రా సంఘం గుమ్మం దగ్గర నిలబడి అప్పు అడిగే మహిళ, ఇవాళ తన సొంత పరిశ్రమకు యజమానురాలిగా మారిన దృశ్యం ఆంధ్రప్రదేశ్‌లో నిత్యకృత్యమైంది. రూ.1,495.50 కోట్ల రుణాలు, 1.47 లక్షల మంది మహిళల కలలు -ఇవి కేవలం గణాంకాలు కావు, బతుకుపోరులో గెలిచిన కథలు! తమిళనాడు, బీహార్, బెంగాల్‌వంటి రాష్ట్రాలు వెనుకబడిపోయినా, ఏపీ మహిళలు మాత్రం దేశానికే ఆశాకిరణంగా నిలిచారు. సీఎం చంద్రబాబు ఆశీస్సులు, మంత్రి లోకేష్ తపన ఫలించి... ఇవాళ ఆంధ్రప్రదేశ్ మహిళ తలెత్తుకుని నడుస్తోంది. దేశానికే దారి చూపుతోంది!!**



ఒక రాష్ట్రం నిజమైన అర్థంలో అభివృద్ధి చెందిందా? లేదా? అని అంచనా వేయడానికి అత్యంత విశ్వసనీయమైన కొలమానం... ఆ సమాజంలోని అత్యంత బలహీనవర్గాల ఆర్థిక స్థితిగతులు ఎంత మెరుగుపడ్డాయన్నదే! ఈ కోణంలో పరిశీలిస్తే, గ్రామీణ మహిళలను ఆర్థిక స్వావలంబన దిశగా నడిపించడంలో ఆంధ్రప్రదేశ్ సాధించిన విజయాలు కేవలం గణాంకాలకే పరిమితం కావు... లక్షలాది కుటుంబాల జీవితాల్లో నిజమైన మార్పునకు దర్పణమవుతాయి. మహిళా పారిశ్రామికవేత్తలకు అండగా నిలవడంలో దేశంలోనే మొదటిస్థానంలో నిలవడం ద్వారా రాష్ట్రం సాధించిన ఈ ఘనత, దశాబ్దాలుగా సాగుతున్న స్వయం సహాయక సంఘాల ఉద్యమానికి కొత్త కోణాన్ని జోడించింది. డ్వాక్రా మహిళలను కేవలం పొదుపు సంఘాల సభ్యులుగా కాకుండా, నిజమైన పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ఇప్పుడు జాతీయస్థాయిలో గుర్తింపు పొందాయి.

2025-26 ఆర్థిక సంవత్సరంలో మహిళలకు వ్యక్తిగత, పారిశ్రామిక రుణాల అమల్లో ఆంధ్రప్రదేశ్ ఏకంగా 99.7 శాతం లక్ష్యాన్ని సాధించింది. రూ.1,500 కోట్ల రుణ లక్ష్యానికిగాను రాష్ట్రం రూ.1,495.50 కోట్ల రుణాలను మహిళా పారిశ్రామికవేత్తలకు పంపిణీచేసింది. 1.5 లక్షల మంది మహిళలకు రుణాలు అందించాలని నిర్దేశించుకున్న లక్ష్యంలో, చివరికి 1,47,840 మందికి వ్యక్తిగత పారిశ్రామిక రుణాలు చేరువయ్యాయి. ఈ సంఖ్యలను దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే, ఆంధ్రప్రదేశ్ సాధించిన పనితీరు ఎంత విశిష్టమైనదో అర్థమవుతుంది. ఇదే విభాగంలో రెండోస్థానంలో నిలిచిన తమిళనాడు కేవలం 48,584 మందికి మాత్రమే వ్యక్తిగత రుణాలు అందించగలిగింది. అంటే ఏపీ సాధించిన సంఖ్యలో ఇది మూడో వంతుకంటే తక్కువ. ఇక బీహార్, పశ్చిమ బెంగాల్‌వంటి రాష్ట్రాలు ఏపీతో సమానమైన లక్ష్యాలను నిర్దేశించుకున్నప్పటికీ, వాటి అమలులోవరుసగా కేవలం 15, 25శాతం మాత్రమే చేరుకోగలిగాయి. ఈ తీవ్రమైన అంతరం, పథకాల రూపకల్పన ఒక్కటే సరిపోదని, వాటి సమర్థవంతమైన అమలు ఎంత కీలకమో స్పష్టం చేస్తుంది.

ఈ విజయం వెనుక యాదృచ్ఛికత ఏమీ లేదు. ఇది ఒక సుదీర్ఘ, వ్యవస్థాగత ప్రణాళికాబద్ధ కృషి ఫలితం. మహిళలకు రుణాలు మంజూరు చేయడం ఒక్కటే లక్ష్యంగాకుండా,వారిని వ్యాపార నిర్వహణలో సమర్థులుగా తీర్చిదిద్దడంపై రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ప్రత్యేక దృష్టి పెట్టింది. వ్యాపార నిర్వహణ, ఫైనాన్షియల్-డిజిటల్ లిటరసీ, నైపుణ్యాభివృద్ధిపై డ్వాక్రా మహిళలకు సెర్ప్ ఇప్పించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు, వారిని కేవలం రుణగ్రహీతలుగా కాకుండా బాధ్యతాయుత మైన పారిశ్రామికవేత్తలుగా మార్చడంలో కీలక పాత్ర పోషించాయి. డిజిటల్ మానిటరింగ్, ఎంఐఎస్ వ్యవస్థ, ఫీల్డ్ తనిఖీల ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలకు రుణాల మంజూరు ప్రక్రియను కూటమి ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తూ వచ్చింది. ఈ సాంకేతిక పర్యవేక్షణవల్ల రుణాల పంపిణీలో జాప్యం తగ్గడమే కాకుండా, నిజమైన అర్హులైన మహిళలకు సకాలంలో సాయం అందించడం సాధ్యమైంది. రాష్ట్రవ్యాప్తంగా బ్యాంకులు కూడా వేగంగా రుణాలు మంజూరు చేసి మహిళలకు తోడ్పాటు అందించడంలో భాగస్వాములయ్యాయి.

ఈ సమగ్ర వ్యూహమే కేవలం ఒక పథకంలో మాత్రమే కాకుండా, బహుళ రంగాల్లో రాష్ట్రాన్ని ముందంజలో నిలబెట్టింది. ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ (పీఎంఎఫ్‌ఎంఈ) పథకంలోనూ దేశంలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచింది. 2025-26లో ఈ పథకం కింద 35,934 మంది లబ్ధిదారులకు రాష్ట్రం ప్రయోజనం కల్పించింది, నిర్దేశించుకున్న లక్ష్యంలో 95 శాతాన్ని సాధించింది. ఈ విభాగంలో రెండోస్థానంలో నిలిచిన మహారాష్ట్ర 35,210 మంది లబ్ధిదారులతో ఏపీకి దగ్గరగా వచ్చినప్పటికీ, మొత్తం పనితీరులో ఆంధ్రప్రదేశ్‌దే పైచేయిగా నిలిచింది. చిన్న తరహా ఆహార శుద్ధి పరిశ్రమల్లో మహిళలను భాగస్వాములను చేయడం ద్వారా, స్థానిక వనరులను ఉపయోగించుకుని విలువ జోడింపు చేసే అవకాశాన్ని రాష్ట్రం వారికి కల్పించింది.

రుణాల పంపిణీతోపాటు, గ్రామీణ మహిళలకు స్థిరమైన ఉపాధి కల్పించడం లోనూ ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందని కేంద్రం ప్రశంసించింది. ఇది కేవలం తాత్కాలిక ఆర్థిక సాయంకాదని, దీర్ఘకాలిక ఆర్థిక భద్రతకు బాటలు వేసే ప్రయత్నమని స్పష్టమవుతుంది. మహిళల ఆర్థిక సాధికారతలో ఆంధ్రప్రదేశ్ దేశానికి ఆదర్శంగా నిలిచిందని కేంద్ర నివేదికలు పేర్కొనడం యాదృచ్ఛికం కాదు, ఇది రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన బహుముఖ వ్యూహానికి దక్కిన గుర్తింపు.

ఈ విజయాన్ని మరింత లోతుగా అర్థం చేసుకోవాలంటే, రాష్ట్రం ప్రవేశపెట్టిన అనుబంధ పథకాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. స్త్రీనిధి పథకం కింద డ్వాక్రా సంఘంలోని ఒక్కో మహిళకు ఎలాంటి షూరిటీ లేకుండా 11 శాతం వడ్డీతో రూ.2 లక్షల వరకు రుణాలు అందించే ఏర్పాటు చేశారు. దరఖాస్తు చేసుకున్న 48 గంట ల్లోనే ఈ మొత్తాన్ని వారి ఖాతాల్లో జమ చేసేలా ప్రక్రియను సరళీకరించడం ద్వారా, బ్యూరోక్రాటిక్ జాప్యాలు లేకుండా మహిళలకు తక్షణ ఆర్థిక సాయం అందించే వ్యవస్థను రాష్ట్రం రూపొందించింది. దళిత, గిరిజన మహిళలకు మరింత ప్రోత్సాహం అందించేందుకు 'ఉన్నతి' పథకం కింద అదనంగా రూ.లక్ష వరకు వడ్డీ లేకుండా రుణాలు అందించే ఏర్పాటు చేయడం, సామాజికంగా అత్యంత వెనుకబడినవర్గాలను కూడా ఈఆర్థిక సాధికారత ప్రయాణంలో భాగస్వాములను చేసే ప్రయత్నంగా చెప్పుకోవచ్చు. ఈ లెక్కన ఎస్సీ, ఎస్టీ మహిళలకు మొత్తం రూ.4 లక్షల వరకు ఆర్థిక సాయం అందుబాటులోకి వచ్చింది.

ఈ ప్రయత్నాల ఫలితంగా, 2026-27 ఆర్థిక సంవత్సరానికి కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు అత్యధిక లక్ష్యాన్ని కేటాయించింది. 1.67 లక్షలమంది మహిళలకు రూ.1,670 కోట్ల రుణాలు అందించాలన్న బృహత్తర



లక్ష్యమిది. ఇంత పెద్ద లక్ష్యాన్ని కేంద్రం ఏపీకి కేటాయించడం వెనుక, గత ఏడాది రాష్ట్రం చూపిన పనితీరుపై నమ్మకమే కారణం. అంతేకాకుండా, వ్యక్తిగత పారిశ్రామిక రుణాలతోపాటు, మహిళలు ఎంచుకున్న రంగంలో మరింత స్వేచ్ఛగా పెట్టుబడులు పెట్టుకునేందుకు రాష్ట్రం రూ.3,000 కోట్ల వరకు ఖర్చు చేయనుంది.


కేవలం రుణాలు తీసుకోవడంలోనే కాకుండా, వాటిని తిరిగి చెల్లించే క్రమశిక్షణలోనూ, పొదుపు చేయడంలోనూ ఆంధ్రప్రదేశ్ మహిళలు దేశానికే ఆదర్శంగా నిలిచారు. 2025 మార్చి 31నాటికి దేశవ్యాప్తంగా డ్వాక్రా సంఘాల మహిళలు బ్యాంకుల్లో పొదుపు చేసిన మొత్తాన్ని పరిశీలిస్తే, రూ.15,917 కోట్లతో ఆంధ్రప్రదేశ్ తొలిస్థానంలో నిలిచింది. రాష్ట్రవ్యాప్తంగా 1.23 కోట్లమంది మహిళలు ఈ పొదుపు ఉద్యమంలో భాగస్వాములయ్యారు. ఈ విషయంలో మరే రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతం కూడా ఆంధ్రప్రదేశ్‌కు దరిదాపుల్లో లేకపోవడం గమనార్హం. రుణాలు తీసుకోవడం, పొదుపు చేయడం రెండు వేర్వేరు అలవాట్లు అయినప్పటికీ, ఈ రెండింటిలోనూ ఏకకాలంలో ముందంజలో ఉండటం, మహిళల్లో ఏర్పడిన ఆర్థిక క్రమశిక్షణకు, ప్రభుత్వ పథకాలపై వారికి కలిగిన నమ్మకానికి నిదర్శనం.

గ్రామీణ పారిశ్రామికీకరణ, మహిళా సాధికారత, ఉపాధి కల్పన, కుటుంబ ఆదాయాల పెంపు.. ఈ నాలుగు లక్ష్యాలను ఏకకాలంలో సాధించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ఆత్మనిర్భర్ భారత్, వోకల్ ఫర్ లోకల్ స్ఫూర్తికి నిజమైన ఆచరణాత్మక ఉదాహరణగా నిలిచింది. పేద, వెనుకబడిన వర్గాల మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడంలో రాష్ట్రం జాతీయస్థాయిలో ఛాంపియన్‌గా నిలవడం, కేవలం ప్రభుత్వ గణాంకాలకే పరిమితమైన విజయం కాదు. ఇది లక్షలాది గ్రామీణ కుటుంబాల్లో నిజమైన ఆర్థిక మార్పుకు నాంది. ఒక మహిళ ఆర్థికంగా స్వతంత్రురాలైనప్పుడు, ఆ ప్రభావం ఆమె కుటుంబంపై, తదుపరి తరం పిల్లల విద్యపై, మొత్తం సమాజ నిర్మాణంపై ప్రత్యక్షంగా ప్రతిఫలిస్తుంది. ఈ కోణంలో చూస్తే, ఆంధ్రప్రదేశ్ సాధించిన ఈ విజయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకే కాకుండా, సామాజిక న్యాయానికి కూడా ఒక గొప్ప ఉదాహరణగా నిలుస్తుంది.

రానున్న కాలంలో 1.67 లక్షల మంది మహిళలకు రూ.1,670 కోట్ల రుణాలు అందించాలన్న లక్ష్యాన్ని చేరుకోవడం రాష్ట్రానికి సవాలుతో కూడిన అవకాశం. అయితే గత ఏడాది చూపిన పనితీరు, రూపొందించిన వ్యవస్థాగత పర్యవేక్షణ యంత్రాంగం, శిక్షణ కార్యక్రమాలు పరిగణనలోకి తీసుకుంటే, ఈ లక్ష్యాన్ని కూడా రాష్ట్రం విజయవంతంగా అధిగమిస్తుందన్న నమ్మకం కలుగుతుంది. మహిళలే వెన్నెముకగా నిర్మితమవుతున్న ఈ ఆర్థిక వ్యవస్థ, నిజమైన అర్థంలో సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తోంది. ఇతర రాష్ట్రాలు కూడా ఆంధ్రప్రదేశ్ నమూనాను అధ్యయనం చేసి, తమ తమ ప్రాంతాల్లో అమలు చేస్తే, దేశవ్యాప్తంగా మహిళా సాధికారత ఉద్యమం మరింత బలోపేతం కావడం ఖాయం.

ఈ విజయానికి మూలం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూపిన దార్శనికత, నిరంతర పర్యవేక్షణేనని చెప్పక తప్పదు. మహిళా సాధికారతను కేవలం నినాదంగా కాకుండా, వాస్తవ విధానంగా మలచిన ఆయన చొరవ ఇవాళ ఫలితాలను కళ్లకు కడుతోంది. విద్యాశాఖతోపాటు పలు సంక్షేమ కార్యక్రమాల్లోనూ తనదైన ముద్ర వేస్తున్న మంత్రి నారా లోకేష్ పట్టుదల, యువత-మహిళల సాధికారతకు మరింత ఊతమిచ్చింది. నాయకత్వ స్థాయిలో ఉన్న ఈ నిబద్ధతే క్షేత్రస్థాయి యంత్రాంగాన్ని కదిలించి, లక్ష్యాలను వాస్తవరూపం లోకి తీసుకొచ్చింది. ఫలితంగా ఆంధ్రప్రదేశ్ మహిళాసాధికారతలో దేశానికేఆదర్శంగా నిలిచింది.

**- మహాదేవ**



చైతన్యరథం

# మామిడి రైతులను మోసగించింది గొడ్డలిపార్టీనే

- ఐదేళ్ల వైసీపీ పాలనలో వారిని పట్టించుకోలేదు
- నేడు కూటమి ప్రభుత్వంపై బురద చల్లే కుట్ర
- సిండికేట్ ముసుగులో దోచుకోవాలని చూశారు
- వారిని ఆదుకునేందుకు మేము కట్టుబడి ఉన్నాం
- గత ఏడాది రూ.190 కోట్ల సాయం చేశాం
- ఈ ఏడాది కూడా అండగా నిలబడతాం
- తోతాపురిపై చర్చకు వచ్చే దమ్ము ఉందా?
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి (చైతన్యరథం): మామిడి రైతులను గత ఐదేళ్ల పాటు పూర్తిగా నిర్లక్ష్యం చేసిన గొడ్డలి పార్టీ ఇప్పుడు రైతులపై ప్రేమ ఉన్నట్లు నటిస్తూ లేఖలు, నిరసనలు, రాజకీయ డ్రామాలు చేయడం అత్యంత హాస్యాస్పదమని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. వైసీపీ అధికారంలో ఉన్న సమ యంలో తోతాపురి మామిడి ధరలు తీవ్రంగా పతనమైనా రైతుల ను ఆదుకోవడానికి ఎలాంటి చిత్తశుద్ధి చూపలేదన్నారు. గత ఐదేళ్లలో కిలో రూ. 2 చేరుకున్నప్పుడు వైసీపీ ప్రభుత్వం అసలు పట్టించుకోలేదు.. సబ్సిడీ కింద ఒక్క రూపాయి కూడా రైతుకి లాభం చేకూర్చలేదు. దీనిపైన మాట్లాడే దమ్ము గొడ్డలి పార్టీ అధ్యక్షుడికి ఉంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలబడి గత ఏడాది కిలోకు రూ.4 చొప్పున జోక్యం చేసుకుని రూ.190 కోట్ల ఆర్థిక సహాయం అందించిందన్నారు. రైతులకు మేలు జరగడం చూసి ఓర్వలేక ప్రభుత్వంపై బురద చల్లేందుకు వైసీపీ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పల్ప్ ఫ్యాక్టరీల సిండికేట్ ద్వారా రైతుల నుంచి తోతాపురి మామిడిని కిలో రూ.3కే కొనుగోలు చేసి మార్కెట్‌లో అధిక ధరలకు విక్ర యిస్తూ సిండికేట్ ముసుగులో రైతులను దోచుకున్నది ఎవరో రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసన్నారు.

### రైతులను నష్టపరిచి ఢిల్లీకి లేఖల నాటకం

రైతులను నష్టపరిచిన వారే ఇప్పుడు రైతు పక్షపాతులమంటూ ఢిల్లీకి లేఖలు రాయడం రాజకీయ కపట నాటకమేనని విమర్శిం చారు. రాజంపేట ఎంపీ కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి లేఖ రాయడం ద్వారా రైతులను మరోసారి తప్పుదోవ పట్టించే ప్రయ త్నం చేస్తున్నారు. నిజంగా రైతులపై చిత్తశుద్ధి ఉంటే ముందుగా రైతులను దోచుకుంటున్న పల్ప్ ఫ్యాక్టరీల సిండికేట్‌ను నిలువరిం చాలని సూచించారు. ముఖ్యమంత్రి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. మామిడి రైతులను ఆదుకునేందుకు కేంద్రం నుంచి రూ.281 కోట్ల ఆర్థిక సహాయం అందించాలని ముఖ్యమంత్రి ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసి, నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం కిలోకు రూ.4 చొప్పున సహాయాన్ని ప్రకటించి రైతులకు అండగా నిలిచిందని గుర్తుచేశారు.

### ఉద్యాన రైతుల అభివృద్ధికి నిధులు కేటాయించాం

గత ప్రభుత్వంలో పండ్ల సంరక్షణ కార్యక్రమాలకు ఎలాంటి ప్రాధాన్యం ఇవ్వలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి ఏడాది రూ.3.5 కోట్లు కేటాయించాం. రెండో ఏడాది దానిని రూ.30 కోట్లకు పెంచి ఉద్యాన రైతుల అభివృద్ధికి కృషి చేస్తున్నాం. రైతులకు మేలు జరుగుతుంటే ఓర్వలేక అసత్య ప్రచారాలు చేయడం, ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నాలు చేయడం వైసీపీ మానుకోవాలని హితవు పలికారు. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 93,336 హెక్టార్లలో తోతాపురి సాగు జరగగా, 8,84,381 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉంది. ఇప్పటి వరకు 4,42,073.37 మెట్రిక్ టన్నుల కోత పూర్తికాగా, 1,84, 898 మెట్రిక్ టన్నులు టేబుల్ పర్పస్‌కు, 2,57,175.37 మెట్రిక్ టన్నులు పల్ప్ యూనిట్లకు విక్రయించారని వెల్లడించారు. జూన్ 29 నాటికి పల్ప్ యూనిట్లు మొత్తం 2,57,175.37 మెట్రి క్ టన్నుల తోతాపురి మామిడిని కొనుగోలు చేశాయని తెలిపారు. ఇందులో చిత్తూరు జిల్లాలో 1,50,992 మెట్రిక్ టన్నులు, తిరుపతిలో 87,023.59 మెట్రిక్ టన్నులు, అన్నమయ్య జిల్లాలో 18,915 మెట్రిక్ టన్నులు, వైఎస్సార్ కడప జిల్లాలో 244.78 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసినట్లు వివరించారు. జూన్ 29న రోజునే 7,779.76 మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు జరిగినట్లు పేర్కొన్నారు.

### రైతులకు నష్టం కలగకుండా చర్యలు

కర్ణాటక ప్రభుత్వం 2025 సీజన్‌లో మినిమం ఇంటర్‌వెన్షన్ ప్రైస్‌ను క్వింటాల్‌కు రూ.1,660గా అమలు చేసి రూ.404 చొప్పున వ్యత్యాస మొత్తాన్ని చెల్లించింది. ఇందుకు మొత్తం రూ.32.00 కోట్లు వెచ్చించింది. ఎకరానికి గరిష్ఠంగా 4 టన్ను లు, రైతుకు గరిష్ఠంగా 5 ఎకరాల వరకు మాత్రమే పరిగణ నలోకి తీసుకున్నారు. 2026 సీజన్‌కు భారత ప్రభుత్వం క్వింటా ల్‌కు రూ.1,750 ఎంఐపీని ఆమోదించగా ప్రస్తుత సీజన్‌లో ప్రైస్ డెఫిసియెన్సీ పేమెంట్ స్కీమ్(పీడీపీఎస్) అమలుకు చర్యలు కొనసాగుతున్నాయి. తమిళనాడు రాష్ట్రంలో తోతాపురి మామిడి ధరలు పడిపోయినా ఇప్పటివరకు రైతులకు ప్రత్యక్ష సబ్సిడీ అంద లేదు. రైతులకు నష్టం కలగకుండా ఇతర రాష్ట్రాలకు భిన్నంగా కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకునేలోపే రాష్ట్ర ప్రభుత్వం కిలోకు రూ.4 సబ్సిడీ ప్రకటించి మామిడి రైతులను ఆదుకుంటోందని తెలిపారు.

## రామచంద్రాపురంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

**పాల్గొన్న మంత్రి వాసంశెట్టి సుభాష్**




రామచంద్రాపురం(చైతన్యరథం): మున్సిపాలిటీ పరిధిలో రూ. 1.70 కోట్లు అంచనా వ్యయంతో చేపట్టనున్న 13 అభివృద్ధి పనులకు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కూటమి పార్టీ సీనియర్ నేత వాసంశెట్టి సత్యం, మున్సిపల్ కమిషనర్ కేవీఆర్ ఆర్ రాజు, డీఈ శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంగళవారం శంకుస్థాపనలు చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, గ్రావెల్ రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టులు తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గడచిన రెండేళ్ల పాలనలో రామచంద్రపురం పట్టణంలో రూ.50 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ప్రతి వార్డులో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని, నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. రామచంద్రపురం పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని తెలిపా రు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నేత వాసంశెట్టి సత్యం, పట్టణ టీడీపీ అధ్యక్షులు ఉండవల్లి శివ, గరికపాటి సూర్య నారాయణ, మున్సిపల్ అధికారులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పారిశ్రామిక ప్రగతిలో సరికొత్త రికార్డ్

- రెండేళ్లలో ఏపీకి క్యూ కట్టిన పరిశ్రమలు
- రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు బ్రాండ్‌తోనే ఇది సాధ్యం
- 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే మా బాధ్యత
- త్వరలో మరికొన్ని కొత్త పాలసీలు తీసుకొస్తాం
- పరిశ్రమల శాఖ మంత్రి టి.జి.భరత్




అమరావతి (చైతన్యరథం): రాష్ట్రం పారిశ్రామిక ప్రగతిలో సరికొత్త రికార్డులను సృష్టిస్తోందని పరిశ్రమలు, వాణిజ్యం ఆహార శుద్ధి శాఖ మంత్రి టి.జి.భరత్ గుప్తా తెలిపారు. గత ప్రభుత్వం పారిశ్రామికవేత్తలను వేధించే సంస్కృతికి కూటమి ప్రభుత్వం పూర్తిగా చరమగీతం పాడిందని ఆయన స్పష్టం చేశారు. కేవలం రెండేళ్ల స్వల్ప కాలంలోనే రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చామని, రాష్ట్ర ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డ్ ద్వారా ఏకంగా రూ.7.66 లక్షల కోట్ల భారీ పెట్టుబడులను క్లియ ర్ చేసి గ్రౌండింగ్‌కు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో కల్పించబోయే ఉద్యోగాలను ఆధార్‌తో అనసంధానం చేస్తున్నట్లు తెలిపారు. మంగళవారం సెక్రటేరియట్‌లో పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ అధికారులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో పారిశ్రామిక, గ్రీన్ ఎనర్జీ, ఆహార శుద్ధి రంగాలలో సాధించిన చారిత్రక విజయాలను సుదీర్ఘ వివరణలతో మీడియా ముందుంచారు. రాష్ట్రంలో భూ కేటాయింపుల ప్రక్రియను పారిశ్రామికవేత్తలకు అత్యంత సులభతరం చేస్తూ ల్యాండ్ పాలసీలో తీసుకొచ్చిన మార్పులను వివరించారు. గత ప్రభుత్వంలో ఒక పరిశ్రమ స్థాపించాలంటే అర ఎకరం భూమి కోసం కూడా నెలల తరబడి క్యాబినెట్ చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఆ విధానాన్ని రద్దు చేస్తూ 50 ఎకరాల లోపు ల్యాండ్ అలాట్‌మెంట్ ఫైల్స్ ఇకపై ఏపీఐఐసీ క్లియర్ చేసేలా జీవో తెచ్చాం. అదే సమయంలో పరిశ్రమల పేరుతో భూములు తీసుకుని పనులు ప్రారంభించ కుండా లాక్ చేసి పెట్టుకుంటే ప్రభుత్వం ఊరుకోదని కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. ఇటీవలి కాలంలోనే 900నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలోని 175నియోజకవర్గాల్లో 175 ఎంఎస్‌ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇంటింటికీ ఒక పారిశ్రామివేత్తను తయారు చేయాలన్న లక్ష్యంతో తాము పని చేస్తున్నట్లు చెప్పారు. గత ప్రభు త్వం ఏర్పడిన సమయంలో రాష్ట్రంలో 16 వేల ఫ్యాక్టరీలు ఉంటే ఏడాదికేడాది అవి తగ్గిపోతూ వచ్చాయన్నారు. వైజాగ్ గూగుల్ ఏఐ డేటా సెంటర్, అమరావతి క్వాంటం వ్యాలీ, ఎలక్ట్రానిక్స్ హబ్‌ల వంటి మెగా ప్రాజెక్టులన్నీ శరవేగంగా అవుతున్నాయని తెలిపారు.

### త్వరలో ఏపీ టాయ్స్, ఫర్నిచర్ మ్యానుఫ్యాక్టరింగ్ పాలసీ

త్వరలో ప్రత్యేక ఏపీ టాయ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీ, రాష్ట్రాన్ని ఫర్నిచర్ హబ్‌గా మార్చే ఫర్నిచర్ మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీ, పెద్ద ఇండస్ట్రియల్ పార్కులలో పనిచేసే కార్మికులు, ఉద్యోగుల వసతి కోసం అత్యాధునిక మౌలిక వసతులతో కూడిన ఇండస్ట్రియల్ హౌసింగ్ పాలసీలు త్వరలోనే అమలులోకి రాను న్నాయని ప్రకటించారు. ఆహార శుద్ధి రంగంలో ఆంధ్రప్రదేశ్ సాధించిన తిరుగులేని ప్రగతిని, ముఖ్యమంత్రి "సీడ్ టు ప్లేట్" (విత్తనం నుండి విస్తరి వరకు) ఇంటిగ్రేటెడ్ వాల్యూ చైన్ విజన్‌ను వివరించారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రూ.30 వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని, ఇప్పటికే 50 శాతం తీసుకొచ్చామని వివరించారు. కర్నూలు జిల్లా పత్తికొండ ప్రాంతంలో రైతులు టమాటోలను రోడ్డుపై పారబోసే పరిస్థితి లేకుండా కేంద్ర-రాష్ట్ర 50:50 భాగస్వామ్యంతో కూడిన ఆపరేషన్ గ్రీన్స్ కింద నిర్మిస్తున్న భారీ టమాటో ప్రాసెసింగ్ ప్లాంట్ త్వరలో ప్రారంభం కానుందని తెలిపారు.

### మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్‌లో ఏపీ మొదటి స్థానం

కేంద్ర ప్రభుత్వ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ పథకం అమలులో ఏపీ దేశంలోనే మొదటి స్థానం సాధించింది. కేంద్రమంత్రి చేతులమీదుగా ప్రారంభమైన ఐఐటీ తిరుపతి ఇంక్యుబేషన్ సెంట ర్‌లో మ్యాంగో, టమాటో, సిట్రస్ ప్రాసెసింగ్ విజయవంతంగా నడుస్తోందని చెప్పారు. వచ్చే నెల కల్లా పూర్తి కాబోయే అనకాపల్లి ప్లాంట్‌లో జాక్ ఫ్రూట్ (పనసపండు), మిల్లెట్స్ ప్రాసెసింగ్ యూనిట్లను స్టేట్-ఆఫ్-ది-ఆర్ట్ ఫెసిలిటీస్‌తో అందు బాటులోకి తెస్తున్నామని వివరించారు. వైజాగ్ ఎకనామిక్ రీజియన్ కింద 200ఎకరాల విస్తీర్ణంలో 3భారీ ఫుడ్ పార్కులను నెలకొల్పుతు న్నామని, జేఎస్‌డబ్ల్యూ పార్కులో కూడా మెగా యూని ట్ వచ్చేలా చర్చలు జరిగాయని తెలిపారు. 100 శాతం ఆహార దిగుమతులపై ఆధారపడే దుబాయ్ వంటి గల్ఫ్ దేశాలకు ఆంధ్రప్రదేశ్‌ను ప్రధాన 'ఫుడ్ సప్లై హబ్'గా మార్చేందుకు దుబాయ్ మంత్రులతో జరిపిన చర్చలు సఫలీకృతమయ్యాయని తెలిపారు.

### నవంబరులో గ్లోబల్ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇన్వెస్టర్లను ఒకే వేదికపైకి తెచ్చేందుకు ఈ ఏడాది నవంబర్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా 'గ్లోబల్ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌ను నిర్వహించబో తోందని తెలిపారు. దీని ప్రమోషన్ కోసం ముంబై, ఢిల్లీ, బెంగళూ రు, కోల్‌కతా, అహ్మదాబాద్‌లతో పాటు విదేశాల్లోనూ భారీ రోడ్ షోలు నిర్వహించబోతున్నామని వెల్లడించారు. అలాగే గిరిజన ప్రాంతాల వరప్రసాదమైన, అంతర్జాతీయంగా భౌగోళిక గుర్తింపు పొందిన 'అరకు కాఫీ' క్రేజ్‌ను గ్లోబల్ మార్కెట్‌లో మరింత అగ్రెసివ్‌గా వాడుకుంటూ, గిరిజన రైతులకు గరిష్ట లబ్ధి చేకూర్చేలా దీని ఎంటైర్ వాల్యూ చైన్‌ను అంతర్జాతీయ బ్రాండింగ్‌ను సరికొత్త గ్లోబల్ వింగ్ ద్వారా ముందుకు తీసుకెళుతున్నామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పారిశ్రామిక, వాణిజ్య శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్, ఎక్స్ అఫిషియో ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవి చౌదరి, ఏపీఐఐసీ ఎండీ దినేష్‌కుమార్, ఇండస్ట్రీస్ శాఖ డైరెక్టర్ ఎస్.బన్సాల్, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈవో జి.శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటిన రొట్టెల పండుగ

## మతసామరస్యానికి నిదర్శనం బారాషహీద్ దర్గా : దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

నెల్లూరు (చైతన్యరథం): ప్రపంచంలోనే మతసామరస్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన పవిత్ర క్షేత్రం బారాషహీద్ దర్గా అని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం బారాషహీద్ దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, దర్గా కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు మంత్రికి ఘన స్వాగతం పలికారు. భిన్న మతాలు, భిన్న సంప్రదాయాలు, భిన్న సంస్కృతులు కలిగిన ప్రజలు ఒకే వేదికపై కలుసుకుని పరస్పర గౌరవం, సోదరభావాన్ని చాటుకునే అపూర్వ ఆధ్యాత్మిక ఉత్సవం రొట్టెల పండుగ అని కొనియాడారు. భారతదేశం వైవిధ్యంలో ఏకత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన దేశమని, ఆ గొప్ప సంస్కృతికి ప్రతిబింబమే నెల్లూరులో జరిగే రొట్టెల పండుగ అని మంత్రి పేర్కొన్నారు. హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు, జైనులు, సిక్కులు తదితర అన్ని మతాలకు చెందిన భక్తులు ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా ఒకే చోట చేరి రొట్టెలను మార్చుకోవడం భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని ప్రతిబింబిస్తోంద న్నారు. మతం ఏదైనా మనుషులందరూ ఒక్కటేనని, పరస్పర ప్రేమ, గౌరవం, సహజీవనమే భారతీయతకు మూల సూత్రమని ఈ పండుగ ప్రపంచానికి చాటి చెబుతోందని తెలిపారు. స్వర్ణాల చెరువులో జరిగే రొట్టెల పండుగలో పాల్గొనేందుకు లక్షలాది మంది భక్తులు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి తరలివస్తున్నారని చెప్పారు. ఈ గొప్ప సంప్రదాయం తరతరాల పాటు ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ముస్లిం మత పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.



## ఈటీవీ 'అన్నదాత' కార్యక్రమానికి 30 ఏళ్లు

### శుభాకాంక్షలు తెలిపిన మంత్రి అచ్చెన్నాయుడు




శ్రీకాకుళం (చైతన్యరథం): మూడు దశాబ్దాలుగా రైతులకు విజ్ఞాన వేదికగా నిలిచిన ఈటీవీ 'అన్నదాత' కార్యక్రమం 30 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. 1996 జూన్ 30న మహనీయుడు దివంగత రామోజీరావు దూరదృష్టితో అన్నదాతను ప్రారంభించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరువ చేసిన ఘనత అన్నదాతదేనని కొనియాడారు. రైతు సంక్షేమం, వ్యవసాయ పురోగతి లక్ష్యంగా సాగుతున్న 'అన్నదాత' ప్రస్థానం అభినందనీయం. ఎండనక, వాననక శ్రమించే అన్నదాతలకు విశ్వసనీయ సమాచారాన్ని అందించిన కార్యక్రమంగా ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని తెలిపారు. అన్నదాత' యాజమాన్యానికి, సంపాదక బృందానికి, సిబ్బందికి అభినందనలు తెలిపారు. రైతు సేవలో 'అన్నదాత' కార్యక్రమం మరెన్నో దశాబ్దాలు విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

## అశోక్ గజపతిరాజు స్థలాన్ని తిరిగి అప్పగించాలి

### అధికారులకు మంత్రి కొండపల్లి ఆదేశాలు

విజయనగరం(చైతన్యరథం): మాజీ కేంద్ర మంత్రి, గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజుకు చెందిన స్థలాన్ని తిరిగి ఆయనకే అప్పగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాం లో ఆ స్థలాన్ని ఆక్రమించి పార్టీ కార్యాలయం నిర్మించడం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు. అశోక్ గజపతిరాజు నిజాయతీకి నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్న మంత్రి, గత ప్రభుత్వంలో ఆయనపై అక్రమ కేసులు బనాయించడమే కాకుండా, ఆయనకు చెందిన స్థలాన్ని కూడా కబ్జా చేసి వైసీపీ పార్టీ కార్యాల యాన్ని నిర్మించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పూసపాటి వంశీయుల ఆస్తులపై ఆ సంస్థానాధీశులకే పూర్తి హక్కులు ఉంటా యని, ఈ విషయం వైసీపీ నాయకులకు తెలియదా? అని ప్రశ్నించారు.

రికార్డుల ప్రకారం సర్వే నంబర్లతో సహా అశోక్ గజపతిరాజు సమర్పించిన వివరాలను పరిశీలించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరం నడిబొడ్డున ఉన్న అత్యంత విలువైన ప్రైవేటు స్థలాన్ని ప్రభుత్వ భూమిగా చూపించిన అధికారులపై కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. ఖాళీగా ఉన్న స్థలమని రికార్డులు తారుమారు చేసినా, అలాంటి భూమిని ప్రభుత్వ పరిరక్షణలో ఉంచాల్సింది పోయి ఒక రాజకీ య పార్టీ కార్యాలయానికి ఎలా అప్పగించారని



ప్రశ్నించారు. వైసీపీ పాలనలో పేదల భూములను కూడా పలువురు నాయకులు కబ్జా చేశారని, ఇలాంటి వ్యవహారాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని మంత్రి కొండపల్లి స్పష్టం చేశారు.

# ఆసుపత్రుల్లో పనితీరు మదింపునకు నూతన విధానం

- వైద్య సిబ్బందిలో జవాబుదారీతనాన్ని పెంచాలి
- శానిటేషన్ సేవలను ఉపేక్షిస్తే సహించేది లేదు
- ప్రజల్లో సంతృప్త స్థాయిని 85 శాతానికి పెంచాలి
- వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్
- ఆసుపత్రుల్లో నూతన జోన్ల ప్రభావంపై సమీక్ష
- సీజన్ వ్యాధులపై అప్రమత్తం కావాలని ఆదేశం



అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వాసుపత్రుల పనితీరును మరింత మెరుగుపరచి వీటి పట్ల ప్రజల్లో సంతృప్త స్థాయిని 85 శాతానికి పెంచాలని వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ మంగళవారం ఉన్నతాధికా రులను ఆదేశించారు. ఈ లక్ష్య సాధనకు సహకరించే 8 ప్రధానాంశాలపై దాదాపు 3గంటల పాటు సంబంధిత అధికారులందరితో మంత్రి వర్చువల్‌గా సమీక్షించారు. ప్రజల ఆశల మేరకు వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ వైద్య సిబ్బంది జవాబుదారీతనాన్ని మరింతగా పెంచాలి. ఇందుకోసం ప్రభుత్వాసుపత్రుల పనితీరు మదింపు ప్రక్రియను సమగ్రంగా మార్చాలని ఆదేశించారు. గత రెండేళ్లుగా 12,800 ఆసుపత్రుల్లో ఓపీ, ఐపీ సేవలు, శస్త్ర చికిత్సలు, రోగులపై నిర్వహించిన డయాగ్నోస్టిక్ పరీక్షల ఆధారంగా ప్రభుత్వాసుపత్రుల పనితీరును ప్రభుత్వం మదింపు చేసింది. సేవల సంఖ్యల్లో ఉన్నతి కనిపించినా పనిచేసిన వారు, చేయని వారిని ఒకే గాటిన కట్టినట్లవుతోంది. దీనికి భిన్నంగా మంత్రి నూతన విధానాన్ని సూచించారు.

### పనితీరు మదింపునకు నూతన విధానం

ప్రజారోగ్య వ్యవస్థలో పనిచేస్తున్న వైద్యులు, ఇతర సిబ్బందిని పరిగణలోకి తీసుకుని ప్రతి వైద్యుడు, నర్స్, టెక్నీషియన్ రోజుకి ఏ స్థాయిలో వివిధ సేవలు అందించాలో మదింపు చేసి దాని ఆధారంగా ప్రతి ఆసుపత్రి, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లకు ఒక ఏడాదిలో అందించాల్సిన సేవల లక్ష్యాన్ని నిర్ధారించాలని ఆదేశిం చారు. వీటితో పోల్చి చూసి ఆయా ఆసుపత్రులు గరిష్ఠ స్థాయిలో పనిచేశాయా లేదా అని మదింపు చేయాలని సూచించారు. ఇదే విధంగా ప్రతి డాక్టర్, ఇతర సిబ్బందికి సంబంధించి కూడా పక్కా లెక్కలు తేల్చాలని సూచించారు. తద్వారా ప్రభుత్వాసు పత్రుల నుంచి గరిష్ఠ ప్రయోజనాలను ప్రజలకు అందించే దిశగా కృషి చేయాలని కోరారు. ఈ మేరకు వైద్యులు, ఇతర సిబ్బంది, ఆసు పత్రుల పనితీరును ప్రతినెలా సమీక్షించి లోపాలను సవరించ డానికి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

### శానిటేషన్ సేవలను పకడ్బందీగా నిర్వహించాలి

ప్రభుత్వాసుపత్రుల్లో పారిశుధ్య సేవలను అందించడానికి గత ఏడాది కొత్త ఏజెన్సీలను నియమించిన నేపథ్యంలో హాజరు నమో దు వంటి అంశాల్లో ఎదురైన సాంకేతిక సమస్యలు వచ్చాయి. పూర్తి స్థాయిలో పారిశుధ్య సిబ్బందిని విధుల్లో నియమించి శానిటేషన్ సేవలు ఆశించిన స్థాయిలో అందేవిధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ అంశంలో ఎటువంటి నిర్లక్ష్యాన్ని ప్రభుత్వం ఉపేక్షించదని స్పష్టం చేశారు.

### నూతన జోన్ల విధానం-పరిణామాలు

ప్రెసిడెన్షియల్ ఆర్డినెన్స్-2025 ప్రకారం రాష్ట్రాన్ని 6 జోన్లు, 2 మల్టిపుల్ జోన్లుగా విభజించి ఆ మేరకు ప్రభుత్వ సిబ్బంది పునర్నియామకాలకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. గతంలో 4 జోన్ల వారీగా, రాష్ట్ర క్యాడర్‌గానూ పనిచేసే సిబ్బందిని 6 జోన్లు, 2 మల్టిపుల్ జోన్లు, రాష్ట్ర స్థాయి క్యాడర్‌గా నిర్ధారించా ల్సి ఉంటుంది. దీని ప్రభావం సిబ్బంది కొత్త నియామకాలు, పదో న్నతులు, బదిలీలపై ఉంటుంది. అటువంటి పరిణామాల తీరును, ప్రజారోగ్య వ్యవస్థ పనితీరుపై వాటి ప్రభావాన్ని లోతుగా సమీక్షిం చారు. ప్రెసిడెన్షియల్ ఆర్డర్-1975 ప్రకారం జిల్లాలు, జోన్లు, రాష్ట్ర క్యాడర్‌గా గుర్తించబడిన వివిధ తరగతుల సిబ్బంది, ఇందు కు సంబంధించి 2025 ఆర్డర్ కింద చేసిన ప్రతిపాదనలను మంత్రి తులనాత్మకంగా సమీక్షించారు. ప్రజారోగ్య వ్యవస్థ ప్రత్యేక అవసరాలను దృష్టిలో పెట్టుకుని తాజా ప్రతిపాదనల్లో కొన్ని మార్పులను రాష్ట్ర ప్రభుత్వానికి సూచించాలని నిర్ణయించారు. డిఎంఈలో పనిచేసే అసిస్టెంట్ ప్రొఫెసర్, ఆపై స్థాయి వైద్యుల ను, డీఎస్‌హెచ్ కింద పనిచేసే సివిల్ సర్జన్ స్పెషలిస్టులను రాష్ట్ర స్థాయి సిబ్బందిగాను, డీపీహెచ్, డీఎస్‌హెచ్‌లలో పనిచేసే సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, డెంటల్ అసిస్టెంట్ సర్జన్లను మల్టీజోనల్ క్యాడ ర్‌గాను పరిగణించాలని రాష్ట్ర ప్రభుత్వానికి మంత్రిత్వ శాఖ సూచించనుంది. పాలనా సిబ్బందిని అవసరాల మేరకు జిల్లా, జోనల్, మల్టీజోనల్ సిబ్బందిగా పరిగణిస్తారు.

### 30 రోజుల్లో జవాబివ్వాలి

వివిధ ప్రధానాంశాలు, సమస్యలపై ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రముఖులు, ప్రజల నుంచి వస్తున్న వినతులపై మంత్రి కార్యాల యానికి సంబంధిత అధికారులు 30 రోజుల్లోగా సమాధానాన్ని తమకు నివేదించాలని సత్యకుమార్ ఆదేశించారు. ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీ. వారు లేవనెత్తిన అంశాలపై త్వరగా స్పందించాల్సిన విషయాన్ని స్పష్టం చేశారు.

### కొత్త నియామకాలకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక

గత రెండేళ్ల కూటమి పాలనలో 3,000 మందికి పైగా వైద్యులు, ఇతర సిబ్బందితో కలిపి దాదాపు 12,000 సిబ్బంది నియామకాలు జరిగాయని తెలిపారు. ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకుని గరిష్ఠ స్థాయిలో రానున్న మూడేళ్లలో ఖాళీలను భర్తీ చేసేందుకు సమగ్ర ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న తరుణంలో మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలడంపై రాష్ట్రస్థాయి సమీక్ష చేపట్టారు. గత మూడేళ్లుగా రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లాల వారీగా దోమల ద్వారా విస్తరించే మలేరియా, డెంగీ, చికున్ గున్యా కేసుల వివరాలను సమీక్షించారు. ఈ వ్యాధుల ప్రబలడాన్ని తగ్గించడానికి తగు లైన్ డిపార్ట్‌మెంట్లతో పూర్తిగా సమన్వయం చేసుకుని గరిష్ఠ స్థాయిలో నివారణా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్, జాయింట్ సెక్రటరీ, ఆయుష్ డైరెక్టర్ రోణంకి గోపాలకృష్ణ, ఏపీ శాక్స్ ప్రాజెక్ట్ డైరెక్టర్ స్మరణ్ దాస్, డీఎంఈ విష్ణువర్ధన్, డీహెచ్ పద్మావతి, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ రహిత మున్సిపాలిటీలే లక్ష్యం

- ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్లను పూర్తిచేయాలి
- అవసరమైన వాహనాల కొనుగోలును వేగవంతం
- పురపాలక మంత్రి పొంగూరు నారాయణ



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీ లను డంపింగ్ యార్డ్ రహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం సమగ్ర కార్యాచరణను అమలు చేస్తోందని పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. మునిసిపాలిటీల్లో ప్రతిరోజూ ఉత్పత్తి అయ్యే ఘన వ్యర్థాలను అదేరోజు పూర్తిగా తరలించి శాస్త్రీయంగా ప్రాసెస్ చేసే విధానాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని అధికారులను ఆదే శించారు. ఈ అంశంపై మంగళవారం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ అధికారులు, రాష్ట్రంలోని మునిసిపల్ కమిషనర్లతో సమీక్ష నిర్వహించారు. సమావేశానికి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ అనిల్‌కుమార్ రెడ్డి ప్రత్యక్షంగా హాజరుకాగా, డైరెక్టర్ సంపత్‌కుమార్, వివిధ మునిసి పాలిటీల కమిషనర్లు వర్చువల్‌గా పాల్గొన్నారు. రాష్ట్రంలో ఘన వ్యర్థాల నిర్వహణ కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యల పురోగతిని మంత్రి సమీక్షించారు. ఇప్పటికే విశాఖ పట్నం, గుంటూరు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లకు పలు మునిసిపాలిటీల నుంచి చెత్తను తరలించి శాస్త్రీయంగా ప్రాసెస్ చేస్తున్నట్లు అధికారులు వివరించారు. మిగిలిన మునిసిపాలిటీల్లో ఉత్పత్తి అయ్యే తాజా చెత్తను శాస్త్రీ యంగా ప్రాసెస్ చేసేందుకు ప్రభుత్వం ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టిందని సమావేశంలో వెల్లడించారు. ఈ ప్లాంట్ల నిర్మాణ పనుల పురోగతిపై మంత్రి సమగ్రంగా సమీక్షించారు. ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్ల నిర్మాణాన్ని యుద్ధప్రాతి పదికన పూర్తి చేసి వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన స్థల సేకరణను వేగవంతం చేయడంతో పాటు విద్యుత్ సౌకర్యం కల్పించే చర్యలను తక్షణమే పూర్తిచేయాలని మునిసిపల్ కమిషనర్లకు సూచించారు. ప్రతిరోజూ ఉత్పత్తి అయ్యే చెత్తను ఎలాంటి జాప్యం లేకుండా తరలించేందుకు అవసరమైన వాహ నాల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని స్పష్టం చేశా రు. ఘన వ్యర్థాల నిర్వహణలో శాశ్వత పరిష్కారాలను అమలు చేయడం ద్వారా రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీలను డంపింగ్ యార్డ్ రహితంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

# వైసీపీ మాజీ సర్పంచ్ భూకబ్జా

- వారసత్వ భూమిపై తప్పుడు రికార్డులు
- కోర్టు పరిధి అంశంలో పోలీసుల అత్యుత్సాహం
- నకిలీ డీ-ఫారంతో ప్రభుత్వ భూమి ఆక్రమణ
- ఇనమడుగులో వైసీపీ నాయకుల బరితెగింపు
- ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమ కట్టడాలు
- సీలింగ్ భూమిపై దౌర్జన్యం..చంపుతామని బెదిరింపు
- ప్రజావినతుల్లో సమస్యలపై బాధితుల గోడు
- అర్జీలు స్వీకరించిన మంత్రి నిమ్మల, గద్దె అనూరాధ



మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమం లో వైసీపీ నేతల భూకబ్జాలు, అరాచకాలపై ఫిర్యాదులు వెల్లువెత్తా యి. నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, విజయవాడ పార్లమెంట్ అధ్యక్షురాలు గద్దె అనూరాధ అర్జీలు స్వీకరించారు. శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం తప్పేట వారిపాలెం గ్రామానికి చెందిన బాధితుడు కే.ఐజయ్య తన సమస్యను వివరిస్తూ తమ గ్రామ పొలంలోని సర్వే నెంబర్ 256లో తనకు పాస్ బుక్ ప్రకారం 9 ఎకరాల 75 సెంట్ల భూమి ఉంది. దస్తావేజు ప్రకారం (మొత్తం 13 ఎకరాల 75 సెంట్లలో) తన అన్న కే.జయరాజుల మధ్య భాగపరిష్కారం జరిగింది. జయరాజుకు 6 ఎకరాల 87 సెంట్లు, తనకు మిగిలిన భాగం దక్కాయి. అయితే అన్న జయరాజు గతంలో స్థానిక వైసీపీ నాయకుడు, మాజీ సర్పంచ్ అయిన పరికిశెట్టి వెంగముని వద్ద రూ.25 వేలు అప్పు తీసుకోవడం వల్ల అందుకు ప్రతిగా 5 ఎకరా ల భూమిని వెంగముని పేరిట రాసిచ్చారు. కానీ సదరు మాజీ సర్పంచ్ వెంగముని, అతని తమ్ముడు శేష చలపతి, కవితలు కలిసి గత వైసీపీ ప్రభుత్వ రాజకీయ అండదండలతో తనకు చెందిన మిగిలిన 3 ఎకరాల 75 సెంట్ల భూమిని కూడా అక్ర మంగా కబ్జా చేశారు. ఈ విషయమై 'స్పందన'లో జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేసి రెండుసార్లు చలానా కట్టినా ఫలితం లేకపోయింది. గ్రామ సచివాలయ సిబ్బందితో పాటు అప్పటి గ్రామ సర్వేయర్ భారతి, వీఆర్వో పవన్, ఆర్ఐ పవన్, మండల సర్వేయర్ శివనా యక్, డివిజన్ సర్వేయర్ మురళీకృష్ణలు కబ్జాదారులతో కుమ్మక్క య్యారు. వారిపై చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.

### వైసీపీ నేతల అండతో మరొకరికి భూమి ఆన్‌లైన్

పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా దుత్తలూరుకు చెందిన వెంటేశ్వరరెడ్డి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెంబర్ 1211లో తరకు వారసత్వంగా వచ్చిన 30 సెంట్ల భూమి ఉంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కొందరు నాయ కుల ఒత్తిళ్లకు లొంగి శీలం నాగేశ్వరరావు అనే వ్యక్తి పేరుపై ఆన్‌లైన్‌లో తప్పుడు నమోదు చేశారు. కోర్టు పరిధిలో ఉన్న ఈ సివిల్ వివాదాన్ని అడ్డం పెట్టుకుని ఎదుటి వర్గానికి చెందిన శీలం వెంకటేశ్వర్లు, శీలం గోపాల్, శీలం సుబ్బారావు అనే ముగ్గురు వ్యక్తులు జిల్లా ఎస్పీ ద్వారా ఒత్తిడి తెచ్చి పోలీసులను రంగంలోకి దించారు. స్థానిక సీఐ, ఎస్ఐ తనపై ఎఫ్ఐఆర్ ఉందంటూ పదే పదే నోటీసులు ఇస్తూ స్టేషన్‌కు రావాలంటూ మానసికంగా వేధిస్తున్నారు. గత ప్రభుత్వంలో కూడా తనపై అక్రమ కేసులు పెట్టి వేధించారు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్క రించాలని కోరాడు.

### వైసీపీ కార్యకర్త భూకబ్జా

వైఎస్ఆర్ కడప జిల్లా ఒంటిమిట్ట మండలం నడింపల్లె గ్రామానికి చెందిన చందల సుబ్రమణ్యం గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామ పొలంలోని సర్వే నెంబర్ 1867 (చెరువు పొరంబోకు), సర్వే నెంబర్ 1868 (దండుబాట) భూములు ఉన్నాయి. ఈ రెండింటి మధ్య ఉన్న ప్రభుత్వ స్థలాన్ని వైసీపీ కార్యకర్త టి.సాయికుమార్ అనే వ్యక్తి నకిలీ డి-ఫారం సృష్టించి ఆక్రమించాడు. అక్కడ ఒక డాబా ఇళ్లు నిర్మించడమే కాకుండా, పక్కనే ఉన్న ఆర్ అండ్ బీ స్థలంలో కూడా అక్రమంగా రూములు నిర్మించాడు. గ్రామస్తులందరికీ బహుళ ప్రయోజన కారిగా ఉన్న నీటి కుంటను సైతం మట్టితో పూడ్చివేసి ఇతర రాష్ట్రాల లారీలకు బాడుగకు ఇస్తూ వాహనాల స్టాండ్‌గా మార్చేశా డు. ఫిబ్రవరి 15, 2025న తహశీల్దార్ తొలగింపునకు రాగా నకిలీ డి-ఫారం చూపించి అడ్డుకున్నాడు. అనంతరం ఆక్రమణ దారుడు హైకోర్టును ఆశ్రయించగా. సదరు డి-ఫారం తప్పుడుదని తేల్చి రిట్ పిటిషన్‌ను కొట్టివేసింది. చట్టప్రకారం అక్రమ కట్టడా లను తొలగించాలని రెవెన్యూ వారిని ఆదేశించింది. ఉత్తర్వుల అమలులో కాలయాపనతో ఆక్రమణదారుడు మళ్లీ కోర్టును ఆశ్రయించి స్టే తెచ్చుకునే ప్రయత్నాలు చేస్తున్నాడు. వారిపై చర్యలు తీసుకుని అక్రమ కట్టడాలను తొలగించాలని కోరాడు.

### ఖాళీ స్థలాన్ని ఆక్రమించి వైసీపీ నాయకుల కట్టడాలు

పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు మండలం ఇనమడు గు గ్రామానికి చెందిన మోమిడి మురళీకృష్ణ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. ఇనమడుగు సెంటర్ నుంచి ఊటుకూరు వెళ్లే దారి లో ఇరువైపులా డ్రైనేజీ కాలువలు నిర్మించారు. ఆ డ్రైనేజీ పక్కన ఉన్న ప్రభుత్వ 'శివాయి జమ' భూమిలో గతంలో కొందరు నివసిస్తుండేవారు. ప్రభుత్వం వారికి ప్రత్యామ్నాయంగా 'గుమ్మల దిబ్బ' వద్ద పట్టా స్థలాలు ఇచ్చి సదరు ఇనమడుగు సెంటర్‌లోని స్థలాన్ని ఖాళీ చేయించింది. అయితే ఆ ఖాళీ స్థలాన్ని ప్రస్తుతం కొందరు వైసీపీ నాయకులు ఆక్రమించి అక్రమంగా కట్టడాలు నిర్మిస్తున్నారు. తక్షణమే ఆ అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని కోరాడు.

### సీలింగ్ భూమి ఆక్రమించారు

అనంతపురం జిల్లా పుట్లూరు మండలం తక్కళ్ళపల్లి గ్రామానికి చెందిన తలారి నాగన్న, నాగరాజు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..శనగలగూడూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 41ఏ, 41బీలలో ఉన్న వ్యవసాయ భూమిని 1974లో ప్రభుత్వ అధికారులు తమకి సీలింగ్ భూమి కింద కేటాయించారు. అప్పటి నుంచి తాము ఆ భూమిని సాగు చేసుకుంటున్నాం. కాగా, గాండ్లపాడు గ్రామానికి చెందిన బి.బాలలక్ష్మమ్మ, బి.లీలావతి, బి. శకుంతల, బి.రూపి తదితరులు కలిసి తమ భూములను దౌర్జన్యం గా ఆక్రమించుకున్నారు. అధికారులను తప్పుదోవ పట్టించి సదరు భూములను ఆన్‌లైన్ రికార్డుల్లోకి ఎక్కించుకుని రిజిస్ట్రేషన్ కూడా చేయించుకున్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

### భూమిని అక్రమంగా అమ్ముకున్నారు

ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం చెవుటూరు గ్రామానికి చెందిన గొల్లపూడి శ్రీనివాసరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెంబర్ 339 నందు 1957 నాటి రిజిస్టర్డ్ పార్టిషన్ దస్తావేజు (నెం. 1694/1957) ప్రకారం తమ కుటుంబానికి పూర్వార్జితంగా మొత్తం 9.45 సెంట్ల భూమి సంక్ర మించింది. ఇందులో గొల్లపూడి చిన బసవయ్యకు 4.45 సెంట్లు, తన తండ్రి గొల్లపూడి వెంకటేశ్వరరావుకు 5.00 సెంట్ల భూమి దక్కాయి. అయితే కొందరు వ్యక్తులు తప్పుడు సమాచారంతో ఈ భూమికి పాస్ పుస్తకాలు పొంది అక్రమంగా విక్రయించారు. వారి పై చర్యలు తీసుకుని తనకు చెందాల్సిన 5.00 సెంట్ల భూమిని ఆన్‌లైన్ రికార్డుల్లో నమోదు చేసి న్యాయం చేయాలని కోరారు.

### నిరుపేదల ఇళ్లస్థలాల ఫైలు మాయం

వైఎస్ఆర్ కడప జిల్లా ఒంటిమిట్ట మండలం నడింపల్లి గ్రామా నికి చెందిన మురళీ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..సర్వే నెంబర్ 1878లోని భూమి ఎన్నో ఏళ్లుగా ఉమ్మడిగా గ్రామస్తులం దరికీ ఉపయోగపడుతోంది. 1986లో అప్పటి టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇదే సర్వే నెంబర్‌లో గ్రామానికి చెందిన 56 మంది నిరుపేదలకు 0.03 సెంట్ల చొప్పున ఇళ్ల స్థలపట్టాలను కూడా ప్రభుత్వం పంపిణీ చేసింది. కొందరు అక్రమార్కులు రెవిన్యూ అధికారుల అండతో ఆనాటి ఇళ్ల స్థలాల పట్టాలకు సంబంధించిన అసలు ఫైలును మాయం చేశారు. ఆ స్థానంలో చట్టవిరుద్ధంగా నకిలీ పాస్ పుస్తకాలను సృష్టించి రికార్డులు పుట్టించి ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేయించుకుని భూమిలోకి చొరబడి ఆక్రమించు కోవడానికి ప్రయత్నిస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరాడు.

### స్వాతంత్ర్య సమరయోధుడి భూమి మరొకరికి ఆన్‌లైన్

శ్రీకాకుళం జిల్లా పొందూరుకు చెందిన మారం బాలకృష్ణ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తండ్రి గారైన మారం రామమూర్తి (లేట్) ఒక స్వాతంత్ర్య సమరయోధుడు. ఆయన దేశ సేవను గుర్తిస్తూ గత 1963లో ప్రభుత్వం ఆయనకి 5 ఎకరాల వ్యవసాయ భూమిని పట్టాగా మంజూరు చేసింది. రీ సర్వేలో వేరే రైతుల పేరిట ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. తమ తండ్రి ఆ భూమి ని ఎవరికీ అమ్మకపోయినా అమ్మేసినట్లు తప్పుడు పత్రాలు సృష్టిం చారు. విచారణలో భాగంగా అధికారులు తనను వివరణ అడగగా సదరు ఒరిజినల్ పట్టా పత్రాలు గతంలో జరిగిన ప్రమాదంలో కాలిపోయాయని, ఆ భూమి తమదే అనడానికి అన్ని రకాల రికార్డులు, ఆధారాలు ఉన్నాయని స్పష్టం చేశారు. అధికారులు మాత్రం పట్టా కాపీ లేదనే సాకుతో అది తప్పుడు అర్జీ అని కొట్టిపారేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరిం చాలని కోరాడు.

### కుంట భూమి కబ్జా

మార్కాపురం జిల్లా పెద్దారవీడు మండలం రాజంపల్లి గ్రామానికి చెందిన రామారావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. సర్వే నెంబర్ 591/1 (3.06 సెంట్లు), 579/2 (3.12 సెంట్లు), 594/3 (2.06 సెంట్లు) పరిధిలోని ప్రభుత్వ భూముల లో 1998వ సంవత్సరంలో పశు వుల తాగునీటి కోసం ఒక కుంటను నిర్మించారు. పూర్తిగా ప్రభుత్వానికి చెందిన ఈ భూము లను అదే గ్రామానికి చెందిన చిలకా ఇస్రాయిల్ అనే వ్యక్తి కొంత మంది రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై ఆక్రమించుకున్నారు. వారిపై చర్యలు తీసుకుని ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని కోరాడు.

చైతన్యరథం

# గ్రూప్-1 అక్రమాలపై మధ్యంతర నివేదిక

**హైకోర్టుకు అందజేసిన స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ - తుది నివేదిక సమర్పణకు విచారణ వాయిదా**



ఆమరావతి(చైతన్యరథం): వైసీపీ హయాంలో జరిగిన గ్రూప్-1 జవాబుపత్రాల మూల్యాంకనం అక్రమాలపై దర్యాప్తు చేస్తున్న సిట్(స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్) మంగళవారం హైకోర్టుకు మధ్యంతర నివేదికను సీల్డ్ కవర్‌లో అందజేసింది. తుది నివేదిక దాఖలుకు మరో మూడు వారాల సమయం కోరింది. అందుకు అంగీకరించిన ధర్మాసనం విచారణను జూలై 24కు వాయిదా వేసింది. మధ్యంతర నివేది కను పరిశీలించిన ధర్మాసనం సీల్డ్ కవర్‌లో పెట్టి తదుపరి విచారణకు తమ ముందు ఉంచాలని స్పష్టం చేసింది.

## నేడు పలు జిల్లాల్లో వర్ష సూచనలు

*అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో బుధవారం శ్రీకాకుళం, విజయనగరం, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో చెదురు ముదురుగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. మిగతా జిల్లాల్లో కొన్ని చోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. జూలై 3 నాటికి వాయువ్య బంగాళా ఖాతం, దాని పరిసర ప్రాంతాలలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది.*

## ఐపీఎస్ సునీల్‌కు క్యాట్‌లో చుక్కెదురు

**సస్పెన్షన్ ఎత్తివేతపై పిటిషన్ కొట్టివేత**

అమరావతి(చైతన్యరథం): గత ప్రభుత్వ హయాంలో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటూ సస్పెన్షన్‌లో ఉన్న సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్‌కుమార్‌కు మరోసారి చుక్కెదురైంది. తనపై ఉన్న సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని కోరుతూ ఆయన దాఖలు చేసిన తుది పిటిషన్‌ను సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్(క్యాట్) కొట్టివేసింది. మంగళవారం జరిగిన విచారణలో సునీల్‌కుమార్ వాదనలు విన్న ట్రిబ్యునల్.. ఆయనకు ఎలాంటి ఊరట కల్పించేందుకు నిరాకరించింది. సస్పెన్షన్‌ను రద్దు చేయాలన్న అభ్యర్థనను ట్రిబ్యునల్ తోసిపుచ్చింది. అధికారుల బదిలీలు, సస్పెన్షన్లు, క్రమశిక్షణా చర్యలపై క్యాట్ ఎప్పటికప్పుడు విచారణ జరిపి తగిన ఆదేశాలు ఇస్తుంది. క్యాట్ ఆదేశాల మేరకు నడుచు కుంటామని ఇప్పటికే ఏపీ ప్రభుత్వం చెప్పింది. ఈ క్రమంలో సునీల్‌కుమార్‌పై సస్పెన్షన్ ఎత్తివేయాలన్న అభ్యర్థనను క్యాట్ కొట్టివేయడంతో ఈరోజు పని వేళలు ముగిసిన తర్వాత ఆయన పదవీ విరమణను సస్పెన్షన్‌లోనే నోటిఫై చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## సీపీఆర్‌తో అత్యవసర సేవలు

# ప్రాణాలు నిలబెట్టిన 108 సిబ్బంది




తిరుపతి(చైతన్యరథం): తిరుపతి జిల్లా నగరి సమీపంలోని పన్నూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో 44 ఏళ్ల ధనలక్ష్మి గాయపడి అపస్మారక స్థితిలోకి వెళ్లగా 108 సిబ్బంది వెంటనే స్పందించారు. బాధితురాలికి ఘటనాస్థలంలోనే సీపీఆర్ నిర్వ హించి ప్రాణాలను కాపాడేందుకు అత్యవసర వైద్యసేవలు అందించి అనంతరం నగరి ఏరియా హాస్పిటల్‌కి తరలించారు.

### గర్భిణికి సురక్షిత ప్రసవం

ఒంగోలు: ఒంగోలు-కర్నూలు రహదారిపై కళ్యాణదుర్గం పరిధిలో పురిటి నొప్పులు పడుతున్న 30 ఏళ్ల లలితమ్మకు 108 అత్యవసర సేవలు అంబులెన్స్‌లోనే సురక్షితంగా ప్రసవం నిర్వహించారు. ఆడ బిడ్డ జన్మించింది. అనంతరం తల్లి, శిశువును సురక్షితంగా సీహెచ్‌సీ కళ్యాణదుర్గంకు తరలించారు.

### క్షతగాత్రురాలికి వైద్యసేవలు

నంద్యాల: నంద్యాల జిల్లా గడివేముల ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 48 ఏళ్ల సంజన గాయపడింది. సమాచారం అందుకున్న వెంటనే 108 సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని ప్రథమ చికిత్స అందించింది. రక్తస్రావాన్ని నియంత్రించి బాధితురాలి ని మిద్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి సురక్షితంగా తరలించారు.

### బాలికకు తప్పిన ప్రాణాపాయం

నెల్లూరు: నెల్లూరు జిల్లా సంగం మండలం తరుణవోయ మెయిన్ రోడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు బాలికలు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనాస్థలికి చేరుకున్న 108 సిబ్బంది పరిశీలించగా 15 ఏళ్ల షేక్ మున్ని అప్పటికే ప్రాణ సంకేతాలు లేకుండా ఉన్నట్లు గుర్తించారు. మరో బాలిక 14 ఏళ్ల పి.రమీజాకు అత్యవసర వైద్యసేవలు అందించి డీజీహెచ్ ఆత్మకూరుకు తరలించారు.

# అమరావతిపై మహాపాపుల 'కపట' ప్రేమ

- **నాడు శ్మశానమన్నారు.. నేడు పరిరక్షకులమంటున్నారు**
- **విధ్వంసానికి ప్రాయశ్చిత్తం ఉందా?**
- **అమరావతా... 'మావిగనా' జగన్ తేల్చాలి!**

అమరావతికి వ్యతిరేకిని కానని నమ్మబలికి అధికారంలో వచ్చిన జగన్ రెడ్డి మూడు నెలలకే రాజధానిపై విషాన్ని విరజిమ్మి వేల కోట్ల రూపాయల ప్రజాధనంతో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం చేసిన పనులన్నింటినీ పాడుపెట్టి అమరావతి ఆయువు తీశారు. అయిదు కోట్ల ఆంధ్రుల భవితకి ఆలంబన కావాల్సిన అమరావతిని ఆదిలోనే దుంపనాశనం చేసి, స్వర్ణాంధ్రకు సమాధి కట్టిన మహా పాపి జగన్ రెడ్డి. అమరావతి విషయంలో జగన్ రెడ్డి చేసిన విధ్వంసం కేవలం ఆర్థికపరమైనదే కాదు... అది ఒక వ్యవస్థపై జరిగిన దాడి. వేల కోట్ల ప్రజాధనం ఖర్చు చేసి సిద్ధం చేసిన మౌలిక సదుపాయాలను వదిలేసి అడవిని తలపించే విధంగా పెరిగిన పిచ్చి మొక్కల మధ్య రాజధానిని వదిలేసిన తీరు చూస్తే అమరావతి అభివృద్ధి పట్ల 'జగన్ అండ్ కో' కు ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో అర్థమవుతుంది. సొంత రాష్ట్ర రాజధాని అమరావతిని నిర్మాణం నిలిపివేసి ప్రజలను ప్రాంతాల వారీగా విడగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూసిన వారికీ ఇప్పుడు అమరావతిపై అకస్మాత్తుగా ఇంత ప్రేమ పుట్టుకురావడం వింతగా వుంది? కానీ వైసీపీ నాయకుల మాటలు మారి వుండవచ్చు, కానీ వారి హయాంలో జరిగిన విధ్వంసం సాక్ష్యాలుగా మిగిలేవుంది. ఆనాడు కూల్చివేసిన భవనాలు, నిలిపివేసిన పనులు, అన్యాయానికి గురైన రైతుల కన్నీళ్లు. ఇవన్నీ ప్రజల మదిలో పచ్చిగానే ఉన్నాయి. అమరావతిని విధ్వంసం చేసిన వారు ఇప్పుడు దాని అభివృద్ధిని చూసి ఓర్వలేకనో, లేక రాజకీయంగా మనుగడ సాగించడానికో మాట్లాడుతున్న మాటలను ప్రజలు గుర్తించలేరు అనుకోవడం వారి భ్రమే అవుతుంది. ఒకవైపు అభివృద్ధిని అడ్డుకుంటూనే మరోవైపు 'అమరావతి'పై ప్రేమ ఒలక బొయ్యడం ఎవరిని మభ్యపెట్టడానికో వైసీపీ నాయకులే సమాధానం చెప్పాలి.

**మహా పాపులకు అమరావతిపై 'ప్రేమ' కాదు... కేవలం రాజకీయ క్రీడ**

ఐదేళ్లపాటు అమరావతిని నిర్వీర్యం చేయడానికి నిరంతరం పాటుపడిన వైసీపీ నాయకులు నేడు దాని పరిరక్షకుల మంటూ వీధుల్లో వీది నాటకాలు ఆడుతు న్నారు. జగన్ జమానాలో అమరావతి నాశనం కోసం చెయ్యని పాపాలు లేవు. వైసీపీ నాయకులు ఏమాత్రం పాపభీతి లేని పాతకులు. ఒక కలల నగరం ఒక రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలవాల్సిన అమరావతిని తన రాజకీయ క్రీడలో పాచికగా మార్చిన ఘనుడు జగన్. అమరావతి ని అంతం చెయ్యడం కోసం ఎన్నో పాపిష్టి పనులకు తెగబడిన 'జగన్ అండ్ కో' అమరావతిపై అపారమైన ప్రేమ ఒలకబోస్తున్నారు. నాడు అమరావతిని బలితీసుకోవా లని చూసిన మహాపాపులకు నేడు అమరావతి పై ఉన్నది 'ప్రేమ' కాదు. అది కేవలం రాజకీయ క్రీడ మాత్రమే. అమరావతి ఒక ప్రాంతం కాదు.. లక్షలాది మంది రైతుల త్యాగానికి ప్రతీక. అలాంటి అమరావతిని కూల్చాలని చూసి మూడు రాజధానులు అంటూ రాష్ట్రాన్ని నిలువునా ముంచిన త్రిపురాసురు డిని బ్యాలెట్ పోరులో వధించింది ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం. ఇప్పుడు రెండేళ్ల తర్వాత 'మావిగన్' అంటూ కొత్త పాట అందుకొన్న జగన్ ఇప్పుడు అమరావతి రైతుల పరిరక్షణ కమిటీ పేరిట రాజధాని రైతుల మధ్య చిచ్చుపెట్టేందుకు కుట్రలు మొదలు పెట్టారు. అమరావతికి ప్రత్యామ్నాయంగా మచిలీ పట్నం, విజయవాడ, గుంటూరు నగరాలను కలుపుతూ 'మావిగన్' ఏర్పాటు చేయాలని ఉచిత సలహా ఇచ్చిన జగన్ అకస్మాత్తుగా తన పార్టీ నేతలను అమరావతిపై దండయాత్రకు పంపారు. అమరావతి వల్ల రాష్ట్రానికి ప్రయోజనం లేదని... 2029లో అధికారంలోకి వచ్చిన వెంటనే మావిగన్‌ను జగన్ రాజధానిగా ప్రకటిస్తారని చెప్పిన ఆ పార్టీ నాయకులు ఇప్పుడు ఏకంగా 'అమరావతి పరిరక్షణ' పేరుతో అమరావతికి వెళ్లడంతో రైతుల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురైంది.

**అమరావతిపై చేసిన పాపాలు జగన్ జీవితం నుంచి ఈ జన్మకు చెరపలేం!**

అమరావతిని నాశనం చేసిన జగన్మాయగాళ్లకు అమరావతి పరిరక్షణ గురించి మాట్లాడే అర్హత ఉన్నదా అంటున్నారు రైతులు? అమరావతి విషయంలో జగన్ రెడ్డి చేసిన తప్పులు, మాహా పాపాలు ప్రపంచం ముందు వెయ్యి వాట్ల బల్బు వెలుగులో కనిపిస్తున్నాయి. అమరావతిపై చేసిన పాపాలు జగన్ జీవితం నుంచి ఈ జన్మకు చెరి పేయలేనివే అని చెప్పాలి. సీఆర్డీఏను రద్దు చేస్తూ అసెంబ్లీలో బిల్లు పెట్టింది ఎవరు? రాజధాని నిర్మాణాన్ని నిలిపివేసింది ఎవరు? రైతులను కోర్టుల చుట్టూ తిరిగేలా చేసింది ఎవరు? అమరావతిని శ్మశానంతో, ఎడారితో, వేశ్యల రాజధానితో పోల్చి అవమానించింది ఎవరు? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా సీఆర్డీఏ పరిరక్షణ పేరుతో అమరావతిపై ప్రేమను ఒలకబోయడం నిజంగా రైతుల కోసమా ? లేక రాజకీయ మనుగడ కోసం కొత్త నాటకమా? అని రైతులు ప్రశ్నిస్తున్నారు. అమరావతిలో బిల్డింగులు అన్నీ గ్రాఫిక్స్ అని, అది ఒక ఎడారి, శ్మశానం అని, ముంపు ప్రాంతమని, ఇన్‌సైడ్ ట్రేడింగ్ అని నానా విధాలా తూలనాడి అమరావతి రెక్కలు విరిచారు. సొంత మీడియాలో అమరావతిని వేశ్యల రాజధానిగా వర్ణించారు. అమరావతి నిర్మాణానికి రుణం ఇచ్చేందుకు ముందుకొచ్చిన సంస్థలకు అడ్డుపడ్డారు. రాజధాని నిర్మాణంలో పాలుపంచుకోవ ద్దంటూ సింగపూర్ ప్రతినిధులకు లేఖలు పంపారు. సింగపూర్ ప్రభుత్వాన్నే బెదిరించి అమరావతి ప్రాజెక్టు నుంచి తరిమేసి రివర్స్ టెండరింగ్ పేరుతో అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రం పరువు తీశారు. క్యాబినెట్ సమావేశాలకు తప్ప సచివాలయం ముఖం చూడ్డానికి, అమరావతి పేరు పలకడానికి కూడా ఇష్టపడలేదు. రాజధాని రైతులను పగవాళ్లుగా భావించి వారిని అన్ని రకాలుగానూ హింసించారు. అమరావతి ఉద్యమంలో మహిళా రైతులను గొడ్లను బాదినట్టు బాది రాయలేని విధంగా దుర్భాషలాడారు. ఇప్పుడు అదే అమరావతి రైతులపై కపట ప్రేమను ప్రదర్శిస్తున్నారు. అమరావతిలో రోడ్లను సైతం తవ్వించారు, రాజధానికి భూములిచ్చిన రైతులను పెయిడ్ ఆర్టిస్టులుగా, పెయిడ్ ఉద్యమంగా చిత్రించారు. 1,631 రోజులు రాజధానిగా అమరావతినే కొనసాగించాలని రైతులు, మహిళలు రాత్రి, పగలు ఆందోళన చేసినా రాజధానికి భూములిచ్చిన రైతులు గుండెలు ఆగినా, ఆత్మహత్యలు చేసుకుంటున్నా పట్టించుకోకుండా ఎవరు అడ్డొస్తారో చూస్తాం, ఎట్టి పరిస్థితుల్లోనూ రాజధానిని విశాఖకు తరలించి తీరతామని అప్పటి వైసీపీ మంత్రులు, నాయకులు సవాళ్లు విసిరారు. రైతుల పాదయాత్రను అడ్డుకున్నారు. పాదయాత్రలో రైతులు రోడ్లపై భోజనం చెయ్యడాన్ని కూడా అడ్డుకున్నారు. తర్వాత సీఆర్డీఏను రద్దు చేసి నిరంకుశంగా మందబలంతో వికేంద్రీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించుకొన్నారు. ఇటువంటి మహా పాపులు అమరావతి పరిరక్షణ పన్నాగంతో రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్నారు. రైతులపై పెట్టిన కేసులను, వేధింపులను రాజధాని నిర్మాణాన్ని నిలిపివేసిన విధానాలను, పెట్టుబడిదారుల్లో కలిగించిన అనిశ్చితిని ప్రజలు ఇంకా మర్చిపోలేదు.

**అమరావతా లేక మావిగనా జగన్ సమాధానం చెప్పాలి!**

అసెంబ్లీ సాక్షిగా సీఆర్డీఏ చట్టాన్ని రద్దు చేసినవారు అదే సీఆర్డీఏను కాపాడతామని బయల్దేరడం హాస్యాస్పదం. అమరావతిని విధ్వంసం చేసిన వారు, అక్కడ అభివృద్ధిని అడ్డుకున్న వారు ఇప్పుడు పరిరక్షకులుగా అవతారం ఎత్తడం అంటే దొంగే దొంగ అని అరిచినట్టు వుంది. నైతికత లేని రాజకీయంతో ప్రజల మనోభావాలతో ఆడుకోవడంలో వైసీపీ నాయకులు సిద్ధహస్తులని మరోసారి నిరూపితమైంది. అమరావతిపై ప్రేమ అనేది చిత్తశు ద్ధిలో కనిపించాలి. కానీ రాజకీయ అస్త్రంగా వాడుకోవడానికి కాదు. అమరావతిని ఎడారిగా మార్చాలని చూసిన ప్రాంతాన్ని, ఇప్పుడు కాపాడతామని చెప్పడం కంటే పెద్ద రాజకీయ మోసం మరొకటి ఉండదు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. ఎవరు అమరావతి నిర్మాణం మొదలుపెట్టారో, ఎవరు విధ్వంసం చేశారో, అమరావతిపై ఎవరు ఇప్పుడు కపట నాటకాలు ఆడుతున్నారో ప్రజలకు బాగా తెలుసు. చరిత్ర పుటల్లో చెరగని ముద్ర వేయాలంటే విధ్వంసకర రాజకీయాలు మానుకుని, నిర్మాణాత్మక వైఖరి అవలంబించడం ఉత్తమం. ప్రజల ఆశీస్సులతో నిర్మితమవుతున్న అమరావతిపై, ఇటువంటి 'మహా పాపుల' కపట ప్రేమను ప్రజలు ఎప్పటికీ నమ్మరు. ఇంకా జగన్ రెడ్డి అమరావతిని ఎడారిగా మార్చాలని కంకణం కట్టుకుని, 'మావిగన్' అనే పేరుతో ఏదో గొప్ప ఘన కార్యం చేస్తున్నట్లు బిల్డప్ ఇస్తున్నారు. ఆ పేరు ఆ వెనుక ఉన్నది అమరావతిని నిర్వీర్యం చేసే విషపు ఎజెండానే, గత ఐదేళ్లు అమరావతిపై ఎందుకు కక్ష కట్టారో, అసలు అమరావతిపై జగన్ రెడ్డి వైఖరి ఏమిటో అమరావతా లేక మావిగన్ నా ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలి. అప్పుడే అమరావతిలో పర్యటించే హక్కు వుంటుంది. ఏది ఏమైనా రైతుల పట్ల వారికి ఉన్నది ప్రేమ కాదు... ఆ ప్రాంతంపై వారికి ఉన్న రాజకీయ పగ. అమరావతిని సర్వనాశనం చేసిన వారు, ఇప్పుడు 'పరిరక్షణ కమిటీ' ముసుగు వేసుకొస్తుంటే ప్రజలు నవ్వుకుంటున్నారు. అమరావతి పాపులు రాజధాని వీధుల్లో తిరుగుతుంటే, ఆ ప్రాంతం అపవిత్రం అవుతుందని రైతులు భావించే అమరావతి ప్రాంతంలోకి రాకుండా తిరగబడ్డారు. రాజకీయాల్లో కపట నాటకాలతో గెలవాలని చూడటం రాజకీయ శవాలకే చెల్లుతుంది. అమరావతి శ్మశానం, ఎడారి, వేశ్యల రాజధాని అన్న వారికి, దాని పరిరక్షణ గురించి మాట్లాడే హక్కు లేదు. అమరావతిని విధ్వంసం చేసిన మీ పాపాలు ఈ పరిరక్షణ నాటకాలతో ప్రాయశ్చిత్తం కావు. చరిత్ర మిమ్మల్ని విధ్వంసకులుగానే గుర్తుంచుకుంటుంది తప్ప, పరిరక్షకులుగా కాదు. ఇకనైనా డ్రామాలు, వీధి నాటకాలు ఆపండి.... పవిత్రమైన అమరావతిని ప్రశాంతంగా ఉండనివ్వండి.

నీరుకొండ ప్రసాద్

ప్రజల కష్టాలు తీర్చే పవర్ హౌస్‌లా

# పంచాయతీరాజ్ వ్యవస్థ మారాలి

- గత ప్రభుత్వం వల్లే పంచాయతీలు దెబ్బతిన్నాయి
- గత రెండేళ్లలో వాటి ఖాతాల్లోకి రూ.4,200 కోట్లు బదిలీ చేశాం
- వ్యవస్థలు బలంగా నడవాలంటే ఉద్యోగుల పాత్రే కీలకం
- వెంకటకృష్ణ వంటి అధికారుల వల్ల వ్యవస్థలపై నమ్మకం పెరుగుతుంది
- ప్రభుత్వ అదనపు కార్యదర్శి పదవీ విరమణ సభలో పవన్‌కళ్యాణ్

అమరావతి(చైతన్యరథం): పంచాయతీరాజ్ వ్యవస్థ కేవలం పిటీషన్లు తీసుకొని వాటిని పైకి నెట్టేసే వ్యవస్థలా కాకుండా... ప్రజల కష్టాలు తీర్చే పవర్‌హౌస్‌లా మారాలని ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ హయాంలో సరైన ప్రణాళికలు, విజన్ లేకపోవడం వల్లే గ్రామ పంచాయతీలు తమ పూర్తి సామర్థ్యాన్ని కోల్పోయి నిర్వీర్యమయ్యాయని తెలిపారు. స్థానిక సంస్థల నిధులను దారి మళ్లించడం, గ్రామసభలను నిర్లక్ష్యం చేయడం వల్ల గ్రామీణ స్వపరిపాలన వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ లోపాలను సరిదిద్ది ప్రస్తుత కూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీలను మళ్లీ పూర్వవైభవానికి తీసుకురావడానికి గట్టి పట్టుదలతో పని చేస్తుందని స్పష్టం చేశారు. గడిచిన రెండేళ్ల కాలంలో రూ.4200 కోట్ల నిధులను నేరుగా గ్రామ పంచాయతీల ఖాతాలకు బదిలీ చేశామని తెలిపారు. మంగళవారం రాత్రి ప్రభుత్వ అదనపు కార్యదర్శి, తన ఓఎస్‌డీ కతారి వెంకటకృష్ణ పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాలనాపరంగా నాకు పెద్దగా అనుభవం లేకపోయినా 2 లక్షల మంది ఉద్యోగులతో కూడిన పంచాయతీరాజ్ వ్యవస్థను ఇంత విజయవంతంగా నిర్వహించడానికి వెంకటకృష్ణ గారే కారణం. ఆయన దగ్గర ఒక విద్యార్థిలా మారి ఎన్నో పాఠాలు నేర్చుకున్నాను. 36 ఏళ్ల సుదీర్ఘ సర్వీసులో ఆయనపై చిన్నపాటి మరక కూడా లేదు. పంచాయతీరాజ్ వ్యవస్థలో ఆయన ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారు. అలాంటి వ్యక్తి రిటైర్ అయిపోతున్నారని తెలియగానే భుజం కొట్టేసినట్లు అనిపించింది. అందుకే ఆయన సేవలు మరో మూడేళ్లు కొనసాగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.



**ఇటువంటి అధికారుల వల్లే వ్యవస్థలపై నమ్మకం పెరుగుతుంది**

ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే ఎన్నో ఉన్నతమైన ప్రభుత్వ పథకాల రూపకల్పనలో ఆయన ముద్ర స్పష్టంగా కనిపిస్తుంది. కేవలం పథకాలను రూపొందించడమే కాదు.. ప్రభుత్వ వ్యవస్థల నియంత్రణ, ప్రగతిశీల అభివృద్ధి, అత్యుత్తమ పరిపాలనా విధానాల అమలులో ఆయన చూపిన చొరవ అసాధారణమైనది. ప్రభుత్వ రంగంలో ఆయనకున్న అపార అనుభవం, సంక్లిష్ట సమయాల్లో ఆయన తీసుకున్న కీలక నిర్ణయాలు, చూపిన మేధస్సు నేటికీ, రేపటికీ, ఎప్పటికీ ఎంతో మంది అధికారులకు, ఉద్యోగులకు ఒక దిక్సూచిలా, మార్గదర్శకంగా నిలుస్తాయి. పాలసీ మేకింగ్ నుంచి అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ వరకు.. హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ నుంచి బడ్జెట్ అండ్ ఫైనాన్షియల్ ప్లానింగ్ వరకు..యాంటీ కరప్షన్ స్ట్రాటజీస్ నుంచి లీగల్ అఫైర్స్ వరకు ప్రభుత్వ యంత్రాంగంలోని ప్రతి విభాగంలోనూ ఆయన ముద్ర కనిపిస్తుంది. ఇటువంటి అధికారుల వల్లే ప్రభుత్వ వ్యవస్థలపై ప్రజల్లో నమ్మకం రెట్టింపు అవ్వడంతో పాటు, వ్యవస్థలు బలోపేతం అవుతాయని ప్రశంసించారు.

**ఉద్యోగుల మనోధైర్యం దెబ్బతిననివ్వం**

ప్రజలకు సేవలు సక్రమంగా అందాలన్నా, వ్యవస్థలు బలంగా నడవాలన్నా అందులో పనిచేసే ఉద్యోగుల పాత్ర కీలకం. మీ స్థాయిలో తెగని సమస్య ఉంటే నా దృష్టికి తీసుకురండి... దానికి మనందరం కలిసి దారి వెతుకుదాం. మీరు ప్రజల కోసం ఒక అడుగు ముందుకేసి కమిట్‌మెంట్‌తో నిలబడితే... మీ కోసం నేను వంద అడుగులు వేయడానికి సిద్ధంగా ఉన్నాను. గాలివీడులో ఎంపీడీవోపై దాడి జరిగితే నేనే స్వయంగా వెళ్లి ఆయనకు భరోసా కల్పించాను. శ్రీశైలం సమీపంలోని శిఖరం చెక్‌పోస్ట్ దగ్గర అటవీశాఖ ఉద్యోగులపై దాడి చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేశాం. బాధితులను కలిసి భరోసా కల్పించాం. విధి నిర్వహణలో భాగంగా ఉద్యోగులు ఎదుర్కొనే కేసులు త్వరగా తేలకపోవడం వల్ల అర్హులైన వారు తమకు రావలసిన పదోన్నతులను కోల్పోతున్నారు. జీవితాంతం సేవ చేసిన ఉద్యోగులకు విశ్రాంత కాలంలో అందాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుదీర్ఘ కాలంపాటు విచారణలను సాగదీయడం వల్ల ఉద్యోగులు తీవ్ర మానసిక క్షోభకు గురై వారి మనోధైర్యం దెబ్బతింటుంది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, గ్రామీణ నీటి సరఫరా శాఖల పరిధిలోని కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాం. విచారణ ప్రక్రియలను వేగంగా ముగించి నిర్దోషులుగా తేలిన ఉద్యోగులకు తక్షణమే లబ్ధి చేకూర్చేలా చూశాం. గతంలో ప్రమోషన్ కావాలంటే పైరవీలు చేయాలి. బదిలీ కావాలంటే సిఫార్సులు పెట్టాలి. కానీ ఇప్పుడు ఆ పాత సిస్టమ్‌కు ముగింపు పలికామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అండను, స్ఫూర్తిని పూర్తిగా అర్థం చేసుకుని ఒక టీమ్‌గా పనిచేయాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో గ్రేజింగ్ ల్యాండ్స్, కమ్యూనిటీ ల్యాండ్స్, కుంటలు, ఇతర ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురయ్యాయి. అధికారులు పూర్తి బాధ్యత తీసుకుని ఈ భూములను కాపాడాలని సూచించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు బాధ్యత తీసుకుని స్థానిక సమస్యలను గ్రామ, మండల స్థాయిలోనే పరిష్కరించాలని పిలుపునిచ్చారు.

ఐదేళ్లలో సీమకు ఏం చేశారో

# చెప్పే ధైర్యం జగన్‌రెడ్డికి ఉందా?

- కడప స్టీల్ ప్లాంట్‌కు రెండు సార్లు శంకుస్థాపన చేసిన ఘనుడు కనీసం ప్రహారీ గోడైనా నిర్మించారా?
- ప్రారంభోత్సవానికి, శంకుస్థాపనకు మధ్య తేడాను ఆయన తెలుసుకోవాలి
- కడప స్టీల్ ప్లాంట్‌ను రాయలసీమకు అంకితం చేసిన ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు, ఎంపీ బైరెడ్డి శబరి

మంగళగిరి(చైతన్యరథం): రాయలసీమ బిడ్డను అని గొప్పగా చెప్పుకునే జగన్‌రెడ్డి ఐదేళ్లలో సీమ అభివృద్ధికి ఏం చేశారో ధైర్యంగా చెప్పాలని తెలుగుదేశం పార్టీ ఎంపీ, పొలిట్‌బ్యూరో సభ్యులు బైరెడ్డి శబరి సవాల్ చేశారు. రాయలసీమ ప్రజల చిరకాల కల, ఆత్మగౌరవమైన స్టీల్ ప్లాంట్‌కు రెండు సార్లు శంకుస్థాపన చేసిన జగన్.. కనీసం కాంపౌండ్ వాల్ నిర్మాణమైన చేపట్టారా అని ప్రశ్నించారు. ప్రారంభోత్సవానికి, శంకుస్థాపనకు మధ్య తేడాను జగన్మోహన్ రెడ్డి తెలుసుకోవాలని ఎద్దేవా చేశారు. ఈ మేరకు ఓ వీడియో సందేశాన్ని ఆమె విడుదల చేశారు. "రాష్ట్రంలో ఏ అభివృద్ధి పని జరిగినా జగన్‌రెడ్డి తన ఖాతాలో వేసుకుంటూ ఆనంద పడుతున్నారు. గూగుల్ గొప్ప నాదే, భోగాపురం నవభోగాలు నావే, వెలిగొండ వెలుగులు నావే అని చెప్పుకుంటూ జగన్ రాజకీయ ఉనికి కోసం ఆరాటపడుతున్నారు. తెలుగుదేశం పార్టీ అంటే కేవలం మాటలతో కాదు, చేతల్లో చూపే పార్టీ. రాయలసీమలో ఉన్న ప్రజలు రాయల్‌గా బ్రతుకేలాగా, రత్నాల సీమగా మార్చే లాగా ఈరోజు రాయలసీమను ఒక హార్టికల్చర్ హబ్‌గా, ఎలక్ట్రానిక్ హబ్‌గా, అలానే పరిశ్రమల హబ్‌గా కూటమి ప్రభుత్వం తీర్చిదిద్దుతుంది. కడప స్టీల్ ప్లాంట్ అనేది కేవలం ఒక పరిశ్రమ కాదు. ఇది రాయలసీమ ప్రజల యొక్క ఆత్మగౌరవం. కడప స్టీల్ ప్లాంట్‌ను కూటమి ప్రభుత్వం రూ.16,500 కోట్లతో రెండు విడతల్లో అభివృద్ధి చేస్తోందని తెలిపారు.

**కడప స్టీల్ ప్లాంట్‌కు 2018లోనే శంకుస్థాపన చేశాం**

"కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి మొట్టమొదటిసారిగా 27 డిసెంబర్ 2018న నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. ఆ తరువాత వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత కడప స్టీల్ ప్లాంట్ ను కనీసం పట్టించుకోలేదు. రాయలసీమ బిడ్డ అనే చెప్పుకునే జగన్.. సొంత జిల్లాలోని స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి చేసింది శూన్యం. 2019లో ఒకసారి టెంకాయ కొట్టి, మళ్లీ ఎన్నికలకు మరో రెండు నెలల ముందు శంకుస్థాపన చేసిన జగన్ కనీసం అక్కడ ఒక్క ఇటుక కూడా పేర్చలేదు. ఈనాడు కూటమి ప్రభుత్వం స్టీల్ ప్లాంట్‌కు నిధులు సమకూర్చి అభివృద్ధి చేస్తుంటే.. 'రాయలసీమ స్టీల్ ప్లాంట్ మేమే తీసుకొచ్చాము' అని చెప్పుకోవడం సిగ్గు చేటు. రాయలసీమ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా స్టీల్ ప్లాంట్ అభివృద్ధి పనులను జూలై 2న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రారంభిస్తారు. కడప స్టీల్ ప్లాంట్‌ను రాయలసీమకు అంకితం చేసిన ఏకైక నాయకుడు నారా చంద్రబాబు ఒక్కరే. చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్, నారా లోకేష్ పట్టుదలతో రాయలసీమలో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. విండ్, సోలార్, హార్టికల్చర్ హబ్‌గా నేడు అభివృద్ధి చెందుతుంది. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతూనే మొదటి రోజు నుంచే ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరుగుతూనే ఉన్నాయి. ఇప్పటి వరకు దాదాపు 800 కంపెనీలు మన రాష్ట్రానికి వచ్చాయి. దేశంలోనే 25 శాతం పెట్టుబడులు మన రాష్ట్రంలో ఉన్నాయంటే మన ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి, లోకేష్ అన్న పట్టుదల అని గర్వంగా చెప్పుకోగలుగుతున్నామని శబరి వివరించారు.





వైసీపీ ప్రభుత్వ హయాంలో

# శ్రీశైల ఆలయంలో నిధుల దుర్వినియోగం

**వెలుగులోకి కీలక అంశాలు: విజిలెన్స్ అధికారుల చర్యలు**

నంద్యాల(చైతన్యరథం): వైసీపీ హయాంలో నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలం దేవస్థానంలో చేపట్టిన అభివృద్ధి పనులపై విజిలెన్స్ విచారణలో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. భక్తుల సౌకర్యాలు, అభివృద్ధి కార్యక్రమాల పేరుతో చేపట్టిన కొన్ని ఇంజినీరింగ్ పనుల్లో నిబంధనల ఉల్లంఘనలు, ఆర్థిక అక్రమాలు జరిగినట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం శ్రీశైలం ఆలయంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులపై విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ఈ విచారణలో ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించిన పలు పనుల్లో అవకతవకలు చోటు చేసుకున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్ స్పందించారు. శ్రీశైలం దేవస్థానంలో జరిగిన ఇంజినీరింగ్ పనులకు సంబంధించి బాధ్యులైన ఇంజినీర్లు, అప్పటి ఎగ్జిక్యూటివ్ అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. విజిలెన్స్ అధికారులు నిర్వహించిన పరిశీలనలో పనుల అమలు, అంచనాలు, చెల్లింపుల ప్రక్రియల్లో భారీ స్థాయిలో అక్రమాలు జరిగినట్లు గుర్తించారు. దీనిపై పూర్తి నివేదిక ఆధారంగా సంబంధిత అధికారులపై చర్యలు చేపట్టనున్నట్లు కమిషనర్ రామచంద్రమోహన్ తెలిపారు. అదేవిధంగా పనుల అమల్లో చోటు చేసుకున్న లోపాల కారణంగా సంబంధిత కాంట్రాక్టర్ల నుంచి రూ.8.5 లక్షలు వసూలు చేయాలని కమిషనర్ రామచంద్రమోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ నిధుల వినియోగంలో బాధ్యతా రాహిత్యం, నిబంధనల ఉల్లంఘనలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. విజిలెన్స్ నివేదిక ఆధారం గా మరిన్ని చర్యలు తీసుకునే అవకాశముందని అధికారులు పేర్కొన్నారు.

# ముంబైలో పవన్‌కళ్యాణ్‌కు వైద్యపరీక్షలు

**భుజం కండరాల్లో తీవ్రగాయం- తక్షణం శస్త్రచికిత్స అవసరమన్న వైద్యులు**


మహారాష్ట్ర(చైతన్యరథం): రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కి ముంబైలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రిలో వైద్యపరీక్షలు పూర్తయ్యాయి. రెండు భుజాలను నిశితంగా పరీక్షించిన వైద్యులు రొటేటర్ కఫ్‌తో పాటు భుజానికి సంబంధించిన రెండు కండరాల్లో గాయం తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు నిర్ధారించారు. తక్షణం శస్త్రచికిత్స అవసరమని సూచించారు. అయితే ముందుగా నిర్ణయించిన పాలనాపరమైన, అధికారిక కార్యక్రమాలు పూర్తి చేయాలని, ఆ తర్వాతే శస్త్ర చికిత్స చేయించుకోవాలని పవన్ నిర్ణయం తీసుకున్నారు. గత కొంతకాలంగా భుజానికి సంబంధించిన రొటేటర్ కఫ్ గాయం, రెండు భుజాలకి చెందిన కండరాలు పూర్తిగా చిట్లడంతో పవన్ ఇబ్బందిపడుతున్నారు.




# నమ్మకానికి ప్రతిరూపం

# రెండేళ్ల ప్రజా పాలన

**సంక్షేమం అంటే కేవలం డబ్బులు పంచడం కాదు... ఒక కుటుంబం భవిష్యత్తును మార్చడం. ఒక తల్లి కళ్లలో ఆనందం చూడటం, ఒక రైతు ముఖంలో ధైర్యం నింపడం, ఒక విద్యార్థి కలలకు రెక్కలు ఇవ్వడం, ఒక పేద కుటుంబానికి ఆత్మవిశ్వాసం కల్పించడం. అదే నిజమైన సుపరిపాలన అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నమ్ముతారు. ఆ నమ్మకానికే ప్రతిరూపంగా గత రెండేళ్లుగా ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. ప్రజల ఆశలు, ఆకాంక్షలు, అవసరాలను అర్థం చేసుకుని రూపొందించిన సంక్షేమ పథకాలు నేడు లక్షలాది కుటుంబాలకు అండగా నిలుస్తున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవం, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహకారం, ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో ప్రజా సంక్షేమం ఒక కొత్త దిశలో ముందుకు సాగుతోంది.**






గతంలో హామీలు ఎన్నికల వరకే పరిమిత మయ్యేవి. కానీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడాన్నే తొలి ప్రాధాన్యతగా తీసుకుంది. ప్రజల అభిప్రాయాలతో రూపొందించిన సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ నమ్మకానికి కొత్త అర్థం చెప్తోంది.

### తల్లికి వందనం... ప్రతి బిడ్డ చదువు బాధ్యత

ఏ తల్లికైనా తన పిల్లల భవిష్యత్తే ముఖ్యం. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా వారందరికీ మంచి విద్య అందాలనే లక్ష్యంతో ప్రారంభించిన "తల్లికి వందనం" పథకం లక్షలాది కుటుంబాలకు భరోసా ఇచ్చింది. రాష్ట్రంలోని 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10,090 కోట్ల ఆర్థిక సహాయం అందించడం ద్వారా పేద కుటుంబాల్లో చదువు ఆగిపోకుండా ప్రభుత్వం అండగా నిలిచింది. విద్యే పేదరికాన్ని జయించే ఆయుధం అనే చంద్రబాబు ఆలోచనకు ఇది నిదర్శనం.

### మహిళల సాధికారతే కుటుంబ అభివృద్ధికి మార్గం

ఒక మహిళ ఆర్థికంగా ఎదిగితే ఆ కుటుంబం మొత్తం ఎదుగుతుంది. అందుకే మహిళలకు స్వేచ్ఛ, భద్రత, ఆర్థిక స్వావలంబన కల్పించే దిశగా "స్త్రీ శక్తి" పథకాన్ని అమలు చేస్తున్నారు. ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా ఇప్పటివరకు 71 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు నమోదయ్యాయి. ఉద్యోగం, విద్య, ఉపాధి కోసం బయటకు వెళ్లే మహిళలకు ఇది ఒక గొప్ప ఆర్థిక అండగా మారింది. అదే విధంగా దివ్యాంగుల కోసం "దివ్యాంగ శక్తి" పథకం ద్వారా 31లక్షల ఉచిత ప్రయాణాలు అందించడం ద్వారా ప్రభుత్వం ప్రతి వర్గాన్నీ సమానంగా చూస్తోందనే సందేశాన్ని ఇచ్చింది.

### పేద కుటుంబాలకు వంటింటి భారం తగ్గించిన దీపం-2

పేద కుటుంబాల్లో వంట గ్యాస్ ఖర్చు ఒక పెద్ద భారంగా మారకుండా "దీపం-2" పథకం ద్వారా ప్రతీఏటా మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నారు. ఇప్పటివరకు 4.26 కోట్ల సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఇది కేవలం ఒక సిలిండర్ కాదు... లక్షలాది మహిళల జీవితాల్లో కొంత ఉపశమనం.

### అన్న క్యాంటీన్లు... ఆకలికి అండగా

పేదలు, చిరుద్యోగులు, కార్మికులు తక్కువ ఖర్చుతో గౌరవంగా భోజనం చేయాలనే ఆలోచనతో తిరిగి ప్రారంభించిన అన్న క్యాంటీన్లు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయి.

రాష్ట్రవ్యాప్తంగా 269 అన్న క్యాంటీన్ల ద్వారా ఇప్పటివరకు 9.71 కోట్ల భోజనాలు అందించారు. ఆకలి తీర్చడం కూడా ఒక సామాజిక బాధ్యత అనే భావనతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

### రైతే రాజు అనే నమ్మకంతో 'అన్నదాతకు భరోసా'

వ్యవసాయం బలపడితేనే రాష్ట్రం బలపడుతుందని నమ్మే చంద్రబాబు ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంది. 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా 46 లక్షల మంది రైతులకు రూ.8,985 కోట్ల ఆర్థిక సహాయం అందించారు. రికార్డు స్థాయిలో ధాన్యం సేకరణ చేసి, కొనుగోలు డబ్బులను వేగంగా రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. పంట నష్టాల సమయంలో మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా రూ.1,100 కోట్ల సాయం అందించడం ద్వారా రైతుల పట్ల ప్రభుత్వం తన బాధ్యతను చాటుకుంది.

### పేదల ఆత్మ గౌరవానికి ఎన్టీఆర్ భరోసా

వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు ఎవరి మీదా ఆధారపడకుండా గౌరవంగా జీవించాలనే లక్ష్యంతో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు సామాజిక భద్రతా పింఛన్ల కింద రూ.65వేల కోట్లకు పైగా పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా పేదల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందించడం ప్రజలకు మరింత దగ్గరైన పాలనకు నిదర్శనం.

### యువత భవిష్యత్తుకు ఉద్యోగాల దిశ

యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ మెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉపాధ్యాయ పోస్టులు, 5,757 పోలీస్ కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేశారు. అంతేకాదు జాబ్ క్యాలెండర్ ద్వారా వేలాది ప్రభుత్వ ఉద్యోగాలకు అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

### విద్యా రంగంలో మార్పునకు మంత్రి లోకేష్ కృషి

పేద విద్యార్థులు కూడా ప్రపంచ స్థాయి విద్య అందుకోవాలనే లక్ష్యంతో మంత్రి నారా లోకేష్ విద్యా రంగంలో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దే ప్రయత్నాలు జరుగుతున్నాయి. విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం, వర్క్‌బుక్స్, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తూ ప్రభుత్వ విద్యపై నమ్మకం పెంచుతున్నారు. ఇటీవల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సాధించిన అద్భుత ఫలితాలు ఈ మార్పునకు నిదర్శనం.

### పేదరిక నిర్మూలన దిశగా పి-4

పేద కుటుంబాలను కేవలం సహాయం పొందేవారిగా కాకుండా అభివృద్ధి చెందే కుటుంబాలుగా మార్చాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పి-4 కార్యక్రమాన్ని తీసుకొచ్చారు. రెండు లక్షల బంగారు కుటుంబాలకు మార్గదర్శకులను అనుసంధానం చేయడం ద్వారా పేదరిక నిర్మూలనకు కొత్త విధానాన్ని తీసుకొచ్చారు.

### ప్రతి వర్గానికీ అండగా ప్రభుత్వం

బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు, కార్మికులు, మత్స్యకారులు, ఆటో డ్రైవర్లు... ఇలా అందరికీ ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. మత్స్యకారులకు ఆర్థిక సాయం, ఆటో డ్రైవర్లకు 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం, బీసీలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు, మైనార్టీ సంక్షేమానికి భారీ కేటాయింపులు... ఇలా అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది.

### ఆరోగ్యవంతమైన సమాజమే అభివృద్ధికి పునాది

"హెల్తీ సొసైటీనే హ్యాపీ అండ్ వెల్తీ సొసైటీ" అని నమ్మే చంద్రబాబు ప్రభుత్వం ఆరోగ్య రంగంలో కూడా కీలక మార్పులు చేస్తోంది. డిజిటల్ హెల్త్ కేర్, యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించే దిశగా అడుగులు వేస్తోంది.

రెండేళ్లలో కూటమి ప్రభుత్వం చూపించిన మార్పు ఒక విషయం స్పష్టంగా చెబుతోంది. సంక్షేమం అంటే కేవలం పథకాలు కాదు. ప్రజల జీవితాల్లో వెలుగు నింపే బాధ్యత. గతంలో పేదల పేరు చెప్పి రాజకీయాలు జరిగితే ఇప్పుడు పేదల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే విధంగా పాలన సాగుతోంది. చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేష్ నాయకత్వంలో... ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం "ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం" అనే భావనకు నిజమైన అర్థం చూపిస్తోంది.

**దుత్తలూరు శశికుమార్**
తెలుగుదేశం సైనికుడు



# పరిశ్రమల 'హీరో' రాయలసీమ

## తయారీ రంగానికి కేరాఫ్ అడ్రస్

## చంద్రబాబు 'స్పీడ్'తో మారుతున్న ముఖ చిత్రం

## గ్రీన్ ఎనర్జీ, రక్షణ రంగాల గ్లోబల్ హబ్‌గా అవతరణ

ఒకప్పుడు రాయలసీమ అంటే గుర్తుకొచ్చేవి కరువు... వలసలు... ఫ్యాక్షన్ రాజకీయాలు... ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లే యువత... సాగునీటి కొరతతో కష్టాల్లో ఉన్న రైతులు. దేశంలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతంగా ముద్రపడిన రాయలసీమ భవిష్యత్తుపై ఎన్నో సందేహాలు ఉండేవి. కానీ నేడు అదే రాయలసీమ దేశ పారిశ్రామిక పటంలో అత్యంత వేగంగా ఎదుగుతున్న ప్రాంతంగా నిలుస్తోంది. ఒకప్పుడు ఉపాధి కోసం బెంగళూరు, హైదరాబాద్, చెన్నైలకు వెళ్లిన యువత... ఇప్పుడు స్వస్థలంలోనే ఉద్యోగాలు పొందే పరిస్థితి క్రమంగా ఏర్పడుతోంది. ఈ మార్పు యాదృచ్ఛికంగా రాలేదు. పారిశ్రామికాభివృద్ధిని రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ప్రధాన చోదకశక్తిగా భావించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రూపొందించిన దీర్ఘకాలిక వ్యూహం, వేగవంతమైన నిర్ణయాలు, పరిశ్రమలకు అనుకూల విధానాలు, ప్రపంచ స్థాయి పెట్టుబడిదారులతో నిరంతర చర్చలు, రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) ద్వారా వేగంగా అనుమతులు ఇవ్వడం... ఇటువంటి చర్యల ఫలితంగానే నేడు రాయలసీమ రతనాల సీమగా రూపాంతరం చెందుతోంది.




కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం 24 నెలల వ్యవధిలోనే రాయలసీమలో 239 పరిశ్రమల స్థాపనకు మార్గం సుగమమైంది. సుమారు రూ.5.53 లక్షల కోట్ల పెట్టుబడులు, 4.11 లక్షల ఉద్యోగాలు లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్రానికి వస్తున్న పరిశ్రమల్లో గణనీయమైన భాగం రాయలసీమ జిల్లాలకే రావడం ఈ ప్రాంతంపై ప్రభుత్వ ప్రత్యేక దృష్టికి నిదర్శనం. అనంతపురం, శ్రీసత్యసాయి, కర్నూలు, నంద్యాల, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలు ఇప్పుడు పెట్టుబడిదారుల తొలి ఎంపికగా మారుతున్నాయి. గ్రీన్ ఎనర్జీ, సెమీ కండక్టర్లు, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, ఏరోస్పేస్, రక్షణ, సిమెంట్, హోటల్స్, ఫుడ్ ప్రాసెసింగ్, లాజిస్టిక్స్, ఐటీ, తయారీ రంగాల్లో భారీ కంపెనీలు తమ ప్రాజెక్టులను ప్రకటిస్తున్నాయి.

### క్లీన్ ఎనర్జీ పాలసీతో 'గ్రీన్ ఎనర్జీ రాజధాని'గా మార్పు

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సరికొత్త క్లీన్ ఎనర్జీ పాలసీతో రాయలసీమ నేడు దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఎనర్జీ హబ్‌గా, పునరుత్పాదక ఇంధన రాజధానిగా అవతరిస్తోంది. ఇందులో భాగంగా ప్రపంచ స్థాయి సంస్థలైన టాటా పవర్, గ్రీన్‌కో సోలార్, అయానా రెన్యూవబుల్ పవర్, ఆంపిన్ ఎనర్జీ, ఆంప్లస్ ఎనర్జీ, జేఎస్‌డబ్ల్యూ నియో ఎనర్జీ, దేశ్‌రాజ్ సోలార్, రిన్యూ విక్రమ్ శక్తి, రిన్యూ వ్యోమన్ పవర్, అగస్త్య ఎనర్జీ ఇండస్ట్రీస్ వంటి ప్రముఖ కంపెనీలు సీమ జిల్లాల్లో వేల కోట్ల రూపాయల పెట్టుబడులతో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాయి. ఈ భారీ ఇంధన విప్లవంలో భాగంగా శ్రీసత్యసాయి జిల్లాలో రిలయన్స్ సంస్థ రూ.51వేల కోట్లతో సోలార్ పవర్, బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్‌ను, కడప జిల్లాలో అదానీ గ్రూప్ రూ.12వేల కోట్లతో హైడ్రో ఎనర్జీ ప్రాజెక్టును అభివృద్ధి చేయనుండగా, మేఘా ఇంజినీరింగ్ సంస్థ రూ.10,300 కోట్లతో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు చేపట్టబోతోంది. వీటితో పాటు అదానీ రెన్యూవబుల్ ఎనర్జీ రూ.8,010 కోట్లు, బొందాడ ఇంజినీరింగ్ రూ.9,000 కోట్లు, ఆస్త్రా గ్రీన్ ఎనర్జీస్ రూ.8,240 కోట్లు ప్రాజెక్టులతో పాటు కర్నూలు-నంద్యాల జిల్లాల్లో భారీ హైబ్రిడ్ విద్యుత్ ప్రాజెక్టులు రాబోతున్నాయి. ఇవి కేవలం విద్యుత్ ఉత్పత్తికే పరిమితం కాకుండా అనుబంధ పరిశ్రమలు, నిర్వహణ సేవలు, నిర్మాణ రంగం, రవాణా, స్థానిక వ్యాపారాలకు కూడా సరికొత్త ఆర్థిక అవకాశాలను సృష్టిస్తూ ప్రాంతీయ ప్రగతికి ఊతమిస్తున్నాయి.

### రక్షణ రంగంలో కొత్త అధ్యాయం

రాయలసీమ పారిశ్రామిక చరిత్రలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుల్లో ఒకటి శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ఏర్పాటు కానున్న డీఆర్డీవో AMCA యుద్ధ విమానాల తయారీ కేంద్రం. సుమారు రూ.15,800 కోట్ల పెట్టుబడితో ఐదో తరం యుద్ధ విమానాల తయారీ యూనిట్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. తద్వారా 7,500 ప్రత్యక్ష ఉద్యోగాలు లభించనున్నాయి. దీనికి తోడు వందలాది అనుబంధ రక్షణ పరిశ్రమలు ఏర్పడే అవకాశం ఉంది. ప్రభుత్వ అంచనాల ప్రకారం భవిష్యత్తులో డీఆర్డీవో పరిధిలోనే రూ.1.50 లక్షల కోట్లకు పైగా అదనపు పెట్టుబడులొచ్చే అవకాశముంది. దీంతో పుట్టపర్తి దేశ రక్షణ తయారీ కేంద్రాల్లో ఒకటిగా ఎదిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. వీటితో పాటు కల్యాణి స్ట్రాటజీ సిస్టమ్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, సాగర్ డిఫెన్స్, హెచ్ఎఫ్‌సీఎల్ వంటి సంస్థలు కూడా రక్షణ పరికరాల తయారీ రంగంలో ముందుకొచ్చాయి.



### ఓర్వకల్లు - సెమీ కండక్టర్ కేంద్రం

కర్నూలు జిల్లా ఓర్వకల్లు ఇప్పుడు హైటెక్ పరిశ్రమలకు చిరునామాగా మారుతోంది. ఇండిచిప్ సెమీ కండక్టర్స్, ప్యూర్ ఎనర్జీ, సెన్సోరమ్ ఫోటోనిక్స్, రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్, పీపుల్ టెక్, అపాక్ట్ సెమీ కండక్టర్ వంటి సంస్థలు తమ ప్రాజెక్టులను ప్రకటించాయి. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక నోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం సుమారు రూ.5వేల కోట్ల మౌలిక వసతులు కల్పిస్తోంది. ఇప్పటికే రూ.25వేల కోట్లకు పైగా పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు కుదిరాయి.

### ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్ రంగాలకు కొత్త ఊపు

తిరుపతి జిల్లాలోని శ్రీసిటీ పారిశ్రామిక మండలి దేశంలోనే ప్రముఖ ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రంగా ఎదుగుతోంది. ఎల్జీ ఎలక్ట్రానిక్స్, ఎల్జీ వెండార్స్, డైకిన్ ఎయిర్ కండీషనర్స్, ప్రొటీరియల్, హెచ్ఎఫ్‌సీఎల్, తిరుపతిలో రూ.2,508 కోట్ల పెట్టుబడితో 'రాయల్ ఎన్‌ఫీల్డ్' వంటి సంస్థలు తమ తయారీ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నాయి. అమెరికాకు చెందిన 'క్యారియర్ ఏసీ' సంస్థ రూ.1,000 కోట్ల పెట్టుబడితో సుమారు 3వేల మందికి ఉపాధి కల్పించే ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. ఆజాద్ మొబిలిటీ, ఏటీసీ టైర్స్, వింగ్‌టెక్ మొబైల్ కమ్యూనికేషన్స్ వంటి సంస్థలు కూడా తమ ప్లాంట్‌లను నిర్మిస్తున్నాయి. వీటితో పాటు బ్లూస్టార్, వింగ్‌టెక్, ఏటీసీ టైర్స్, ప్రొటీరియల్ వంటి అంతర్జాతీయ సంస్థలు తయారీ యూనిట్లను విస్తరిస్తున్నాయి.

### కియా తెచ్చిన విప్లవం

రాయలసీమ పారిశ్రామికాభివృద్ధి గురించి మాట్లాడేటప్పుడు కియా మోటార్స్‌ను ప్రత్యేకంగా ప్రస్తావించాల్సిందే. 2017లో అనంతపురం జిల్లాకు రూ.14వేల కోట్ల విలువైన కియా పరిశ్రమను తీసుకురావడం ద్వారా రాయలసీమ పారిశ్రామిక ముఖచిత్రమే మారిపోయింది. ప్రత్యక్షంగా, పరోక్షంగా 40వేల మందికి ఉద్యోగాలు లభించాయి. కియా చుట్టూ 50 కిలోమీటర్ల పరిధిలో అనేక అనుబంధ పరిశ్రమలు ఏర్పడ్డాయి. ఒకప్పుడు రూ.5లక్షలు కూడా పలకని భూములు నేడు రూ.50లక్షలకు పైగా విలువ పొందుతున్నాయి. కియా విజయంతోనే ప్రపంచ కంపెనీల దృష్టి రాయలసీమపై పడింది.

### భారీ బయోగ్యాస్ ప్రాజెక్టు

రాయలసీమ జిల్లాలతో పాటు ప్రకాశం జిల్లాను కలుపుకుని రిలయన్స్ సంస్థ సుమారు రూ.65వేల కోట్ల పెట్టుబడితో బయోగ్యాస్ ప్రాజెక్టును ప్రతిపాదించింది. దీనిద్వారా ఏకంగా 2.50లక్షల ఉద్యోగాలు లభించే అవకాశముంది. సత్యవేడు రిజర్వ్ ఇన్ఫ్రాసిటీ రూ.25వేల కోట్లతో, APNGEL హరిత్ అమృత్ రూ.22వేల కోట్లతో ప్రాంతీయ అభివృద్ధికి ఊతమిస్తున్నాయి.

### సీమ అభివృద్ధికి అడ్డంకిగా మారిన గొడ్డలి పార్టీ

కూటమి ప్రభుత్వం పారిశ్రామికంగా రాయలసీమను ప్రగతి పథంలో నడిపిస్తుంటే... 2019-24 మధ్య అధికారంలో ఉన్న గొడ్డలి పార్టీ ప్రభుత్వం ఫ్యాక్షన్ వాతావరణం, బెదిరింపు రాజకీయాలతో పారిశ్రామికవేత్తలను బెదిరించి రాష్ట్రం నుంచి తరిమేసింది. రిలయన్స్ హార్డ్‌వేర్, అమరరాజా, జువారి వంటి సంస్థలను బెదిరించి పొరుగు రాష్ట్రాలకు వెళ్లగొట్టారు. కియాకు రావాల్సిన 19 అనుబంధ సంస్థలు ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయి. డ్రిప్ ఇరిగేషన్ పథకం రద్దు చేసి సీమ రైతులకు తీరని ద్రోహం చేశాడు. సాగునీటి ప్రాజెక్టులను విధ్వంసం చేశాడు. చేపలు, రొయ్యల దుకాణాలు తెరిచి ఇవే పరిశ్రమలు అన్నట్టు ప్రచారం చేశాడు. ఐదేళ్ల గొడ్డలి పార్టీ పాలనలో రాయలసీమకు ఇది తెచ్చామని, ఇవి చేశామని చెప్పుకునేందుకు ఒక్కటంటే ఒక్క పరిశ్రమను కూడా స్థాపించలేదు. ఫ్యాక్షన్ రాజకీయాలతో సీమ యువతను ఇంకా తమ చెప్పుచేతల్లో పెట్టుకొని రాజకీయం చేయాలనే దుర్బుద్ధే తప్ప... సీమను బాగు చేద్దామని, యువతకు ఉద్యోగాలు కల్పిద్దామనే ఆలోచన జగన్ రెడ్డికి లేకుండా పోయింది.

**కరెంట్ అనాలిసిస్**

తెలుసుకుందాం | విశ్లేషిద్దాం | సిద్ధమవుదాం

ప్రవీణ్ బోయ, అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

### నేడు హీరో మోటార్స్ గ్లోబల్ పార్ట్స్ సెంటర్‌కు శంకుస్థాపన

రాయలసీమ పారిశ్రామిక వేగాన్ని మరింత పెంచుతూ, ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ హీరో మోటార్ కార్ప్స్ తిరుపతి జిల్లా సత్యవేడు మండలంలోని మదనపాలెంలో గ్లోబల్ పార్ట్స్ సెంటర్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బుధవారం భూమి పూజ చేయనున్నారు. రూ.750 కోట్ల పెట్టుబడితో నిర్మించనున్న ఈ కేంద్రం ద్వారా 4వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. దేశ, విదేశాల్లో ఉన్న మోటారు సైకిళ్లు, స్కూటర్లు, ఈవీ (EV)లకు అవసరమైన విడి భాగాలను తయారు చేసి ఇక్కడి నుంచి సరఫరా చేస్తారు. ఒకప్పుడు కేవలం వ్యవసాయ ఆధారిత కరువు ప్రాంతంగా మిగిలిపోయిన రాయలసీమ.. నేడు సీఎం చంద్రబాబు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పాలసీతో గ్రీన్ ఎనర్జీ, రక్షణ, సెమీ కండక్టర్లు, ఆటోమొబైల్ రంగాలకు జాతీయ కేంద్రంగా మారుతోంది.



# కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటా

## • తుర్రం అజయ్ మరణం బాధాకరం : ఎమ్మెల్యే శిరీషాదేవి



రంపచోడవరం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కార్యకర్త తుర్రుం అజయ్ అకాల మరణం ఎంతో బాధాకరమని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ ఛైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. దేవీపట్నం మండలంలో సోమవారం మండల పార్టీ అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు ఆధ్వర్యంలో ఇందుకూరు పంచాయతీ కొత్తవీధిలో ఇటీవల మరణించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త అజయ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన తండ్రి తుర్రం నాగేశ్వరరావును పరామర్శించి ఓదార్చిన ఆమె... అజయ్ మరణం కుటుంబంతో పాటూ పార్టీకి కూడా తీరని లోటున్నారు. కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని, అజయ్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు, క్లస్టర్ ఇంచార్జ్ ముచ్చు వీర వెంకట సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కీర్తి గంగరాజు, సొసైటీ అధ్యక్షులు మాగపు బాబురావు,మాజీ సర్పంచ్ తుర్రం బుల్లి దొర ,మాజీ మండల అధ్యక్షులు మరి శేట్ల వెంకటేశ్వరరావు, నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షులు రేలంగి రాంబాబు,ఏఎంసి డైరెక్టర్ జొన్నల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాలు ఆధ్యాత్మిక శోభతో పరడవిల్లాలి



శృంగవరపుకోట/ వేపాడ (చైతన్యరథం): మండల కేంద్రమైన వేపాడ గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించిన శ్రీ ముత్యాలమ్మ తల్లి, శ్రీ పరదేశమ్మ తల్లి ఆలయాల విగ్రహ, శిఖర ప్రతిష్టా మహోత్సవాల్లో శృంగవరపుకోట నియోజకవర్గ శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి పాల్గొన్నారు. గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు ఆమెకు పూర్ణకుంభంతో, మంగళవాయిద్యాల నడుమ ఘన స్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, హోమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గ్రామ దేవతల అనుగ్రహం వల్ల నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గ్రామంలో ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల శాంతిసౌఖ్యాలు చేకూరుతాయని, భక్తిభావం పెంపొందుతుందని అన్నారు. ఆలయాల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ నిర్వాహకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు వేపాడ పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవార్ల తీర్థప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించింది.

# పదవీ విరమణ చేసిన ప్రధానోపాధ్యాయుడికి ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి సన్మానం



పార్వతీపురం (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలం కె.డి.కోలని స్కూల్ కాంప్లెక్స్ పరిధికి చెందిన కొండగొర్రి రాజారావు ప్రధానోపాధ్యాఉడిగా మంగళవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన సభకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కొండగొర్రి రాజారావు ఉపాధ్యాయ వృత్తిని ఒక సేవా ధర్మంగా భావించి, ఎన్నో సంవత్సరాల పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారి భవిష్యత్తు నిర్మాణానికి విశేష కృషి చేశారని కొనియాడారు. గిరిజన ప్రాంత విద్యాభివృద్ధికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అనంతరం పదవీ విరమణ చేసిన రాజారావుని శాలువాతో సత్కరించి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. ఆయన పదవీ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో చురుకుగా కొనసాగుతూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# కూటమి సంక్షేమాభివృద్ధిని ప్రజలకు వివరిద్దాం

## • విశాఖ జిల్లా పార్టీ సమీక్షా సమావేశంలో ఇన్‌ఛార్జ్ మంత్రి డోలా సూచన




ఇచ్ఛాపురం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమాభివృద్ధిని ప్రజలకు వివరించే అవగాహన సదస్సులను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎప్పటికప్పుడు చేపట్టాలని విశాఖపట్నం జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి సూచించారు. మంగళవారం జోనల్ ఇన్‌ఛార్జ్ ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అశోక్‌బాబు, పార్లమెంటు సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్, విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు చోడే వెంకట పట్టాభిరామ్ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విశాఖపట్నం జిల్లాలో పార్టీ సంస్థాగత బలోపేతం, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యాచరణ, ప్రజా సమస్యల పరిష్కారం, కూటమి ప్రభుత్వ లక్ష్యాలు, భవిష్యత్ కార్యాచరణపై నాయకులు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

**జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ...** కూటమి ప్రభుత్వంలో అన్ని మిత్రపక్షాల ప్రజాప్రతినిధులు, నాయకులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజా సంక్షేమమే అందరి ఉమ్మడి లక్ష్యమని, విభేదాలకు తావులేకుండా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు చేపడతామని, సచివాలయాల పరిధిలోని స్వర్ణ వార్డుల ద్వారా ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాలన్నారు. గ్యాస్ కనెక్షన్లు, "తల్లికి వందనం", విద్యుత్ మీటర్లు తదితర ప్రభుత్వ పథకాల అమలుతో పాటు స్థానిక సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చి, అధికారుల ద్వారా సత్వర పరిష్కారం కల్పించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి డోలా తెలిపారు.

**జోనల్ ఇన్‌ఛార్జ్ ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాలం అశోక్‌బాబు మాట్లాడుతూ...** ప్రజలకు, పార్టీ శ్రేణులకు మరింత చేరువయ్యేలా త్వరలో ప్రతి జోన్‌లో స్వర్ణ వార్డు కార్యాలయాలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎంపీ, పార్టీ కార్యాలయాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని, అధికార యంత్రాంగంతో సమన్వయం చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని పేర్కొన్నారు. విశాఖపట్నం మహానగర అభివృద్ధిని మరింత వేగవంతం చేయడమే తమ లక్ష్యమని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మౌలిక వసతులు, సంక్షేమ కార్యక్రమాలు మరియు స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు.

**ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ...** పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే ప్రతి కార్యకర్తే తెలుగుదేశం పార్టీకి నిజమైన బలం అని అన్నారు. కార్యకర్తల కష్టానికి పార్టీ ఎల్లప్పుడూ తగిన గుర్తింపు ఇస్తుందని, క్రమశిక్షణ, నిబద్ధత, నిజాయితీతో పనిచేసే ప్రతి ఒక్కరికి పార్టీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. పార్టీ ముఖ్య నాయకులు, కార్పొరేటర్లు, క్లస్టర్ కమిటీలు, బూత్ కమిటీ అధ్యక్షులు, సాధికార సారథులు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసి ప్రజలకు మరింత చేరువ చేయడానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని ఈ సందర్భంగా పలువురు నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు చోడే వెంకట పట్టాభిరామ్, నేషనల్ కమిటీ ఉపాధ్యక్షులు దువ్వవరపు రామారావు, మహమ్మద్ నజీర్, రాష్ట్ర పార్టీ కార్యనిర్వహ కార్యదర్శి కిమిడి మల్లిక్ నాయుడు, విశాఖ ప్రధాన కార్యదర్శి లోడగల కృష్ణ, కార్పొరేషన్ డైరెక్టర్లు ఈతలపాక సుజాత, కోట నరేష్, మాజీ కార్పొరేటర్లు పొలమరశెట్టి వెంకట నర్స కుమారి, ముక్క శ్రావణి, కంప హనోకు, ముఖ్య నాయకులు అక్కిరెడ్డి జగదీష్, పలిశెట్టి అప్పన్న, బర్ల పద్మ, తోట శ్రీదేవి, బొడ్డేపల్లి లలిత, జయశ్రీ, ముత్యాల హరిత తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ-2003 ఉపాధ్యాయులకు న్యాయం చేసిన కూటమి ప్రభుత్వం

## •రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకి కృతజ్ఞతలు తెలిపిన ఉపాధ్యాయులు



నిమ్మాడ (చైతన్యరథం): 21 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ డీఎస్సీ-2003 ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ మెమో-57 ప్రకారం పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) అమలు చేసేందుకు రాష్ట్ర కూటమి ప్రభుత్వం మంత్రివర్గం ఆమోదం తెలిపిన నేపథ్యంలో మంగళవారం నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుని డీఎస్సీ-2003 ఫోరం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుని వేలాది మంది ఉద్యోగుల ఆకాంక్షను నెరవేర్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రితో చర్చించి, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 8,000 మంది డీఎస్సీ-2003 ఉపాధ్యాయులు, 2,000 మంది పోలీస్ కానిస్టేబుళ్లు, 1,200 మంది గ్రూప్-2 ఉద్యోగులతో కలిపి మొత్తం సుమారు 11,750 మంది ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేసేలా కృషి చేసిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సేవలను డీఎస్సీ-2003 ఫోరం ప్రతినిధులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీఎస్సీ-2003 ఫోరం రాష్ట్ర కన్వీనర్ బలగ శ్రీనివాసరావు, శ్రీకాకుళం జిల్లా కో-కన్వీనర్ అటాడ తిరుమలేశ్వరరావు, అల్లాడ బాలకృష్ణ, సీహెచ్ జయరాం, కృష్ణారావు, అశ్విని తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో డీఎస్సీ-2003 ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల మెరుగుదలకు ప్రత్యేక దృష్టి



ఆమదాలవలస (చైతన్యరథం): ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల మెరుగుదలకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో ఉన్న సీవీఏపీ కార్యాలయంలో విద్యాశాఖ జిల్లా ఉన్నతాధికారులు, మండల విద్యాధికారులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాడు-నేడు కార్యక్రమం కింద పెండింగ్లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేసి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. పాఠశాలల అభివృద్ధిలో అధికారులు, ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ లక్ష్యాలను విజయవంతం చేయాలని ఆయన సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు, మండల విద్యాధికారులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యా కమిటీ ఛైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు శాశ్వత నివాస పట్టాలివ్వండి : ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): జిల్లాలో ఎన్నో దశాబ్దాలుగా ఇల్లు నిర్మించుకుని నివాసం ఉంటున్న వారికి శాశ్వతంగా పట్టాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సిఎమ్ సాయి కాంత్ వర్మ, ఆర్డీవో శ్రీనివాసరావును గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ కోరారు. ఈ మేరకు మంగళవారం స్థానిక కలెక్టర్ ఆర్డీవో కార్యాలయాల్లో అధికారులను కలిసి విన్నవించారు. ప్రజా దర్బార్ లో గానీ, తాము క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్ళినప్పుడుగానీ ప్రజల నుంచి పట్టాల కోసం అధికంగా అర్జీలు వస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 30 ద్వారా పేదలకు శాశ్వత నివాస హక్కు కల్పించేందుకు అవకాశం ఇచ్చిందని వివరించారు. కనీసం సెంటు భూమి కూడా లేని నిరుపేదలు ప్రభుత్వానికి చెందిన వివిధ రకాల భూముల్లో నివాసం ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారని చెప్పారు. ఎన్నో ఏళ్లుగా అదే ప్రాంతాన్ని నమ్ముకొని గూడు ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. ఇలాంటి వారికి శాశ్వత నివాస హక్కు కల్పించాలనే గొప్ప ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసిందని చెప్పారు. గుంటూరు నగరంలో సుమారు 21 వేల మంది నిరుపేదలు వివిధ రకాల ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని, వీరందరికీ పట్టాలు ఇచ్చి సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. గుంటూరు నగరంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ శాశ్వత ఇంటి పట్టాలు ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జీవో నెంబర్ 30 విడుదల చేసిందని తెలిపారు. ఇది అమలు చేసేందుకు తగినంత సిబ్బందిని కేటాయిస్తూ వేగవంతంగా పనులు చేపట్టాలన్నారు.

## గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న వారి సేవల్ని ఎప్పటికీ మరువకూడదు

**●ప్రజల బాధ్యతాయుత నిర్వహణతోనే దాతలు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు తగిన సార్థకత : ఎంపీ లావు**

**●యడ్లపాడు మండలం తిమ్మాపురంలో రూ.70 లక్షలతో దాతలు ఏర్పాటు చేసిన స్వర్గభూమిని ప్రారంభించిన ఎమ్మెల్యే**

**●రూ.40 లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్లు, డ్రైన్లకు శంకుస్థాపన చేసిన ప్రత్తిపాటి, లావు**



చిలకలూరిపేట (చైతన్యరథం): తెలుగుదేశంపార్టీ కంచుకోట అయిన తిమ్మాపురం గ్రామాభివృద్ధి కోసం సామాజిక వేత్త బొడ్డపాటి సాంబశివరావు, టీడీపీ నేతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, గ్రామస్తులు సంయుక్తంగా చేస్తున్న కృషి, వారి సహాయ సహకారాల్ని గ్రామస్తులు ఎప్పటికీ మరువకూడదని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. మంగళవారం ఆయన నరసరావపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలుతో కలిసి తిమ్మాపురంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. యడ్లపాడు మండలం తిమ్మాపురంలో గివింగ్ బ్యాక్ టు సొసైటీ సంస్థ ప్రతినిధులు సమకూర్చిన రూ.6.50 లక్షలతో గ్రామస్తులకోసం ఏర్పాటుచేసిన శుద్ధ తాగునీటి కేంద్రాన్ని, ఇద్దరు దాతలు నాగళ్ల రాంబాబు, బొడ్డపాటి సాంబశివరావులు రూ.70 లక్షలతో అత్యాధునిక హంగులతో ఏర్పాటు చేసిన స్వర్గభూమిని, రూ.15 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును గ్రామస్థులు, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎంపీ లావు ప్రారంభించారు. అనంతరం రూ.40 లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్డు, డ్రైన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం వారు గ్రామస్తులను ఉద్దేశించి ప్రసంగించారు. తిమ్మాపురం గ్రామ టీడీపీ నాయకులు నాగండ్ల రాంబాబు, ప్రముఖ సామాజిక వేత్త బొడ్డపాటి సాంబశివరావుల సహకారంతోనే గ్రామానికి శుద్ధ జలకేంద్రం, శ్మశానవాటిక, ఇతర మౌలిక వసతులు స్వల్పకాలంలో సమకూరాయని ప్రత్తిపాటి పేర్కొన్నారు. అలానే గివింగ్ బ్యాక్ టూ సొసైటీ ప్రతినిధులు ప్రజలకోసం మంచినీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

**అభివృద్ధి ప్రాజెక్టుల నిర్వహణను ప్రజలు తమ బాధ్యతగా భావించాలి : ఎంపీ లావు**

ప్రభుత్వం, దాతలు, సామాజిక వేత్తలు అందించే అభివృద్ధి ప్రాజెక్టులను ప్రజలు సద్వినియోగం చేసుకోవడంతో పాటు. వాటి నిర్వహణను కూడా తమ ప్రధాన బాధ్యతగా భావించాలని ఎంపీ లావు సూచించారు. ప్రజల సహకారం, తోడ్పాటు లేకుంటే ప్రభుత్వాలు, దాతలు చేసే అభివృద్ధి నిరుపయోగమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మండల మాజీ అధ్యక్షులు ముద్దన నాగేశ్వరరావు, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, గ్రామ నాయకులు బోలినేని వీరశేఖర్, చుండీ లోకబ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి

**● సంక్షేమం, అభివృద్ధి అనే రెండు చక్రాలపై రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తోంది**

**● కార్యకర్తలే పార్టీకి అసలైన బలం వారి కష్టానికి గుర్తింపు, సంక్షేమానికి భరోసా కల్పించే పార్టీ తెలుగుదేశం మాత్రమే**

**● క్లస్టర్, యూనిట్‌ల శిక్షణా తరగతుల కార్యక్రమంలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**



విజయవాడ (చైతన్యరథం): మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన క్లస్టర్, యూనిట్‌ల శిక్షణా తరగతుల కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమం-అభివృద్ధి అనే రెండు చక్రాలపై రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తోందని.. ప్రతి బూత్‌లో పార్టీని మరింత పటిష్టం చేయడంతో పాటు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరేలా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పార్టీ, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ప్రత్యర్థి పార్టీల అసత్య ప్రచారాన్ని వాస్తవాలతో సమర్థంగా తిప్పికొడుతూ, సోషల్ మీడియాను సమర్థవంతంగా వినియోగించి ప్రభుత్వ మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి క్లస్టర్, యూనిట్, బూత్ స్థాయిలో ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అసలైన బలమని, వారి కష్టానికి గుర్తింపు, సంక్షేమానికి భరోసా కల్పించే పార్టీ తెలుగుదేశం మాత్రమేనని దేవినేని ఉమా పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలను, ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఓటరు జాబితా పారదర్శకంగా తయారు చేసేందుకు SIR సర్వే దోహదపడుతుంది

**● తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి అంకెం ఇందిరా ప్రియదర్శిని**



ఏలూరు (చైతన్యరథం): కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన SIR కార్యక్రమంలో భాగంగా ఏలూరు జిల్లా, దెందులూరు నియోజకవర్గం, విజయరాయి మండల కేంద్రంలోని క్లస్టర్-1 పరిధిలోని విజయరాయి గ్రామంలో నేడు ఇంటింటి ఓటర్ సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో భాగంగా దెందులూరు నియోజకవర్గం పరిశీలకురాలు రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి అంకెం ఇందిరా ప్రియదర్శిని పాల్గొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఓటరుకు ఎన్యుమరేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అంకెం ఇందిరా ప్రియదర్శిని మాట్లాడుతూ... "ఓటరు జాబితాను పారదర్శకంగా తయారు చేసేందుకు SIR సర్వే దోహదపడుతుందని అన్నారు. ఎన్యుమరేషన్ ఇంకా 15 రోజులు మాత్రమే సమయం ఉంది. BLO\T, BLA\T సహకరించి ఫారాలు పూర్తి చేసి ఇవ్వాలి కొరారు.. డబుల్ ఓట్లు, చనిపోయిన వారి పేర్లు తొలగించాలి" అని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా ఓటరు జాబితా సవరణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మౌలిక వసతుల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**● ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యం**

**●అన్నపూర్ణమ్మపేటలో రూ.16 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): నగర ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్థానిక 6వ డివిజన్ అన్నపూర్ణమ్మపేటలోని పెద్ద వీధి మరియు రామాలయం వెనుక ప్రాంతంలో 300 ఎం.ఎం. సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ... సాధారణ నిధుల ద్వారా రూ.16 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ డ్రెయిన్ల నిర్మాణం పూర్తయిన అనంతరం వర్షపు నీరు, మురుగునీరు సక్రమంగా పారిపోయేలా మార్గం ఏర్పడి, ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదుర్కొంటున్న నీటి నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానిక ప్రజలకు ఈ పనులు ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తాయని ఎమ్మెల్యే వాసు తెలిపారు. నగరంలోని ప్రతి డివిజన్‌లో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని పరిశీలించి, అత్యవసర సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. డ్రెయిన్ల నిర్మాణం నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు ఆయన సూచించారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని, ప్రజలకు దీర్ఘకాలం ఉపయోగపడే విధంగా పనులు చేపట్టాలని ఆదేశించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల సహకారం ఎంతో అవసరమని, నిర్మాణ పనుల సమయంలో ప్రజలు సహనం పాటించి సహకరించాలని కోరారు. నగరాన్ని పరిశుభ్రంగా, ఆధునికంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సొంగా



చింతలపూడి (చైతన్యరథం): చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో లింగపాలెం మండలానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. లింగపాలెం మండలం నరసన్నపాలెం గ్రామానికి చెందిన బొల్లా సుందరికి రూ.2,48,000, లింగపాలెం గ్రామానికి చెందిన కొండ లావణ్యకు రూ.35,028 విలువైన చెక్కులను మండల ముఖ్య నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ... ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో అండగా నిలుస్తోందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అందేలా నిరంతరం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య కూటమి నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జోన్ - 3 (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట)

చైతన్యరథం

# మాజీ ఎమ్మెల్యే బొల్లా ఆరోపణలను తిప్పికొట్టిన టీడీపీ నేత మక్కెన




వినుకొండ (చైతన్యరథం): హైదరాబాదు గండిపేటలో 1500 ఎకరాల ప్రభుత్వ భూమి హస్తగతం చేసుకునే క్రమంలో ఓ ప్రభుత్వాధికారి కేసు పెట్టడంతో, పోలీసులు వెంటాడి అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరచగా జైలుకెళ్లి వచ్చిన వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడులో ఏం మార్పు రాలేదని జీడీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం రాత్రి చీఫ్ విప్ జీవి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మక్కెన, బొల్లాపై పలు ఆరోపణలు గుప్పించారు. బొల్లా బంధువులైన కామన నాగేశ్వరరావు, రమేష్‌లను అడ్డం పెట్టుకొని భారీ భూ కుంభకోణానికి పాల్పడిన విషయం రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు తేటతెల్లమైందన్నారు. బ్రహ్మనాయుడు వినుకొండలో రెండు మార్లు ఎన్నికలలో పోటీ చేసే క్రమంలో డిగ్రీ చదివినట్లు తప్పుడు సర్టిఫికెట్లు సమర్పించిన సంగతి ప్రజలందరికీ తెలుసు అన్నారు. తాను వినుకొండ నియోజకవర్గంలో చేపల సొసైటీలను మభ్యపెట్టి చెరువులను ఆక్రమించానని, పలు ప్రాంతాల్లో భూములు ఆక్రమించానని నరసరావుపేట కలెక్టర్ గ్రీవెన్స్‌లో బొల్లా బ్రహ్మనాయుడు ఫిర్యాదు చేయటం ఆయన కక్షపూరిత ఫిర్యాదు అని మక్కెన మండిపడ్డారు.

# ఎంఈఓగా విద్యారంగంలో నిస్వార్థ సేవలు



పెదకూరపాడు (చైతన్యరథం): మండల విద్యాశాఖ అధికారి విధులను నిర్వర్తించిన సత్యనారాయణ విధి నిర్వహణలో నిస్వార్థంగా తమ సేవలందించి పదవి విరమణ చేశారని జిల్లా మాజీ టీడీపీ కార్యదర్శి అర్తిమల్ల రమేష్ అన్నారు. ఆయన సేవలకు గుర్తుగా చిరుకానుకను అందించి దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ... ఉపాధ్యాయ వృత్తి అంటే ఎంతో ఉన్నతమైన వృత్తి అని అలాంటి రంగంలో సత్యనారాయణ మాస్టారు ఎన్నో సేవలు విద్యార్థులకు ఉపాధ్యాయులకు అందించి ఈరోజు ఉద్యోగ విరమణలో భాగంగా విశ్రాంతి తీసుకుంటున్నారని అన్నారు. మండల వ్యాప్తంగా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు హై స్కూల్ ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని ఆయనకి శుభాకాంక్షలు తెలిపారు.

# దేవదాయ శాఖ ఆర్.జె.సి.కె.బి శ్రీనివాస్‌కి ఏపీ అర్చక సేవా సంఘం అభినందనలు



అమరావతి (చైతన్యరథం): దేవదాయ శాఖ ఆర్.జె.సి.కె.బి. శ్రీనివాస్‌కి ఆంధ్రప్రదేశ్ అర్చక సేవా సంఘం అభినందనలు తెలియజేసింది. మంగళవారం పదవీవిరమణ చేపట్టిన ఆయనకు ఏపీ అర్చక సేవా సంఘం ప్రధాన కార్యదర్శి జంధ్యాల వేంకట రామలింగేశ్వరశాస్త్రి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జంధ్యాల మాట్లాడుతూ... కె.బి.శ్రీనివాస్ సహాయ కమిషనర్, ఉప కమిషనర్, ప్రాంతీయ సంయుక్త కమిషనర్‌గా అనేక బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించారని, అర్చక లోకానికి ఎనలేని సేవలు అందించారాని కొనియాడారు. ఆర్.జె.సి.కి అభినందనలు తెలిపిన వారిలో అర్చక సేవా సంఘ నాయకులు నందివెలుగు శేషగిరిరావు, దీవి రఘురామ్ ప్రసాద్, అయిలూరి శ్రీనివాస ప్రసాద్ ఉన్నారు.

# గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మహిళా గ్రీవెన్స్



గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి ఆదేశాల మేరకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో తెలుగు మహిళా అధ్యక్షురాలు ముత్తినేని శివలీల, ప్రధాన కార్యదర్శి చెంబేటి మణికుమారి ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి వినతులు, అర్జీలు స్వీకరించారు. ప్రజలు తెలిపిన ప్రతి సమస్యను నమోదు చేసుకుని ఎమ్మెల్యే గళ్లా మాధవి దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే గళ్లా మాధవి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని వారు పేర్కొన్నారు.

# ఖరీఫ్ సీజన్‌పై అధికార యంత్రాంగం దృష్టి పెట్టండి : ఎమ్మెల్యే వెనిగండ్ల

- కృష్ణా డీడీఏ జ్యోతి రమణి ఎమ్మెల్యే రాముతో మర్యాదపూర్వక భేటీ
- రైతు సమస్యల పరిష్కారానికి పూర్తి సహకారం అందిస్తా: ఎమ్మెల్యే రాము



గుడివాడ (చైతన్యరథం): ప్రస్తుతం ప్రారంభమైన ఖరీఫ్ సీజన్ పై అధికార యంత్రం దృష్టి పెట్టాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సూచించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా, గతంలో జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఇటీవల కృష్ణా జిల్లా వ్యవసాయ అధికారి (డీడీఏ)గా బాధ్యతలు చేపట్టిన కే.జ్యోతి రమణి మంగళవారం ప్రజావేదిక కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రామును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీడీఏ ఎమ్మెల్యే రాముకు పుష్పగుచ్ఛారా స్థానంలో నోట్ పుస్తకాలు అందించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో జిల్లాలో తీసుకుంటున్న చర్యలను ఎమ్మెల్యేకు వివరించారు. రైతాంగ సమస్యల పరిష్కారంలో అధికారులు చేసే కృషికి తాను పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే రాము తెలిపారు. ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా రైతాంగానికి మేలు చేయడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం కావాలన్నారు. ఎరువులు, యూరియా కొరత రాకుండా ముందస్తు ప్రణాళికతో పని చేయాలని, క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని సూచించారు. గుడివాడ వ్యవసాయ శాఖ ఏడీఏ ఎస్.కవిత, ఏవోలు భాను ప్రకాష్, అనంతలక్ష్మి డీడీఏ వెంట ఉన్నారు.

# కార్పొరేషన్ బలోపేతానికి సమిష్టి కృషి చేయాలి : ఏపీఐడీసీ చైర్మన్ దేగల


- బకాయిల వసూళ్లను వేగవంతం చేయాలి... త్వరలో పలు పైలట్ ప్రాజెక్టుల ప్రారంభం



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ అధ్యక్షతన మంగళవారం కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ పరిపాలన, ఆర్థిక నిర్వహణ, అభివృద్ధి కార్యక్రమాలు, పెండింగ్ అంశాలు, భవిష్యత్ కార్యాచరణ, కొత్త ప్రాజెక్టుల అమలు, ఆదాయ వృద్ధి, పారిశ్రామిక ప్రోత్సాహం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ దేగల ప్రభాకర్ మాట్లాడుతూ, రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పారిశ్రామికాభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా కార్పొరేషన్ మరింత సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు పారిశ్రామికవేత్తలకు అనుకూల వాతావరణాన్ని కల్పించేందుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. కార్పొరేషన్ ఆర్థిక బలోపేతానికి ఆదాయ వనరులను పెంచడం అత్యంత అవసరమని పేర్కొన్న చైర్మన్, కార్పొరేషన్‌కు వివిధ సంస్థలు, పరిశ్రమలు, లబ్ధిదారులు మరియు ఇతర వర్గాల నుంచి రావాల్సిన బకాయిలను త్వరితగతిన వసూలు చేయడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి బకాయి కేసును విడివిడిగా సమీక్షించి, అవసరమైన చోట చట్టపరమైన చర్యలు తీసుకుంటూ వసూళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. బకాయిల వసూళ్లపై ప్రతి వారం సమీక్ష నిర్వహించాలని, పెండింగ్‌లో ఉన్న కేసులపై నిర్లక్ష్యం లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులకు స్పష్టం చేశారు. కార్పొరేషన్ నిధుల వినియోగంలో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ సంస్థ ఆర్థిక స్థితిని మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సమావేశంలో కార్పొరేషన్ ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, పరిశ్రమలకు కేటాయించిన భూముల స్థితిగతులు, పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన, పెట్టుబడుల ఆకర్షణ, కొత్త పారిశ్రామిక అవకాశాల సృష్టి, పరిపాలనా సంస్కరణలు, పెండింగ్ ఫైళ్ల పరిష్కారం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రతి శాఖ తన పనితీరును మరింత మెరుగుపరుచుకుని నిర్దీత లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని చైర్మన్ సూచించారు. రాష్ట్ర పారిశ్రామిక రంగానికి కొత్త దిశానిర్దేశం చేసే లక్ష్యంతో కార్పొరేషన్ ఆధ్వర్యంలో త్వరలో పలు పైలట్ ప్రాజెక్టులను ప్రారంభించనున్నట్లు చైర్మన్ ప్రకటించారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్తున్న కూటమి ప్రభుత్వం
- నాణ్యమైన విద్య ప్రతి చిన్నారి హక్కు... దానికి ప్రభుత్వం పూర్తి భరోసా : ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 57వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరి పేటలోని కేర్ అండ్ షేర్ స్కూల్ నందు 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ఎలిమెంటరీ విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేసి వారి విద్యాభ్యాసానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ... విద్య ద్వారానే సమాజంలో శాశ్వత మార్పు సాధ్యమవుతుందని, పేదరికం ఏ విద్యార్థి ప్రతిభకు అడ్డంకి కాకూడదన్న సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు, ప్రతి చిన్నారి నాణ్యమైన విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. గత రెండు దశాబ్దాలుగా రిటైర్డ్ పోస్టుమాస్టర్, ప్రముఖ సామాజిక సేవకుడు రామచంద్రరావు సమాజ సేవను జీవిత ధ్యేయంగా తీసుకుని మొక్కలు నాటడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడం, అవసరమైన విద్యా సామగ్రిని అందించడం వంటి సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. సమాజం కోసం నిస్వార్థంగా సేవ చేసే వ్యక్తులను గుర్తించి ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దే దిశగా వేగంగా అడుగులు వేస్తోందని చెప్పారు. విద్యార్థులకు ఉచిత యూనిఫారాలు, బెల్టులు, షూస్, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, పాఠశాల కిట్లతో పాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి రెండు సార్లు కోడిగుడ్లు, పౌష్టికాహారం అందిస్తూ ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా, ఆనందంగా చదువుకునే వాతావరణాన్ని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. అదేవిధంగా 'తల్లికి వందనం' వంటి వినూత్న సంక్షేమ పథకాల ద్వారా పిల్లలను చదివిస్తున్న ప్రతి తల్లికి ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందని తెలిపారు. ప్రభుత్వం-సమాజం కలిసి పనిచేస్తే ప్రతి పేద విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించగలడని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు.

జోన్-4
(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)
చైతన్యరథం

# ముగిసిన నెల్లూరు రొట్టెల పండుగ - జనసంద్రమైన స్వర్ణాల చెరువు

నెల్లూరు బారా షహీద్ దర్గా రొట్టెల పండుగకు చివరిరోజు భక్తులు భారీగా తరలివచ్చారు. వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులతో దర్గా పరిసరాలు రద్దీగా మారాయి. భక్తిశ్రద్ధలతో బారా షహీదులను దర్శించుకున్న భక్తులు స్వర్ణాల చెరువులో కోర్కెల రొట్టెలు మార్చుకున్నారు. ఉద్యోగం, ఆరోగ్యం, వ్యాపారం , వివాహ రొట్టెలు పట్టుకున్నారు. రొట్టె పట్టుకుంటే తమ కోర్కెలు నెరవేరాయని తెలిసినవారు చెప్పడంతో దర్గాకి వచ్చామని మొదటిసారి వచ్చిన భక్తులు తెలిపారు. నెల్లూరు స్వర్ణాల చెరువు గట్టు జనసంద్రమైంది. ఎటు చూసినా రంగురంగుల రొట్టెలు పట్టుకుని ఆశగా, నమ్మకంగా ఎదురుచూస్తున్న వేలాది మంది భక్తులే కనిపిస్తున్నారు. బారా షహీద్ దర్గా రొట్టెల పండుగ చివరి రోజు కావడంతో, ఆ ప్రాంతమంతా భక్తి భావంతో ఊగిపోతోంది. ఎందరో తమ కోర్కెల రొట్టెలను ఒకరికొకరు మార్చుకుంటున్నారు. కులమతాల పట్టింపులు లేవు, ధనిక పేద భేదాలు లేవు. మానవత్వమే పరమావధిగా సాగుతున్న ఆ రొట్టెల మార్పిడి పండుగ, బారా షహీదుల ఆశీస్సులతో భక్తుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతూ ఆఖరి రోజు ముగిసింది. భారీ జనసందోహాన్ని దృష్టిలో ఉంచుకుని పోలీసు శాఖ విస్తృత భద్రతా ఏర్పాట్లు చేసింది. మొత్తం 26 డ్రోన్ కెమెరాల ద్వారా భక్తుల రాకపోకలు, జనసంచారాన్ని నిరంతరం పర్యవేక్షించారు. డ్రోన్ల ద్వారా చిత్రీకరించిన దృశ్యాలను పోలీసు అధికారులు వివిధ సమన్వయ బృందాలతో పంచుకుంటూ పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేశారు. పోలీసు కంట్రోల్ రూం సేవలు కూడా భక్తులకు ఎంతో ఉపయోగపడ్డాయి.



## రైతుల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి : చిర్రి బాలరాజు



బుట్టాయగూడెం (చైతన్యరథం): రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పేర్కొన్నారు. బుట్టాయగూడెం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మంగళవారం నిర్వహించిన 'రైతన్నా మీ కోసం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోమాతకు పూజ చేశారు. రైతులకు వరి విత్తనాలు, పశు పోషకులకు యాభై శాతం రాయితీపై పశు దాణా పంపిణీని చేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రైతులను తీవ్ర నిర్లక్ష్యం చేసి గాలికి వదిలేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు అనేక సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల అమలుతో వెన్నుదన్నుగా నిలుస్తోందన్నారు. వ్యవసాయ, పశు సంవర్ధక శాఖల ఏడీలు బుజ్జిబాబు, రమణయ్య, ఏవో బాలాజీ, ఏఎంసీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు పొట్టా రామారావు, కొండేపాటి రామకృష్ణ, ఆర్డీవో రమణ, తహసీల్దారు, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నందిగామను పర్యాటక పటంలో నిలపాలి : ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం): రాష్ట్రంలో నందిగామ నియోజకవర్గాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మంగళవారం కీలక ప్రతిపాదనలు చేశారు. చందర్లపాడు మండలం గుడిమెట్ల గ్రామాన్ని, కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామంలోని మద్దులమ్మ పర్వ ప్రాంతాన్ని రాష్ట్ర స్థాయి పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌ని కోరారు. నందిగామ పట్టణంలోని బాబు జగజీవన్ రామ్ బిల్డింగ్‌లో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌ను నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త, విజయవాడ దుర్గగుడి డైరెక్టర్ తంబాలపల్లి రమాదేవితో కలిసి మర్యాదపూర్వకంగా కలిసిన తంగిరాల సౌమ్య, ఈ మేరకు పలు అభివృద్ధి ప్రతిపాదనలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... గుడిమెట్ల గ్రామంలో గతంలో నిర్వహించిన కృష్ణ పుష్కరాలు, కృష్ణమ్మ జలోత్సవ హారతి కార్యక్రమాలు భక్తి, ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకగా నిలిచాయని గుర్తుచేశారు. అలాంటి విశిష్టత కలిగిన ప్రాంతాన్ని శాశ్వత పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తే రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు, పర్యాటకులు అధిక సంఖ్యలో తరలివస్తారని వివరించారు. అదేవిధంగా గొట్టుముక్కల గ్రామంలోని మద్దులమ్మ పర్వ (వరద పాయసం) ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చేలా అవసరమైన పర్యాటక మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ రెండు ప్రాంతాల అభివృద్ధితో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు, నందిగామ నియోజకవర్గానికి రాష్ట్ర పర్యాటక పటంలో ప్రత్యేక స్థానం లభిస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పర్యాటకరంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, అదే దిశగా నందిగామ నియోజకవర్గంలోని సహజ, ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంపదను ప్రజలకు చేరువ చేసే లక్ష్యంతో ఈ ప్రతిపాదనలు చేసినట్లు తంగిరాల సౌమ్య తెలిపారు.

## భక్తుల కోర్కెలు తీర్చే పవిత్ర స్థలం బారా షహీద్ దర్గా

**●రొట్టెల పండుగ ముగింపు వేడుకల్లో పాల్గొన్న శాసనసభ్యురాలు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి**



కోవూరు (చైతన్యరథం): నెల్లూరు బారా షహీద్ దర్గాల ఐదు రోజుల రొట్టెల పండుగ మంగళవారం ముగిసింది. ఈ ముగింపు వేడుకలకు కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నెల్లూరు జిల్లాలో ఉన్న బారా షహీద్ దర్గాలో జరిగే రొట్టెల పండుగ ఎంతో పవిత్రమైన పండుగని కొనియాడారు. ఈ పండుగకు దేశ, విదేశాల నుంచి, అలాగే రాష్ట్రం నలుమూలల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని చెప్పారు. భక్తులు తమ కోరికలు నెరవేరితే, లేదా ఏవైనా కోరికలు ఉంటే ఇక్కడ రొట్టెలు వదలడం, పట్టుకోవడం చేస్తుంటారని తెలిపారు. ఈ సంప్రదాయంపై ఉన్న బలమైన నమ్మకం వల్లే ఏటా లక్షల మంది భక్తులు ఈ పండుగకు వస్తున్నారని, తాను కూడా గత 20 సంవత్సరాలుగా ఇక్కడికి వచ్చి ఆశీస్సులు పొందుతున్నానని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి గుర్తుచేసుకున్నారు. పండుగకు భారీగా తరలివచ్చే భక్తులకు ఏ మాత్రం అసౌకర్యం కలగకుండా ఉండేలా ఏర్పాట్లు చేసిన రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ, రూరల్ ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్‌రెడ్డి, జిల్లా కలెక్టరు హిమాన్షు శుక్లా, వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అజీజ్, జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల, కోటం రెడ్డి గిరిధర్‌రెడ్డి, అలాగే జిల్లా యంత్రాంగం, దర్గా కమిటీ సభ్యులు, సేవలు అందించిన అందరికీ ఆమె తన ప్రత్యేక ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశారు. ఏటా ఈ పండుగను ఇంకా ఘనంగా జరపాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఇక్కడికి విచ్చేసిన భక్తులందరికీ అల్లా ఆశీస్సులు ఉండాలని, అందరి కుటుంబాలకు మంచి జరగాలని ఆమె ఆకాంక్షించారు. రొట్టెల పండుగ చివరి రోజున రాష్ట్రం, రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి, యువ నాయకులు నారా లోకేష్ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటూ వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అజీజ్‌తో కలిసి తాను రొట్టెలు మార్చుకున్నట్లు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు.

## సమగ్ర ఓటర్ల సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**● మార్కాపురం శాసనసభ్యుల కందుల నారాయణరెడ్డి పిలుపు**



మార్కాపురం (చైతన్యరథం): సమగ్రత ఓటర్ల సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మార్కాపురం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పొదిలి పట్టణంలోని అన్ని వార్డుల్లో స్థానిక టీడీపీ నేతలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ... సమగ్ర ఓటర్ల సర్వే కార్యక్రమంనకు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా వచ్చి సహకరించాలని అందుకు సంబంధించిన సంబంధిత పత్రాలు బిఎల్‌ఓలకు అందజేయాలన్నారు. ఎక్కడైనా దొంగ ఓట్లు ఉంటే వాటిని వేరు వేయడానికి బిఎల్‌వోలకు తమ సహకారం అందించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానికులు కొన్ని సమస్యలను శాసనసభ్యుల దృష్టికి తీసుకువచ్చారని, వీటిని త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆయ అవార్డు తెలుగుదేశం నాయకులు, బిఎల్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధత క్రమశిక్షణకు మారుపేరు ఖాలేషా

**●ఆయన అనుభవం నుడా అభివృద్ధికి బాగా ఉపయోగపడింది**

**●పదవీ విరమణ సందర్భంగా గజమాలతో ఘనంగా సత్కరించిన కోటంరెడ్డి**



నెల్లూరు (చైతన్యరథం) : ఖాలేషా అనుభవం నుడా అభివృద్ధికి దోహదపడిందని నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. నుడాలో ప్లానింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఖాలేషా పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆయన్ని గజమాలతో ఘనంగా సన్మానించారు... సహనం, క్రమశిక్షణ నిబద్ధతే ఆయన్ని ఈ స్థాయికి తీసుకొచ్చాయని కోటంరెడ్డి కొనియాడారు. ఆయన పదవి విరమణ చెయ్యడం నుడాకు లోటు అని వ్యాఖ్యానించారు. చిన్న గ్రామంలో పుట్టి.. అక్కడే విద్యాభ్యాసం చేసి.. ప్రభుత్వ శాఖలో దాదాపు నాలుగు దశాబ్దాల పాటు ప్రజలకు నిస్వార్థ సేవ అందించారని అన్నారు. నెల్లూరు మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీగా ప్రారంభమైన కాలేషా ఉద్యోగ ప్రస్థానం.. అనేక మున్సిపాలిటీలు మున్సిపల్ కార్పొరేషన్‌లో మరియు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలలో అత్యున్నత స్థాయి బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తూ విజయవంతంగా సాగిందని అన్నారు. ఆయన క్రమశిక్షణ నిబద్ధత సాటి ఉద్యోగులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రిటైర్మెంట్ అనంతరం ఆయన జీవితం ఆరోగ్యంగా ఆనందంగా సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు వెల్లడించారు. చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో పాటు నోడా అధికారులు ఎల్టిపీలు కాలేషాని ఘనంగా సన్మానించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎల్టిపీలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన గూడూరి ఎరిక్షన్



యర్రగొండపాలెం (చైతన్యరథం): యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 29 మందికి రూ. 36.93 లక్షల సీఎం సహాయ నిధి చెక్కులను టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పంపిణీ చేశారు. పలు రకాల అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో వీరు చికిత్స పొందారు. ఆర్థికంగా అండగా నిలిచేందుకు సీఎంఆర్ఎఫ్ నిధి ఉపయోగపడుతోందని ఎరిక్షన్ బాబు అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సీఎం చంద్రబాబు నాయుడు, ఎరిక్షన్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

●విద్యుత్ శాఖ అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం

●వడ్డుపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వద్దకు రైతులకు ట్రాన్స్ ఫార్మర్లు పంపిణీ

●ప్రధాన్యత వారిగా రైతులకు ట్రాన్స్ ఫార్మర్లు అందుతాయన్న సునీత



రాప్తాడు (చైతన్యరథం): వ్యవసాయానికి ఎలాంటి అంతరాయాలు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను ఆదేశించారు. ఆత్మకూరు మండల పరిధిలోని వడ్డుపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద రైతులకు ఆమె విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను అందజేశారు. రైతులు ట్రాన్స్ ఫార్మర్ల కోసం దరఖాస్తు చేసుకోగా.. వారికి ఇటీవల మంజూరయ్యాయి. ఈ నేపథ్యంలో సబ్ స్టేషన్ వద్ద ఎమ్మెల్యే సునీత చేతుల మీదుగా రైతులకు ట్రాన్స్ ఫార్మర్ల మంజూరు ధ్రువీకరణ పత్రాలతో పాటు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను అందజేశారు. ఈకార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గత ఐదేళ్లలో రైతులు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల కోసం చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. దరఖాస్తు చేసుకుని సంవత్సరాలు గడుస్తున్నా.. మంజూరు కాకపోవడంతో పంటల సాగు నిలిచిపోయిందన్నారు. అందుకే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ లో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను మంజూరు చేయిస్తున్నామన్నారు. విద్యుత్ శాఖ అధికారులను కలిసి రైతులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా స్తంభాలు, వైర్, ఇతర సామాగ్రి వచ్చేలా చూస్తున్నామన్నారు. ఈ రెండేళ్లలోనే 4విద్యుత్ సబ్ స్టేషన్లు తీసుకుని రావడంతో పాటు రికార్డ్ స్థాయిలో ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు చేయించామన్నారు. పంటలు సాగు చేసే రైతులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది సహకరించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

## ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి




బనగానపల్లె (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సూచించారు. నేడు బనగానపల్లె మంత్రి క్యాంపు కార్యాలయంలో వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తులను మంత్రి స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం అభివృద్ధితో కూడిన సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అన్నారు. బాధితుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. న్యాయబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్ లో మాట్లాడి పరిష్కరించారు. ఈ అర్జీలు స్వీకరణ కార్యక్రమంలో ఆయా సమస్యలపై మంత్రి స్పందించిన తీరుతో బాధితుల నుంచి ఆనందం వ్యక్తం అవుతుంది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు.

## పదవీ విరమణ అనేది సేవకు ముగింపు కాదు



బొమ్మనహాళ్ (చైతన్యరథం): మండలంలోని ప్రజల సమస్యల పరిష్కారంలో తహసీల్దార్ మునివేలు అంకితభావంతో పనిచేసి రెవెన్యూ శాఖకు మంచి పేరు తీసుచ్చారని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కొనియాడారు. బొమ్మనహాళ్ తహసీల్దార్ మునివేలు పదవీ విరమణ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారం, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, ఇంటి పట్టాల మంజూరు, పొజిషన్ సర్టిఫికెట్ల జారీ వంటి అంశాల్లో ఆయన చురుకైన పాత్ర పోషించారని తెలిపారు. పదవీ విరమణ అనేది సేవకు ముగింపు కాదని, జీవితంలో మరో కొత్త అధ్యాయానికి ఆరంభమన్నారు.

## మతసామరస్యానికి నిలువెత్తు నిదర్శనం బారాషహీద్ దర్గా

● భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు, సర్వమత సామరస్యానికి ప్రతీకగా నెల్లూరు రొట్టెల పండుగ

●బారాషహీద్ దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): ప్రపంచంలోనే మతసామరస్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన పవిత్ర క్షేత్రం బారాషహీద్ దర్గా అని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మంగళవారం నెల్లూరులోని చారిత్రాత్మక బారాషహీద్ దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, దర్గా కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి బారాషహీదులను దర్శించుకుని దేశ ప్రజల సుఖశాంతులు, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచంలోనే మతసామరస్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన పవిత్ర క్షేత్రం బారాషహీద్ దర్గా అని పేర్కొన్నారు. భిన్న మతాలు, భిన్న సంప్రదాయాలు, భిన్న సంస్కృతులు కలిగిన ప్రజలు ఒకే వేదికపై కలుసుకుని పరస్పర గౌరవం, సోదరభావాన్ని చాటుకునే అపూర్వ ఆధ్యాత్మిక ఉత్సవం రొట్టెల పండుగ అని అన్నారు. భారతదేశం వైవిధ్యంలో ఏకత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన దేశమని, ఆ గొప్ప సంస్కృతికి ప్రతిబింబమే నెల్లూరులో జరిగే రొట్టెల పండుగ అని మంత్రి పేర్కొన్నారు. హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు, జైనులు, సిక్కులు తదితర అన్ని మతాలకు చెందిన భక్తులు ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా ఒకే చోట చేరి రొట్టెలను మార్చుకోవడం భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. శతాబ్దాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయం కేవలం ఆధ్యాత్మిక విశ్వాసానికి మాత్రమే పరిమితం కాకుండా, సర్వమత సౌభ్రాతృత్వానికి, సామాజిక ఐక్యతకు, మానవ విలువలకు ప్రతీకగా నిలుస్తోందన్నారు. మతం ఏదైనా మనుషులందరూ ఒక్కటేనని, పరస్పర ప్రేమ, గౌరవం, సహజీవనమే భారతీయతకు మూల సూత్రమని ఈ పండుగ ప్రపంచానికి చాటి చెబుతోందని తెలిపారు.

### ప్రతి ఏటా లక్షలాది భక్తులు రాక

ప్రతి ఏటా దర్గాపై ప్రగాఢ విశ్వాసంతో, స్వర్ణాల చెరువులో జరిగే రొట్టెల పండుగలో పాల్గొనేందుకు లక్షలాది మంది భక్తులు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి తరలివస్తున్నారని చెప్పారు. గతంలో కొన్ని వేల మంది భక్తులతో ప్రారంభమైన ఈ ఉత్సవం నేడు లక్షలాది మంది పాల్గొనే మహోత్సవంగా రూపాంతరం చెందడం ఈ పండుగ విశిష్టతకు నిదర్శనమన్నారు.

### బారాషహీద్ దర్గా అభివృద్ధికి కృషి

దివంగత ఆనం వివేకానంద రెడ్డి హయాం నుంచే బారాషహీద్ దర్గా అభివృద్ధికి తమ కుటుంబం కృషి చేస్తోందని, భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎన్డీఏ కూటమి నాయకులు, జిల్లా ప్రజాప్రతినిధుల సహకారంతో రొట్టెల పండుగ మరింత వైభవంగా నిర్వహించబడుతోందని పేర్కొన్నారు. ఈ గొప్ప సంప్రదాయం తరతరాల పాటు ఇలాగే కొనసాగుతూ మతసామరస్యానికి, జాతీయ ఐక్యతకు మార్గదర్శకంగా నిలవాలని మంత్రి ఆకాంక్షించారు.

## దాడులు, దౌర్జన్యాలను కూటమి ప్రభుత్వం ప్రోత్సహించదు : ఎంపీ బస్తిపాటి



కర్నూలు (చైతన్యరథం): జిల్లా ఆలూరు మండలం పెద్ద హోతూరు గ్రామంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ అంగన్వాడీ టీచర్ లేపాక్షమ్మను కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పరామర్శించారు.. ఆలూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలిని కలిసిన ఎంపీ నాగరాజు, ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన వీరేష్ అనే వ్యక్తి అసభ్య పదజాలంతో దూషించి అవమాన పరచడంతోనే ఆత్మహత్యకు యత్నించినట్లు లేపాక్షమ్మ ఎంపీకి తెలపగా, వీరేష్‌పై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని బాధితురాలికి తెలిపారు.. అనంతరం ఎస్.ఐ విజయ్‌తో మాట్లాడిన ఎంపీ ఘటనపై ఏపి సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారని ఆరా తీసి నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఎంపీ నాగరాజు గతంలోనూ గ్రామస్థులు వీరేష్ దౌర్జన్యాలను తన దృష్టికి తీసుకొచ్చారని, వీరేష్ వెనకాల ఎంతటి వారు ఉన్న అతనిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కూటమి ప్రభుత్వం దాడులు, దౌర్జన్యాలను ప్రోత్సహించదని, గ్రామాల్లో దాడులు, దౌర్జన్యాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు.

## వైసీపీ నేతలకు మామిడి రైతులు ఇప్పుడు గుర్తొచ్చారా? : చల్లా బాబురెడ్డి



పుంగనూరు (చైతన్యరథం): వైసీపీ హయాంలో ఏనాడు మామిడి రైతులను పట్టించుకోని జగన్ పార్టీ నేతలు ఇప్పుడు ఎక్కడలేని ప్రేమ మామిడి రైతులపై చూపించడం విడ్డూరంగా ఉందని... వైసీపీ హయాంలో మామిడి రైతులకు ఒక్క రూపాయి మేలు చేసినట్లు నిరూపించాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చల్లా బాబురెడ్డి సవాల్ చేశారు. 2019 నుండి 2024 వరకు అప్పటి వైసీపీ ప్రభుత్వంలో మామిడి రైతులు పెద్దఎత్తున నష్టపోయారని, నాడు తోతాపూరి మామిడిని రైతుల నుంచి వైసీపీ నాయకుడు పెద్దిరెడ్డి దౌర్జన్యంగా తన సొంత ఫ్యాక్టరీకి తోలుకోవడం నిజం కాదా? అని ప్రశ్నించారు. నాడు ఏ ఒక్క మామిడి రైతుకు గిట్టుబాటు ధర కల్పించలేదని, కనీసం ఒక్కరూపాయి కూడా రైతులకు సబ్సిడీ ఇచ్చిన పాపాన పోలేదన్నారు. నేడు మామిడి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్న వైసీపీ నాయకులు, భూమన కరుణాకర్‌రెడ్డి వైసీపీ హయాంలో గిట్టుబాటు ధర ఎందుకు కల్పించలేదని నిలదీశారు. వైసీపీ హయాంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా మామిడి, పాడి రైతులను పెద్దిరెడ్డి మోసం చేయడం నిజం కాదా? కనీస మద్దతు ధర లేకుండా చేసి ఈ రోజు రైతుల తరుపున పోరాటాలు చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రైతు కష్టాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కేజీ మామిడికి అధనంగా రూ.4లు సబ్సిడీ కల్పించారని... దీన్ని జీర్ణించుకోలేని వైసీపీ నాయకులు... తప్పుడు ఆరోణలు చేస్తూ ప్రజల్ని మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. చెప్పిన అబద్ధాలనే పదేపదే చెబుతున్న వైసీపీ నాయకులను 151 సీట్ల నుంచి 11 సీట్లకు దించేశారని ఈసారి ఆ 11 సీట్లు కూడా రావని వ్యాఖ్యానించారు.

## రాయల్ సీమగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎంపీ శబరి

కడప (చైతన్యరథం): ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులకు ముహూర్తం ఖరారైంది. జులై 3న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారికంగా నిర్మాణ పనులను ప్రారంభించనున్నట్లు నంద్యాల ఎంపీ శబరి తెలిపారు. కడప స్టీల్ ప్లాంట్ రాయలసీమ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్న ఆమె, మాటలకే పరిమితం కాకుండా చేతల్లో చూపించే ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ నిర్మాణంలో కనీసం కాంపౌండ్ వాల్ కూడా నిర్మించలేదని విమర్శించారు. 2018 డిసెంబర్ 27న అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడే కడప స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. రాయలసీమపై వెనుకబడిన ప్రాంతం అనే ముద్రను తొలగించి, 'రాయల్ సీమ'గా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆమె చెప్పారు. హార్టికల్చర్, ఎలక్ట్రానిక్స్, పరిశ్రమల హబ్‌గా రాయలసీమను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందన్నారు.




# తెలుగును బతికించుకుందాం

## మాతృ భాష సంరక్షణకు నడుంబిగిద్దాం

## 'టాంటెక్స్' సాహిత్య వేదికపై భాషాభిమానుల పిలుపు

## డాలస్‌లో ఘనంగా 'నెల నెలా తెలుగు వెన్నెల' 227వ సదస్సు

**డాలస్:** అమెరికాలోని డాలస్ నగరంలో ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం (TANTEX) సాహిత్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన 'నెల నెలా తెలుగు వెన్నెల' 227వ సాహిత్య సదస్సు ఆదివారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న పారుపల్లి కోదండరామయ్య 'తెలుగదేల యన్న' అనే అంశంపై ప్రసంగించారు. తెలుగు భాష ఎదుర్కొంటున్న సవాళ్లు, ఆధునిక జీవనశైలి ప్రభావం, పెరుగుతున్న ఆంగ్ల పదాల వినియోగం వల్ల అచ్చమైన తెలుగు పదాలు క్రమంగా కనుమరుగవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

సంస్థ సమన్వయకర్త దయాకర్ మాడా స్వాగత వచనాలు పలుకుతూ సాహిత్య వేదిక గత 19 ఏళ్లుగా ప్రతినెలా మూడో ఆదివారం క్రమం తప్పకుండా సాహిత్య కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. మూడేళ్లుగా ఈ కార్యక్రమ నిర్వహణ తనకెంతో తృప్తినివ్వడమే కాక ఎంతోమంది సాహితీ ఉద్దండులతో సాన్నిహిత్యాన్ని కలిగించిందని పేర్కొన్నారు.

తొలుత 'మహా గణపతిం మనసా స్మరామి' ప్రార్థన గేయాన్ని చిరంజీవులు సాహితీ వేముల, సింధు వేముల వీనుల విందుగా ఆలపించి సదస్సును ప్రారంభించారు. ప్రముఖ కవి కీ.శే. వడ్డేపల్లి కృష్ణ రాసిన 'నెల నెలా తెలుగు వెన్నెల' గీత విశిష్టతను కొనియాడి రికార్డు చేసిన సుమధుర గీతాన్ని శ్రోతలకు మరోసారి వినిపించారు. ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్న నాన్న పండుగ (ఫాదర్స్ డే) సందర్భాన్ని పురస్కరించుకుని 'నాన్నెందుకో వెనుకబడ్డాడు' అనే కవితను సంస్థ సమన్వయకర్త దయాకర్ మాడా చదివి వినిపించారు.

ముఖ్య అతిథి పారుపల్లి కోదండరామయ్య మాట్లాడుతూ... గత కొంతకాలంగా ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరితో తెలుగు భాష అంతరిస్తున్న ఛాయలు మన కళ్లముందు ఆవిష్కృతమవుతున్నాయని తెలిపారు. ఈ విషయాన్ని యునెస్కో గణాంకాలతో సహా వివరించిందన్నారు. మన గ్రామీణ ప్రాంతాల్లో కాలానుగుణంగా అందుబాటులో ఉండే తాటి ముంజలు, సీమ చింతకాయలు, జామ కాయలు, కలే కాయలు... వంటి వృక్ష ఆధారిత ఫలాలు, మన పూర్వీకుల నుంచి పండుగల సమయంలో తయారుచేస్తున్న ఆవిరి కుడుములు వంటి పిండి వంటలు, ఇంటి ముంగిట ముగ్గులు వేసి అందంగా అలంకరించడానికి సాయపడే తంగేడు పూలు వంటివి పశ్చిమ దేశాల వారికి తెలియకపోవడంతో ఇక్కడ పెరిగిన మన వారసులకు ఆ తెలుగు పేర్ల పదాలు తెలిసే అవకాశమే లేదన్నారు. సరికొత్త ఆంగ్ల పదాల ప్రభావం, సామాజిక మార్పులతో మన తెలుగు భాషలోని ఎన్నో అచ్చమైన, అర్థవంతమైన పదాలు కనుమరుగవుతున్నాయని అత్యంత ఆవేదనతో పేర్కొన్నారు.

మనం బంధువులను పిలిచే సమయంలో ఉపయోగించే నాయన, అయ్య, తల్లి, అమ్మ, అవ్వ, అత్త, అత్తయ్య, తోడికోడలు, మేనమామ, మామయ్యలకు బదులు మమ్మీ, డాడీ, ఆంటీ, అంకుల్ వంటి పిలుపులే ఎక్కువగా వినిపిస్తున్నాయని చెప్పుకొచ్చారు. తమిళనాడు, కేరళం, నాగాలాండ్, మిజోరాం వాసులు తమ మాతృభాషకు ప్రాధాన్యం ఇస్తుండగా.... మన తెలుగు భాషా రాష్ట్రాల పాలకుల అలసత్వం కారణంగా తెలుగుకు ఆ ప్రాధాన్యం దక్కట్లేదని వాపోయారు. ఇక నుంచి ఇక్కడ కొన్ని తెలుగు పదాలను ఆంగ్ల భాషా పదాలకు బదులుగా వాడతామని, న్యాయస్థానాలు సహా అన్ని శాఖల ఉత్తర్వుల్లోనూ తెలుగును విధిగా వాడాలని విజ్ఞాపనను ఈ-మెయిల్ ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాల పాలకులకు, ఇంకా అధికారులకు అభ్యర్థనలు పంపుతామని అందరితోనూ ప్రమాణం చేయించారు. మాతృ భాష సంరక్షణకు నడుంబిగిద్దాం వక్తలు పిలుపునిచ్చారు.

పారుపల్లి కోదండరామయ్య తెలుగు భాషా ఉద్యమం చేపట్టిన నాటి నుంచీ వారిని స్ఫూర్తిగా చేసుకుని తెలుగు భాషను చిన్న పిల్లలకు నేర్పిస్తున్నామని గోవర్ధనరావు నిడిగంటి పేర్కొన్నారు. వయసును కూడా లెక్క చేయకుండా తెలుగు భాషను బతికించడానికి అలుపెరుగని పోరాటం చేస్తున్న పారుపల్లి కోదండరామయ్యపై తాను రాసిన స్వీయకవితను చదివి వినిపించారు. సాహితీప్రియుల నందరినీ భాగస్వాములను చేస్తూ గత 96 మాసాలుగా నిరాటంకంగా నిర్వహిస్తున్న డాక్టర్ నరసింహారెడ్డి ఊరిమిండి ధారావాహిక 'మన తెలుగు సిరిసంపదలు' కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. పర్వదినమైనా సరే స్థానిక సాహితీమిత్రులు ప్రత్యక్షంగాను, జూమ్‌లోను పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం వహించి సభను జయప్రదం చేశారు.

కార్యక్రమంలో సంస్థ పూర్వ అధ్యక్షుడు ప్రసాద్ తోటకూర, సుబ్రహ్మణ్యం జొన్నలగడ్డ, నరసింహారెడ్డి ఊరిమిండి, సతీశ్ బండారు, చినసత్యం వీర్నపు, రాజారెడ్డి, ప్రస్తుత కార్యవర్గ సభ్యులు పవన్ నర్రా, కమలాకర్ దేవరకొండ పాల్గొన్నారు. వీరితో పాటు ప్రొఫెసర్ పుదూరు జగదీశ్వరన్, చంద్రహాస్ మద్దుకూరి, అనంత్ మల్లవరపు, లెనిన్ బండ, లెనిన్ వేముల, కిరణ్మయి గుంట, డాక్టర్ బల్లూరి ఉమాదేవి, విజయ మామునూరి, గోవర్ధనరావు నిడిగంటి, డాక్టర్ ఇస్మాయిల్ వంటి అనేకమంది సాహితీప్రియులు పాల్గొని వీక్షించడంతో విజయవంతమైంది. ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం తరపున దయాకర్ మాడ... ముఖ్య అతిథికి సన్మాన పత్రం చదివి వినిపించి సన్మానించారు. వందన సమర్పణ గావించిన దయాకర్ మాడ.. సంస్థ పూర్వ అధ్యక్షులకు, సంస్థ ఔన్నత్యానికి ఆర్థికంగా సహకరిస్తున్న దాతలకు, ఇంకా కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.






# భాషకు బలం... అప్యాయతకు సంకేతం

**డాలస్ (టెక్సాస్):** తానా సంస్థ సాహిత్య విభాగం 'తానా ప్రపంచ సాహిత్య వేదిక' ఆధ్వర్యంలో 'అచ్చ తెలుగు తిట్లు' అనే అంశంపై 93వ అంతర్జాల సమావేశం ఉల్లాసంగా జరిగింది. ఆరు సంవత్సరాలకు పైగా 'నెలనెలా తెలుగు వెలుగు' పేరిట ప్రతినెలా చివరి ఆదివారం సాహిత్య వేదిక అంతర్జాతీయ అంతర్జాల దృశ్య సమావేశాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. కార్యక్రమానికి నేతృత్వం వహించిన తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకుడు డాక్టర్ ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ... "తెలుగు భాషలో అనాదిగా తిట్లు ఒక భాగంగా ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో, స్నేహితుల మధ్య వాడే కొన్ని పదాలు బయటి వారికి కఠినంగా అనిపించినా అవి అక్కడ వారి ఆప్యాయతకు, గాఢమైన సంబంధాలకు సంకేతాలుగా ఉంటాయి. 'కన్యాశుల్కం' వంటి నాటకాల్లో, పాత సినిమాల్లో వాడిన సరదా తిట్లు సునిశితమైన హాస్యాన్ని పంచాయి. వీధి భాషలో, గ్రామీణ సంభాషణల్లో తిట్లు అలవోకగా, సహజంగా జాలువారుతుంటాయి. అయితే అవి మోతాదు మించితే బూతులుగా పరిణమిస్తాయి. ప్రస్తుతం రాజకీయంలో కొంతమంది నాయకులు ఒకరిని మించి ఒకరు బూతులు తిట్టుకుంటూ సమాజంలో జుగుప్సాకర వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. కాబట్టి వాడే భాష పట్ల జాగ్రత్త అవసరం" అని అభిప్రాయపడ్డారు.

### తిట్ల దండకం చదివిన జొన్నవిత్తుల

ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలుగు వేద కవి, సినీ గీత రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ.. తానా ప్రపంచ సాహిత్య వేదిక ఇంతవరకు నిర్వహించిన సమావేశాలన్నీ ఒక ఎత్తు అయితే, ఈ 'తిట్ల సమావేశం' మరో ఎత్తు అంటూ నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. రామాయణ, భారత, భాగవతాల్లో అనేక సందర్భాల్లో ప్రయోగించిన తిట్లతో పాటు.. ఆయన స్వయంగా రాసిన

## 'తానా' వేదికగా తిట్ల దండకంపై అంతర్జాల సమావేశం



'తిట్ల దండకం', తిట్ల పద్యాలు, పాటలు, పేరడీలను గానం చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తిట్టేవాడికి బీపీ తగ్గుతుందని, తిట్టించుకున్నవాడికి బీపీ పెరుగుతుందని చమత్కరించారు. తెలుగు భాష ఉన్నంతవరకు తిట్లు ఉంటాయని, తిట్లు భాషకు బలమని, అయితే వాడే సమయం, సందర్భం చూసుకోవడం చాలా అవసరమన్నారు.

మరో ముఖ్య అతిథి, ప్రముఖ రచయిత, నటుడు తనికెళ్ల భరణి మాట్లాడుతూ.. తిట్లు ప్రాంతాలను బట్టి మారుతూ, వివిధ యాసలతో వినోదాన్ని అందిస్తాయని చెప్పారు. ప్రముఖ రచయిత ప్రొఫెసర్ జీఎస్ మోహన్ రాసిన 'జానపద తిట్లు' తనకు ఎంతో నచ్చిన గ్రంథమని చెప్తూ, ఆ పుస్తకాన్ని చూపిస్తూ అందులోని కొన్ని తిట్లను తనదైన శైలిలో వినిపించి నవ్వులు కురిపించారు.

విశిష్ట అతిథిగా పాల్గొన్న బెంగళూరు విశ్వవిద్యాలయం విశ్రాంత తెలుగు శాఖాధ్యక్షుడు, కన్నడ-తెలుగు భాషల్లో ఎన్నో గ్రంథాలను రచించిన ఆచార్య జీఎస్ మోహన్ మాట్లాడుతూ... అన్ని భాషల్లోనూ తిట్లు ఉన్నాయని, వివిధ భాషలు, ప్రాంతాల్లో వాడే తిట్లను ఎంతో శ్రమించి సేకరించానని చెప్పారు. జానపదులు వాడిన తిట్లతో 1980ల్లోనే తాను రాసిన గ్రంథం ఎంతో ఆదరణ పొందడం సంతోషంగా ఉందంటూ ఆయా ప్రాంతాల తిట్లను వినిపించారు.

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం విశ్రాంత తెలుగు ఆచార్యులు డాక్టర్ డి.విజయలక్ష్మి మాట్లాడుతూ... తిట్లపై ఒక డిప్లొమా పొందాక, పరిశోధనాత్మక దృష్టితో ఒక సిద్ధాంత వ్యాసం రాయాలనే ఆలోచనతో విద్యార్థులను ప్రోత్సహించినా ఎవరూ ముందుకు రాలేదన్నారు. తిట్లు, వాటి పుట్టుపూర్వోత్తరాలను ఎన్నో ఉదాహరణలతో ఆమె విశదీకరించారు.

రచయిత ముత్తేవి రవీంద్రనాథ్ తెలుగు సాహిత్యంలో వివిధ సందర్భాల్లో వాడిన తిట్లను, వాటి మూలాలను, వ్యుత్పత్తి అర్థాలను ఎంతో లోతైన విశ్లేషణతో చేసిన ప్రసంగం ఆకట్టుకుంది. అనాడు తెనాలి రామకృష్ణ వాడిన తిట్లు మొదలుకొని నేటి జనసామాన్యంలో ఉన్న తిట్ల వరకు ఎన్నో ఉదాహరణలు ఇస్తూ సాగిన ఆయన ప్రసంగం ఒక పరిశోధనా పత్రంలా సాగి సమావేశానికి ప్రామాణికతను చేకూర్చింది.

తానా ప్రపంచ సాహిత్య వేదిక సమన్వయకర్త చిగురుమళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. తిట్ల మీద ఇంత సుదీర్ఘంగా ఒక సమావేశం జరగడం బహుశా ఇదే మొదటిసారి అయి ఉంటుందన్నారు. పాల్గొన్న వక్తలందరూ ఎన్నో అరుదైన, విలువైన అంశాలను స్పృశించి ఈ 'తెలుగుతిట్ల సమావేశానికి' శోభను చేకూర్చారని చెబుతూ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# సీషెల్స్ నేతలకు మోదీ అపురూప బహుమతులు



**- ఇత్తడి తాబేలు, మహేశ్వరి సిల్క్ శాలువా, కాంచీపురం స్కార్ఫ్**

ఇటీవల సీషెల్స్‌లో మూడు రోజులు పర్యటించిన ప్రధాని నరేంద్ర మోదీ అక్కడి నేతలకు భారత సంస్కృతి, హస్తకళా నైపుణ్యాన్ని ప్రతిబింబించేలా పలు బహుమతులు ఇచ్చారు. సీషెల్స్ అధ్యక్షుడికి ఇత్తడి తాబేలును గిఫ్ట్ ఇచ్చారు. దీనిని భారత దేశపు ఇత్తడి నగరంగా ప్రసిద్ధి చెందిన ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్ లో తయారు చేశారు. ప్రథమ మహిళ వెరోనిక్ హెర్మినికి మహేశ్వరి సిల్క్ శాలువాను, ఒక బిద్రీవేర్ పెట్టెను మోదీ బహూకరించారు. మధ్యప్రదేశ్‌లోని మహేశ్వర్‌లో తయారయ్యే ఈ మహేశ్వరి సిల్క్ శాలువాను పట్టు, పత్తి దారాలను మిళితం చేసి రూపొందించారు. బిద్రీవేర్ పెట్టెలకు కర్ణాటకలోని బీదర్ ప్రసిద్ధి చెందింది. నల్లగా ఆక్సీకరణం చెందిన జింక్.. రాగి మిశ్రమ లోహంతో దీనిని రూపొందిస్తారు. సీషెల్స్ ఉపాధ్యక్షుడు సెబాస్టియన్ పిళ్ళైకి సిక్కింలో తయారైన ఒక ఆర్కిడ్ కళా చిత్రాన్ని మోదీ బహుమతిగా ఇచ్చారు. ఇది సిక్కింలో లభ్యమయ్యే ఆర్కిడ్ జాతి పుష్పాలతో రూపొందించిన నెమలి చిత్రం. ఈ చిత్రానికి దౌత్యపరమైన సంబంధం కూడా ఉంది. నెమలి భారత జాతీయ పక్షి కాగా.. ఆర్కిడ్ సీషెల్స్ జాతీయ పుష్పం.

సీషెల్స్ ఉపాధ్యక్షుడి సతీమణికి మోదీ కాంచీపురం స్కార్ఫ్‌ను బహుమతిగా ఇచ్చారు. ముదురు మెరూన్ రంగులో ఉన్న ఈ స్కార్ఫ్‌పై బంగారు జరీతో ఆలయ వాస్తుశిల్పాలను రూపొందించారు. సీషెల్స్ జాతీయ అసెంబ్లీ స్పీకర్ అజారెల్ ఎర్నెస్టాకి తోడా ఎంబ్రాయిడరీ శాలువాను బహూకరించారు. దీనిని తమిళనాడులోని నీలగిరి కొండల్లో ఉండే తోడా తెగ ప్రజలు తయారుచేస్తారు. సంప్రదాయ నేత పద్ధతిని ఉపయోగించి.. తెల్లటి కాటన్ వస్త్రంపై ఎంబ్రాయిడరీతో ఈ చేనేత వస్త్రాన్ని రూపొందించారు.

# అది ఆపరేషన్ ఫడ్నవీస్..



మహారాష్ట్ర రాజకీయాల్లో ఫిరాయింపుల పర్వం కొనసాగుతూనే ఉంది. ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన (యూబీటీ) వర్గానికి చెందిన ఆరుగురు ఎంపీలు ఇటీవల శిందే వర్గంలో చేరిపోగా.. తాజాగా ఓ ఎమ్మెల్సీ కూడా అదే బాటలో వెళ్లారు. అంతే కాకుండా అధికార కూటమి మహాయుతి తరపున మండలి డిప్యూటీ ఛైర్మన్ పదవికి నామినేషన్ దాఖలు చేశారు. తాజా పరిణామాలపై ఉద్ధవ్ కుమారుడు ఆదిత్య ఠాక్రే స్పందిస్తూ.. ఈ ప్రభావం పార్టీపై ఏమాత్రం ఉండబోదన్నారు. ప్రతిపక్ష నాయకులను ప్రలోభపెట్టే ఈ ప్రయత్నం 'ఆపరేషన్ టైగర్' కాదని.. అది 'ఆపరేషన్ దేవేంద్ర ఫడ్నవీస్' అని విమర్శించారు.

తనకు సన్నిహితుడిగా పేరున్న ఎమ్మెల్సీ సచిన్ అహిర్ పార్టీ మారటంపై ఆదిత్య ఠాక్రే స్పందిస్తూ.. అన్ని పదవులు పొందిన ఆయన స్వప్రయోజనాల కోసమే పార్టీని వీడుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న వాళ్లు అన్ని వ్యవస్థలపై దాడి చేస్తున్నారని దుయ్యబట్టిన సచిన్ అహిర్.. కొన్ని రోజులు కూడా గడవక ముందే వాళ్ల పక్కన కూర్చుంటున్నారని విమర్శించారు. అహిర్ వెళ్లిపోవడం వల్ల తమ పార్టీకి ఎటువంటి నష్టం ఉండదన్నారు.

శివసేన (యూబీటీ)కి చెందిన ఆరుగురు ఎంపీలు తమ పార్టీలో చేరినట్లు శివసేన అధినేత, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందే ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిని ఆపరేషన్ టైగర్‌గా పేర్కొంటూ.. అది అధికారికంగా పూర్తయిందని చెప్పారు. దీంతో తీవ్ర కష్టాల్లో కూరుకుపోయిన శివసేన (యూబీటీ)కి మరో ఎమ్మెల్సీ షాక్ ఇచ్చారు. అంతేకాదు.. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్, డిప్యూటీ సీఎం ఏక్నాథ్ శిందేల సమక్షంలో మండలి డిప్యూటీ ఛైర్మన్ పదవికి నామినేషన్ దాఖలు చేశారు.

## ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించిన జనరల్ ధీరజ్ సేథ్



భారత సైన్యానికి నూతన అధిపతిగా జనరల్ ధీరజ్ సేథ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. దేశ 31వ సైన్యాధిపతిగా ఆయన బాధ్యతలు చేపట్టారు. జనరల్ ఉపేంద్ర ద్వివేది స్థానంలో.. ధీరజ్ సేథ్ బాధ్యతలు స్వీకరించారు. ఆర్మోర్డ్ కార్ప్స్ (ట్యాంక్ రెజిమెంట్) విభాగం నుంచి ఆర్మీ చీఫ్ పదవిని అధిష్ఠించిన 7వ అధికారిగా ధీరజ్ సేథ్ రికార్డు సృష్టించారు. సౌత్ బ్లాక్ లాన్స్‌లో సైనిక సంప్రదాయాల మధ్య అధికారికంగా కొత్త ఆర్మీ చీఫ్ బాధ్యతలు స్వీకరించారు. 1986లో ఆర్మోర్డ్ కార్ప్స్‌లో కమిషన్డ్ అధికారిగా జనరల్ ధీరజ్ సేథ్ ప్రస్థానం ప్రారంభించారు.

జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద నిరోధక దళానికి కమాండర్‌గా పనిచేసిన సుదీర్ఘ అనుభవం ఆయనకు ఉంది. సైన్యంలో కీలకమైన సదరన్ కమాండ్, సౌత్ వెస్ట్రన్ కమాండ్.. రెండింటికీ ఆర్మీ కమాండర్‌గా ధీరజ్ సేథ్ వ్యవహరించారు. రక్షణ విభాగంలో ప్లానింగ్, కేపబిలిటీ డెవలప్‌మెంట్‌లో విశేష అనుభవం.. సైన్యం ఆధునికీకరణపై ప్రత్యేక దృష్టి సారించారు.

## తొలి ప్రైవేట్ రాకెట్ ప్రయోగం

**- షార్‌లో స్కైరూట్ ఏర్పాట్లు**



భారత ప్రైవేట్ అంతరిక్ష రంగంలోని హైదరాబాద్ అంకుర సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్ మరో మైలు రాయిని చేరుకుంది. శ్రీహరికోటలోని ఇస్రో ఫస్ట్ లాంచ్ ప్యాడ్ వద్ద విక్రమ్-1 రాకెట్ మొదటిదశను విజయవంతంగా అమర్చింది. ఇది తొలి ప్రైవేట్ ఆర్బిటల్ రాకెట్. ప్రైవేట్‌గా రూపొందించిన దీనిని ఇస్రో ఫస్ట్ లాంచ్ ప్యాడ్‌పై అమర్చడం ఇదే మొదటిసారి. ఇందుకు సంబంధించిన చిత్రాలను స్కైరూట్ 'ఎక్స్'లో షేర్ చేసింది. ఒక్కో భాగం చొప్పున విక్రమ్-1 రూపుదిద్దుకుంటోందని స్కైరూట్ తెలిపింది. ప్రతి దశను జాగ్రత్తగా అమర్చి, ప్రయోగానికి సిద్ధంగా ఉంచినట్లు వెల్లడించింది. స్కైరూట్ ఏరోస్పేస్ కొన్ని రోజుల్లో తన తొలి కక్ష్య ప్రయోగాన్ని విక్రమ్-1 రాకెట్తో చేపట్టనుంది. చిన్న ఉపగ్రహాలను భూమికి సమీప కక్ష్యలోకి తీసుకువెళ్లడానికి దీనిని రూపొందించారు.

## స్కూల్ బస్సుపై పడిన చెట్టు

***- విద్యార్థి మృతి, పలువురికి గాయాలు***



పాఠశాల బస్సుపై చెట్టు విరిగిపడడంతో ఓ విద్యార్థి ప్రాణాలు కోల్పోయిన ఘటన ముంబయిలోని చెంబూర్‌లో మంగళవారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో గాయపడిన పదిమంది విద్యార్థులను ఆస్పత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. ఘటన జరిగిన సమయంలో బస్సులో మొత్తం 18మంది విద్యార్థులు ప్రయాణిస్తున్నట్లు పేర్కొన్నారు. మరో విద్యార్థి చెట్టు కొమ్మకు, బస్సుకు మధ్యలో చిక్కుకుపోవడంతో.. అత్యవసర సహాయక బృందాలు శ్రమించి బయటకు తీశాయి. గతంలో కూడా ఈ ప్రాంతంలో ఓ స్కూల్ బస్సుపై చెట్టు విరిగిపడిందని స్థానికులు పేర్కొన్నారు. కొమ్మలను తొలగించాలని కోరుతూ మున్సిపల్ కార్పొరేషన్‌కు పలుమార్లు లేఖలు రాసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.

## అసోం పోలీసుల భారీ ఆపరేషన్ 37 కిలోల బంగారం పట్టివేత

బంగారం స్మగ్లింగ్‌పై నిఘా వేసిన అసోం పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టి అర్ధరాత్రి అక్రమంగా తరలిస్తున్న 37 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ దాదాపు రూ.55 కోట్లకు పైనే ఉంటుందని పోలీసులు వెల్లడించారు. బహుశా అసోం పోలీస్ చరిత్రలోనే ఇంత పెద్ద మొత్తంలో బంగారం సీజ్ చేసిన ఘటన ఇదే కావొచ్చని డీసీపీ శాంభవి మిశ్రా తెలిపారు. దీనికి సంబంధించి గువాహటిలో అక్షయ్ బన్సోడే (32) అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. "బంగారం అక్రమ రవాణాపై నిఘా వర్గాల నుంచి సమాచారం అందడంతో ఈ ఆపరేషన్ చేపట్టాం. 24 క్యారెట్ల బంగారు కడ్డీలతో పాటు దాదాపు 13 గ్రాముల బరువు ఉన్న వెండి ముక్కలు స్వాధీనం చేసుకున్నాం" అని ఆమె తెలిపారు. ఈ ముఠాకు అంతర్జాతీయ గోల్డ్ స్మగ్లింగ్ ముఠాతో సంబంధం ఉన్నట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. ఇదొక భారీ అంతర్జాతీయ స్మగ్లింగ్ ముఠాకు సంబంధించినదిగా తెలుస్తోందని పోలీసులు తెలిపారు. బన్సోడే గతంలో మూడుసార్లు 20 కిలోల బంగారాన్ని అక్రమంగా తరలించాడని, తాజాగా నాలుగోసారి తరలిస్తుండగా పట్టుబడినట్లు పేర్కొన్నారు.



## చైనా చొరబాట్లపై మీడియాలో కథనాలు: తోసిపుచ్చిన సైన్యం



చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్‌ఏ) అరుణాచల్ ప్రదేశ్‌లో చొరబాట్లకు పాల్పడిందని, అక్కడ సైనిక శిబిరాలను ఏర్పాటు చేసిందంటూ ప్రచారంలో ఉనకన కథనాలను భారత సైన్యం తోసిపుచ్చింది. ఆ కథనాల్లో ఎలాంటి వాస్తవం లేదని స్పష్టం చేసింది. "అదంతా ఎలాంటి ఆధారం లేకుండా జరుగుతోన్న అసత్య ప్రచారం" అని వెల్లడించింది. మీడియా కథనాల ప్రకారం.. అరుణాచల్ ప్రదేశ్‌లోని తక్సింగ్ ప్రాంతంలోని నాహ్ ట్రైబల్ గ్రూప్‌నుకు చెందిన నాహ్ వెల్ఫేర్ సొసైటీ .. ప్రభుత్వ అధికారులకు గతంలో ఒక వినతి పత్రాన్ని సమర్పించింది. భారత్-చైనా సరిహద్దు సమీపంలో పీఎల్ఎ శిబిరాలను ఏర్పాటు చేసిందని అందులో ఆరోపించింది. గత 10-15 సంవత్సరాలుగా చైనా సైనికులు తక్సింగ్ సరిహద్దు వెంట చొరబాట్లను క్రమంగా విస్తరిస్తున్నారని పేర్కొంది. వేట, పశువుల మేత, అటవీ ఉత్పత్తుల సేకరణ కోసం స్థానికులు ఉపయోగించే ప్రదేశాల్లో రోడ్లు, వంతెనలు, సైనిక శిబిరాలను నిర్మించారని ఆరోపించింది. ఆ ప్రాంతాల పేర్లను ప్రస్తావించింది. భారత సరిహద్దు ప్రాంతాల్లో చైనా కార్యకలాపాలు మరింత విస్తరించకుండా నిరోధించేలా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని కోరింది. ఈ వినతి పత్రాన్నే మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలోనే ఆర్మీ స్పందన వచ్చింది. ఇటీవల బీజింగ్ లో భారత్-చైనా సరిహద్దు వ్యవహారాలకు సంబంధించిన సమావేశం జరిగింది. రెండు దేశాల మధ్య నిర్మాణాత్మక చర్చలు జరిగాయని విదేశాంగ శాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే మీడియా కథనాలు రావడం గమనార్హం.

# అడ్డుకుంటే చేతులు నరికేస్తాం

**- సింధు జలాలపై పాక్ పిచ్చి ప్రేలాపనలు**



సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ పక్కనబెట్టడంతో పాకిస్థాన్ ఉక్కిరిబిక్కిరవుతోంది. ఈ ఒప్పందం విషయంలో యుద్ధానికైనా సిద్ధమేనంటూ ఇటీవల కవ్వింపులకు పాల్పడిన దాయాది..తాజాగా మరోసారి భారత్‌పై తన అక్కసును వెళ్లగక్కింది. ఈ సింధూ జలాలను నియంత్రిస్తున్న చేతులను ఇస్లామాబాద్ నరికి వేస్తుందంటూ ఆ దేశ వాతావరణ మార్పుల శాఖ మంత్రి ముసాదిక్ మాలిక్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. భారత్ తమ నీటి సరఫరాను నియంత్రించడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఇస్లామాబాద్ నీటి హక్కులకు భంగం వాటిల్లితే మాత్రం తీవ్ర పరిణామాలు ఉంటాయని పాక్ మంత్రి హెచ్చరించారు. పొరుగు దేశ ప్రధాని నియంత్రణలో ఈ సింధూ జలాలు ఉన్నాయని పేర్కొన్నారు. పాకిస్థాన్‌కు ఒక్క నీటి చుక్కను కూడా ఇవ్వబోమని ఆయన ప్రకటించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. సోమవారం ఇస్లామాబాద్‌లో సమాచార శాఖ మంత్రి అత్తావుల్లా తారర్‌తో కలిసి నిర్వహించి విలేకర్ల సమావేశంలో మంత్రి ముసాదిక్ మాలిక్ ఈ వ్యాఖ్యలు చేశారు. పాక్ మరో మంత్రి అట్టావుల్లా తరార్ మాట్లాడుతూ.. నీటి అంశం తమ దేశ జాతీయ భద్రతలో కీలక భాగమని పేర్కొన్నారు. సింధూ జలాల ఒప్పందం చట్టబద్ధంగా అమల్లోనే ఉందని, దాన్నెవరూ రద్దు చేయలేరంటూ అక్కసు వెళ్లగక్కారు. ఈ మేరకు స్థానిక పత్రిక డాన్ మంగళవారం వెల్లడించింది.

సింధు, దాని ఉపనదుల జలాలను పంచుకోవడానికి ప్రపంచబ్యాంకు మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్థాన్ల మధ్య 1960లో ఒప్పందం జరిగింది. అయితే, పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఈ ఒప్పందాన్ని నిలిపివేస్తున్నట్లు భారత్ స్పష్టం చేసింది. 2028 జూన్ నాటికి సింధు నదీ జలాల ప్రవాహాన్ని పాకిస్థాన్‌కు పూర్తిగా నిలిపివేయవచ్చని భారత జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ఇటీవల ఓ కార్యక్రమంలో వ్యాఖ్యానించారు.

సింధూ జలాలు నిలిచిపోవడంతో పాకిస్థాన్ తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటోంది. ఆ దేశ వ్యవసాయంలో దాదాపు 80 శాతం మేర సింధు జలాలపైఆధారపడిఉంది. ఈ నీరు లేకపోవడంతో వ్యవసాయ రంగం ఆపదలో పడింది. ఈ నేపథ్యంలోనే పాక్ మంత్రులు దీనిపై స్పందిస్తూ.. భారత్‌పై ఆరోపణలు చేస్తున్నారు. నీటి సరఫరాను అడ్డుకునే విధంగా భారత్ చర్యలు తీసుకుంటోందని తమకు అనిపిస్తే, సైనిక చర్యలకూ వెనకాడబోమని ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ హెచ్చరించారు.

**భారత్ - అమెరికా ద్వైపాక్షిక సంబంధాలకు..**

# మోదీ, ట్రంప్ స్నేహమే మూలస్తంభం



భారత్ – అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు ఇరు దేశాధినేతల స్నేహం మూలస్తంభం అని యూఎస్ రాయబారి సెర్గియో గోర్ అన్నారు. వాషింగ్టన్ వేదికగా ఇరు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సులో పాల్గొన్న ఆయన.. ప్రధాని మోదీ– అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బంధాన్ని ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన ఓ సంఘటనను గుర్తుచేసుకున్న ఆయను. ప్రధాని మోదీకి ఓసారి ట్రంప్ ఉదయం ఆరు గంటలకే ఫోన్ చేయాలనుకున్నట్లు తెలిపారు. రెండు నెలల కిందట మియామిలో యూఎఫ్‌సీ ఈవెంట్ జరిగింది. ఆ సమయంలో నేను అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పక్కనే ఉన్నాను. వేదిక పక్కన మేం మాట్లాడుకుంటూ ఉండగా.. మోదీ కి కాల్ చేద్దాం’ అని ట్రంప్ అన్నారు. ఇప్పుడు భారత్‌లో సమయం ఉదయం 6 గంటలు’ అని నేను చెప్పా. దానికి అధ్యక్షుడు బదులిస్తూ... ‘ఏం ఫర్వాలేదు. ఆయన (మోదీ) నిద్రలేచే ఉంటారు. ఎక్కువ సేపు పడుకోరు.. ఆయనకు నేనంటే ఇష్టం’ అని అన్నారు. ఆ తర్వాత ట్రంప్ వేదికపైకి వెళ్లాల్సి రావటంతో మోదీతో కాల్‌ను మరుసటి రోజుకు షెడ్యూల్ చేశారు. అయితే, ఈ సంఘటన వారిద్దరి మధ్య మైత్రిని చాటిచెబుతుంది. ఎవరితోనైనా స్నేహం చేస్తే.. ప్రతిదాన్నీ షెడ్యూల్ చేసుకోవాల్సిన అవసరం లేదని ట్రంపును చూశాక నాకనిపించింది. మోదీ ఆయనకు గొప్ప స్నేహితుడు” అని సెర్గియో గోర్ వెల్లడించారు. అలాగే ట్రంప్‌నకు భారత్‌పై ప్రత్యేక అభిమానం ఉందని, మోదీతో ఆయన సంబంధం ఇతర ప్రపంచ నేతలతో పోలిస్తే భిన్నంగా ఉంటుందన్నారు. అలాగే భారత్ పర్యటన జ్ఞాపకాలను ట్రంప్ తరచూ గుర్తు చేసుకుంటారని గోర్ తెలిపారు.

భారత ప్రధాని నరేంద్ర మోదీని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన స్నేహితుడు అంటూ ప్రపంచ వేదికలపై ఇప్పటికే పలుమార్లు చెప్పిన సంగతి తెలిసిందే. సర్జియో గోర్ వెల్లడించిన ఈ విషయంతో అది మరోసారి రుజువయింది.

**తుది దశకు ట్రేడ్ డీల్**

ఇక, రెండు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం గురించి అమెరికా రాయబారి ప్రస్తావిస్తూ.. ట్రేడ్ డీల్ పై తుది దశకు చేరుకున్నాం. చాలా అంశాల్లో ఏకాభిప్రాయం కుదిరింది. కేవలం ఒకటి లేదా 2 శాతం ఉత్పత్తులపై అంగీకారానికి రావాల్సి ఉంది. అతి త్వరలోనే ఈ ఒప్పందంపై ప్రకటన వస్తుందని వెల్లడించారు. ఈ సందర్భంగా ట్రంప్ భారత పర్యటన గురించి సెర్గియో గోర్ మాట్లాడారు. భారత్‌లో పర్యటించేందుకు అమెరికా అధ్యక్షుడు ఎదురుచూస్తున్నారని, మధ్యంతర ఎన్నికలకు ముందే ఈ పర్యటన ఉండొచ్చని తెలిపారు.

# అమెరికా బెదిరింపులకు లొంగేది లేదు



అమెరికాతో కుదిరిన అవగాహన ఒప్పందాన్ని(ఎంఓయూ) తాము గౌరవిస్తామని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ స్పష్టం చేశారు. అయితే, అగ్రరాజ్యం బెదిరింపులు, రెచ్చగొట్టే చర్యలు కొనసాగితే మాత్రం తగిన విధంగా స్పందిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ విషయంలో ఏమాత్రం వెనుకాడబోమని తేల్చి చెప్పారు. అమెరికా ఒత్తిళ్లకు లొంగబోమని, దేశ గౌరవాన్ని కాపాడే విధానాన్నే అనుసరిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పెజెష్కియాన్ పోస్టు పెట్టారు.

పరస్పర అవగాహన అనేది రెండు వైపులా ఉండాలి. అమెరికా ఒప్పందానికి కట్టుబడి ఉంటే, మేమూ మా బాధ్యతలను పూర్తి స్థాయిలో నిర్వర్తిస్తాం. అసంబద్ధమైన యుద్ధోన్మాద వ్యాఖ్యలు, నిరాధార బెదిరింపుల విషయంలో హేతుబద్ధతతో నిర్ణయాలు తీసుకుంటాం. కానీ చర్య తీసుకోవాల్సిన పరిస్థితి వస్తే మాత్రం ధైర్యంగా, దృఢంగా దేశాన్ని రక్షిస్తాం’ అని పెజెష్కియాన్ ఎక్స్‌లో స్పష్టం చేశారు.

అమెరికా–ఇరాన్ మధ్య ఇటీవల కుదిరిన అవగాహన ఒప్పందం అమలుపై అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో పెజెష్కియాన్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. జూన్ 17, 18 తేదీల్లో కుదిరిన ఇస్లామాబాద్ అవగాహన ఒప్పందం ప్రకారం లెబనాన్‌లో సైనిక చర్యలను నిలిపివేయడం, హోర్ముజ్ జలసంధిని కనీసం 60 రోజుల పాటు పూర్తిగా తెరిచి ఉంచడం, యురేనియం నిల్వల అంశంపై చర్చల ద్వారా పరిష్కారం వంటి అంశాలపై ఇరు దేశాలు అంగీకరించాయి. అయితే ఒప్పందం కుదిరిన కొన్ని రోజులకే ఇటీవల ఇరుదేశాల మధ్య మళ్లీ ఉద్రిక్తతలు మొదలయ్యాయి. లెబనాన్‌లో ఇజ్రాయెల్–హెజ్బొల్లా మధ్య ఘర్షణ పెరగడంతో ఇరాన్ తాత్కాలికంగా హోర్ముజ్ జలసంధిని మూసివేయడం పరిస్థితిని మరింత క్లిష్టంగా మార్చింది.

మరోవైపు ఇరాన్ అణు కేంద్రాలను ఐక్యరాజ్యసమితి పరిశీలకులు తనిఖీ చేయడానికి టెహ్రాన్ అంగీకరించిందా, లేదా? అనే విషయంలో అమెరికా, ఇరాన్ పరస్పర విరుద్ధ ప్రకటనలు చేశాయి. ఈ నేపథ్యంలో పెజెష్కియాన్ తాజా వ్యాఖ్యలు ఇరాన్ ప్రజలకు భరోసా కల్పిస్తూనే, అమెరికాకు స్పష్టమైన సంకేతాలు పంపినట్లయ్యింది.

# 13 ప్రాణాలు కాపాడిన 'సునామీ'



వెనెజువెలాలో ఇటీవల సంభవించిన జంట భూకంపాలు పెను విషాదాన్ని మిగిల్చాయి. ఈ విపత్తు జరిగి వారం రోజులు కావొస్తున్నా.. ఇంకా వేలాది మంది జాడ తెలియట్లేదు. శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం సహాయక సిబ్బంది ముమ్మరంగా అన్వేషిస్తున్నారు. ఈ సహాయక చర్యల్లో ఓ జాగిలం అసాధారణమైన సేవలు అందించి హీరోగా నిలిచింది. విపత్తు ప్రతిస్పందన బృందానికి చెందిన ఎనిమిదేళ్ల ‘సునామీ’ తన శిక్షకుడు జార్జ్ బీన్స్‌తో కలిసి 13 మందిని గుర్తించి వారి ప్రాణాలను నిలబెట్టగలిగింది. ఒకప్పుడు కరకాస్ వీధుల్లో అనారోగ్యం, ఆకలితో అలమటించిన ఈ శునకాన్ని ఓ మహిళ చేరదీశారు. అనంతరం దాని తెలివితేటలు గమనించి విపత్తు ప్రతిస్పందన నిర్వహణ సంస్థలో శిక్షణ ఇవ్వడం ప్రారంభించారు. భవనాల శిథిలాల కింద చిక్కుకున్న వారిని గుర్తించే నైపుణ్యంపై ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. 2023లో తుర్కియే, సిరియాల్లో సంభవించిన భూకంపం అనంతరం సహాయక చర్యల్లో.. వెనెజువెలాలో వరదల సమయాల్లోనూ సునామీ కీలక పాత్ర పోషించింది. తాజాగా సంభవించిన భూకంపంలో కారాకస్లో 8 అంతస్థుల భవనం శిథిలాల కింద చిక్కుకున్న 60 ఏళ్ల వృద్ధుడిని ‘సునామీ’ గుర్తించడంతో రక్షణ బృందాలు విజయవంతంగా ఆ వ్యక్తిని బయటకు తీశాయి. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్గా మారాయి. దీంతో సునామీ దేశవ్యాప్తంగా హీరోగా నిలిచింది.

# బంగారం వెదజల్లుతున్న అగ్ని పర్వతం!



ప్రకృతిలో దాగిన నిగూఢ రహస్యాలు మానవుల ఊహకు కూడా అందటం లేదు. మంచు పలకల మధ్య అగ్నిపర్వతం ఉండటమే ఒక వింత. అలాంటిది ఆ అగ్నిపర్వతం ఏకంగా బంగారం వెదజల్లుతోందంటే నమ్మగలరా? సాధారణంగా అగ్నిపర్వతాలు లావా, బూడిద, విషవాయువులను వెదజల్లడం సాధారణమే. కానీ అంటార్కిటికాలోని మౌంట్ ఎరెబస్ అగ్నిపర్వతం మాత్రం బంగారాన్ని కూడా గాల్లోకి వెదజల్లుతోంది. ఈ అగ్ని పర్వతం రోజుకు సుమారు 6,000 డాలర్లు (దాదాపు 5.67 లక్షలు)... ఏటా రూ.18.9 కోట్ల విలువైన బంగారం ధూళి గాల్లోకి విరజిమ్ముతున్నట్లు జియోఫిజికల్ పరిశోధనలు వెల్లడించాయి. 1991 నాటి సర్వే ప్రకారం.. రాస్ ద్వీపం సమీపంలో ఉన్న ఎరెబస్ అగ్నిపర్వతం రోజుకు 80 గ్రాముల బంగారు ధూళిని గాల్లోకి విరజిమ్ముతోంది. ఈ అగ్నిపర్వత లావా నుంచి విడుదలయ్యే వాయువులు స్వచ్ఛమైన బంగారు సూక్ష్మ కణాలను మోసుకెళు_న్నాయని శాస్త్రవేత్తలు గుర్తించారు. అవి అంటార్కిటిక్ మంచు పై స్థిరపడటానికి ముందు 1,000 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తాయని తెలిపారు. ఇవి చాలా సూక్ష్మ కణాలు కావడంతో వాటిని సేకరించడం లేదా వాణిజ్యపరంగా వినియోగించడం సాధ్యం కాదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

ఎలక్ట్రాన్ మైక్రోస్కోప్‌ను ఉపయోగించి.. 60 మైక్రోమీటర్ల వరకు వ్యాసం కలిగి ఉండే ఈ బంగారు స్ఫటికాలను గుర్తించినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. లావాతో పాటు స్వచ్ఛమైన బంగారు సూక్ష్మ స్ఫటికాలను వాతావరణంలోకి ఈ అగ్ని పర్వతం విడుదల చేస్తోందని చెప్పారు. అగ్నిపర్వత వాయువుల్లో బంగారం దొరకడం పూర్తిగా అసాధారణ విషయమేమీ కాదని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. హవాయిలోని కిలావుయా, ఇటలీలోని మౌంట్ ఎట్నా, అలాస్కాలోని ఆగస్టీన్, మెక్సికోలోని ఎల్ చిచోన్ వంటి అగ్నిపర్వతాల వద్ద కూడా స్వల్ప మొత్తంలో బంగారాన్ని గుర్తించామన్నారు.

స్పోర్ట్స్
చైతన్యరథం

# భారత్ పుంజుకుంటుందా?



- నేటి నుంచి ఇంగ్లాండ్‌తో టీ 20 సిరీస్
- వైభవ్‌కు స్థానంపైనే అందరి దృష్టి

ఐర్లాండ్ తో టీ20 సిరీస్ దారుణ ఓటమి నుంచి ఇంకా తేరుకోని టీమిండియా మరో సిరీస్‌కు సిద్ధమైంది. బుధవారం నుంచి ఇంగ్లాండ్, భారత్ మధ్య ఐదు మ్యాచ్‌ల 20 సిరీస్ మొదలుకానుంది. పసికూన ఐర్లాండ్ చేతిలో వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓటమిపాలై అప్రతిష్టపాలైన భారత జట్టు.. బలమైన ఇంగ్లాండ్‌ను వారి సొంతగడ్డపై ఎలా నిలువరిస్తుందా అని క్రికెట్ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో ఐర్లాండ్ సిరీస్లో చేసిన తప్పులను ఇంగ్లాండ్‌లో పునరావృతం చేయకూడదని భారత్ భావిస్తోంది. బెల్‌ఫాస్ట్‌లో బౌన్సీ పిచ్ పై పూర్తిగా విఫలమైన భారత బ్యాటర్లు.. ఇప్పుడు ఇంగ్లీష్ కండిషన్స్‌కు తగట్టు రాణించేందుకు నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇంగ్లాండ్ టూర్లో విజయవంతం కావాలంటే జట్టు మొత్తం సమష్టిగా రాణించాలి. తన సారథ్యంలో తొలి టీ 20 సిరీస్ కోల్పోయిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్.. ఇంగ్లాండ్‌తో సిరీస్‌లో స్థాయి తగ్గట్టుగా రాణించాలని అభిమానులు కోరుకుంటున్నారు.

ఐర్లాండ్ పై యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ అరంగేట్రం చేస్తాడని అంతా భావించినా అది జరగలేదు. వైభవ్‌కు అవకాశం ఇవ్వకుండా విమర్శలపాలైన టీమిండియా మేనేజ్ మెంట్ ఇంగ్లాండ్‌పై కచ్చితంగా అతడిని ఆడించే అవకాశాలున్నాయి. బుధవారం జరిగే తొలి టీ20లోనే వైభవ్ అరంగేట్రం ఉండటం ఖాయంగా కనిపిస్తోంది.

ఐర్లాండ్‌పై విఫలమైన సంజు శాంసన్, ఇషాన్ కిషన్‌ల్లో ఒకరిని బెంచ్‌కి పరిమితం చేసి అభిషేక్ తో కలిసి వైభవ్‌ను ఓపెనర్‌గా పంపే ఛాన్స్ ఉంది. ఒకవేళ అవకాశం వస్తే వైభవ్ ఇంగ్లాండ్ బౌలర్లను ఎలా ఎదుర్కొంటాడనేది ఆసక్తికరంగా మారింది. ఐపీఎల్ 2020లో ప్రపంచ స్థాయి బౌలర్ల బౌలింగ్‌ను సైతం ఊచకోత కోసిన ఈ కుర్రాడు పేస్ కు అనుకూలించే ఇంగ్లాండ్ పిచ్‌లపై ఎలా ఆడతాడో చూడాలి. ముఖ్యంగా జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో వైభవ్ జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే వీరిద్దరూ ఐపీఎల్లో రాజస్థాన్ రాయల్స్‌కు ఆడారు. వైభవ్ బలహీనతలు ఏంటో ఆర్చర్‌కు తెలిసి ఉండొచ్చు.

**కలవరపెడుతున్న తిలక్ ఫామ్**

ఇక హైదరాబాద్ తిలక్ వర్మ భారత టీ20 జట్టులో గత కొంతకాలంగా కీలక సభ్యునిగా కొనసాగుతున్నాడు. అయితే అతడి ప్రస్తుత ఫామ్ టీమ్ మేనేజ్మెంట్‌ను కలవరపెడుతోంది. ముఖ్యంగా స్ట్రైక్ రేట్ పరంగా తిలక్ తీవ్ర నిరాశపరుస్తున్నాడు. ఐర్లాండ్ సిరీస్లో తొలి మ్యాచ్లో 21 బంతుల్లో 19 పరుగులు చేసిన తిలక్.. రెండో టీ20లో 45 బంతుల్లో 55 రన్స్ చేశాడు. స్పిన్నర్లను ఎదుర్కోవడంలో కూడా తిలక్ ఘోరంగా విఫలమవుతున్నాడు. ఐపీఎల్-2025 నుంచి స్పిన్నర్లపై అతడి స్ట్రైక్ రేట్ కేవలం 115.50 మాత్రమే. మిడిలార్డర్లో స్పిన్ బాగా ఆడే బ్యాటర్లు అవసరం. కానీ తిలక్ మాత్రం తన లోపాన్ని సరిదిద్దుకునే ప్రయత్నం చేయడం లేదు.

**వాషింగ్టన్ సుందర్ రోల్ ఏంటి?**

ఇక ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ జట్టులో ఎందుకు ఉన్నాడో తెలియడం లేదు. పేరుకే ఆల్‌రౌండర్ కానీ, అతడి సేవలను మేనేజ్మెంట్ ఉపయోగించుకోవడం లేదు. ఐర్లాండ్ సిరీస్లో ఆడిన ఒకే మ్యాచ్లో అతడు కేవలం ఒకే ఓవర్ వేశాడు. అది కూడా 16 వ ఓవర్ లో బౌలింగ్ ఇవ్వడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. డెత్ ఓవర్ల బౌలర్ కాని సుందర్‌కు అంత ఆలస్యంగా బంతిని ఎందుకు ఇచ్చారో ఎవరికి అర్థం కాలేదు. ఆ ఓవర్లో అతడు ఏకంగా 19 పరుగులు సమర్పించుకున్నాడు. సుందర్ సగటున మ్యాచ్‌కు 2 ఓవర్లు కూడా వేయడం లేదు. 16 మ్యాచ్‌ల్లో అవకాశం ఇచ్చినా కేవలం 30.2 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేశాడు. ఇక బ్యాటింగ్ లోనూ అతని స్థానంపై స్పష్టత లేదు. 18 మ్యాచ్‌ల్లో అతను బ్యాటింగ్ చేసింది కేవలం 11 సార్లు మాత్రమే. అలాంటప్పుడు సుందర్‌ను ఎందుకు టీ20లకు ఎంపిక చేస్తున్నార్నని మాజీలు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు.

**బలంగా ఇంగ్లాండ్ బ్యాటింగ్ ఆర్డర్**

హ్యారీ బ్రూక్, జోస్ బట్లర్, జోర్డాన్ కాక్స్, జాకబ్ బెతెల్, విల్ జాక్స్, ఫిల్ సాల్ట్, టామ్ బాంటన్ వంటి ఆటగాళ్లతో ఇంగ్లాండ్ బ్యాటింగ్ ఆర్డర్ బలంగా కనిపిస్తోంది. వీరిని అర్ష్ దీప్ సింగ్, ప్రసిద్ధ కృష్ణ, హర్షిత్ రాణా, శివమ్ దూబె, ప్రిన్స్ యాదవ్ లతో కూడిన పేస్ దళం ఎలా కట్టడి చేస్తుందో చూడాలి.

తొలి మ్యాచ్‌కు అతిథ్యం ఇవ్వనున్న చెస్టర్-లె-స్ట్రీట్ లోని రివర్‌సైడ్ గ్రౌండ్ మైదానం బౌలర్లకు అనుకూలిస్తుంది. ఇక్కడ గత ఎనిమిది మ్యాచ్లో బౌలర్లదే ఆధిపత్యం. సగటు స్కోరు 138 కాగా... అత్యధిక స్కోరు 195. ఈ మ్యాచ్ భారతకాలమానం ప్రకారం బుధవారం రాత్రి 10 గంటలకు మొదలుకానుంది.

**ఐదు టీ20ల సిరీస్ కోసం ఇరు జట్ల వివరాలు**

భారత్: శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), రవి బిష్ణోయ్, అభిషేక్ శర్మ, సూర్యాంక్ షెడ్గే, ప్రసిద్ధ కృష్ణ, సంజు శాంసన్ (వికెట్ కీపర్), వైభవ్ సూర్యవంశీ, అక్షర్ పటేల్, హర్షిత్ రాణా, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, అర్షదీప్ సింగ్, శివమ్ దూబె, ప్రిన్స్ యాదవ్..

ఇంగ్లాండ్ హ్యారీ బ్రూక్ (కెప్టెన్), రెహాన్ అహ్మద్, జోఫ్రా ఆర్చర్, సోనీ బేకర్, టామ్ బాంటన్, జాకబ్ బెతెల్, జోస్ బట్లర్, జేమ్స్ కోల్స్, జోర్డాన్ కాక్స్, సామ్ కరన్, లియామ్ దాసన్, విల్ జాక్స్, సాకిబ్ మహమూద్, ఆదిల్ రషీద్, ఫిల్ సాల్ట్, జోష్ బంగ్ ల్యాక్ వుడ్

## హర్మన్ సారథ్యంలోనే..

- ఆసియా క్రీడలకు భారత మహిళా క్రికెట్ జట్టు ప్రకటన



ఈ ఏడాది ఆసియా గేమ్స్‌లో పాల్గొనే భారత మహిళల క్రికెట్ జట్టును బీసీసీఐ మంగళవారం ప్రకటించింది. ఈ జట్టుకు హర్మన్ ప్రీత్ కౌర్ కెప్టెన్‌గా వ్యవహరించనుండగా.. స్మృతి మందానను వైస్ కెప్టెన్‌గా నియమించారు. ఇటీవల మహిళల టీ20 ప్రపంచకప్ టోర్నీ నుంచి మన జట్టు కనీసం సెమీ ఫైనల్‌కు కూడా చేరకుండానే నిష్క్రమించిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ హర్మన్‌పై మేనేజ్మెంట్ నమ్మకం ఉంచి.. ఆసియా క్రీడలకు సారథ్య బాధ్యతలను అప్పగించింది.

ప్రపంచకప్‌లో బరిలోకి దిగిన జట్టులోని మిగతా సభ్యుల్లోనూ పెద్దగా మార్పులు చేయలేదు. వికెట్ కీపర్ బ్యాటర్ యస్తికా భాటియాను మాత్రమే తప్పించి.. ఆమె స్థానంలో జి. కమిలినిని ఎంపిక చేశారు. ప్రపంచకప్ టోర్నీ సమయంలో గాయపడిన శ్రేయాంక పాటిల్‌కు ఆసియా క్రీడల్లోనూ స్థానం కల్పించారు. అయితే, టోర్నీకి ముందు ఆమె ఫిట్‌నెస్ నిరూపించుకోవాల్సి ఉంటుంది.

జపాన్ వేదికగా సెప్టెంబరు 19 నుంచి అక్టోబరు 4 వరకు ఆసియా క్రీడలు జరగనున్నాయి. 2023లో చైనా వేదికగా జరిగిన ఆసియా క్రీడల్లో టీమ్ ఇండియా మహిళల జట్టు స్వర్ణం గెలుచుకున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది మన అమ్మాయిలు డిఫెండింగ్ ఛాంపియన్‌గా టోర్నీలో దిగనున్నారు.

**భారత జట్టు ఇదే..**

హర్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షెఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ, రిచా ఘోష్, జి.కమిలిని, భారతి ఫుల్మాలి, శ్రీ చరణి, రేణుకా ఠాకూర్, క్రాంతి గౌడ్, అరుంధతి రెడ్డి, శ్రేయాంక పాటిల్, రాధా యాదవ్, నందిని శర్మ

## ఫిఫా ప్రపంచ కప్ నాకౌట్‌లో మరో సంచలనం

### పెనాల్టీ షూటౌట్‌లో నెదర్లాండ్స్‌పై మొరాకో విజయం



ఫిఫా ప్రపంచ కప్‌లో మరో సంచలన విజయం నమోదైంది. ఉత్కంఠభరిత పోరులో మొరాకో జట్టు పెనాల్టీ షూటౌట్‌లో నెదర్లాండ్స్‌ను మట్టికరిపించింది. 3-2 తేడాతో నెదర్లాండ్స్‌ను ఓడించి రౌండ్ ఆఫ్ 16 (ప్రీ క్వార్టర్స్) కు మొరాకో అర్హత సాధించింది. తొలుత నిర్ణీత సమయం వరకు ఇరుజట్లు 1-1తో సమంగా నిలవడంతో.. పెనాల్టీ అనివార్యమైంది. పెనాల్టీ షూటౌట్‌లో మొరాకో గోల్‌కీపర్ యాసిన్ బౌనూ కీలక పాత్ర పోషించాడు. నెదర్లాండ్స్ ఐదో షాట్‌గా వచ్చిన క్రెసెన్సియో సమర్విల్లే ప్రయత్నాన్ని అద్భుతంగా అడ్డుకుని జట్టుకు ఆధిక్యాన్ని అందించాడు. అనంతరం ఇస్మాయిల్ సాబిరీ చివరి పెనాల్టీని గోల్‌గా మలిచి మొరాకోకు చారిత్రక విజయాన్ని అందించాడు. ఈ విజయంతో రౌండ్ 16కు చేరుకున్న మొరాకో.. శనివారం కెనడాతో తలపడనుంది.

జర్మనీ ఇంటికి..

ఫిఫా ప్రపంచ కప్ మాజీ ఛాంపియన్ జర్మనీకి భారీ షాక్ తగిలింది. రౌండ్ ఆఫ్ 32లో పరాగ్వేతో జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో జర్మనీ 3-4 తేడాతో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించింది. పెనాల్టీ షూటౌట్‌లో జర్మనీపై పరాగ్వే సంచలన విజయం నమోదు చేసింది. నిర్ణీత సమయంలోపు ఇరు జట్లు 1-1తో సమంగా నిలవడంతో పెనాల్టీ షూటౌట్ రౌండ్ నిర్వహించారు. అయితే ప్రపంచ కప్ చరిత్రలోనే తొలిసారిగా పెనాల్టీ షూటౌట్‌లో జర్మనీ పరాజయం పాలవ్వడం గమనార్హం.

2014లో ప్రపంచకప్ గెలిచిన తర్వాత నాకౌట్ దశలో పెద్దగా రాణించని జర్మనీకి ఇది మరో నిరాశాజనక ముగింపుగా నిలిచింది. మరోవైపు ప్రపంచ కప్ చరిత్రలోనే పరాగ్వేకు ఇది అత్యంత చిరస్మరణీయ విజయం. తదుపరి రౌండ్‌లో ఫ్రాన్స్- స్వీడన్ మ్యాచ్ విజేతతో పరాగ్వే తలపడనుంది.

## బంగ్లాకు జింబాబ్వే షాక్



- ఏకైక టెస్ట్‌లో ఇన్నింగ్స్ 85 పరుగులతో విజయం

ఇటీవలి కాలంలో టెస్ట్ క్రికెట్లో వరుసగా రాణిస్తున్న బంగ్లాదేశ్‌కు జింబాబ్వే భారీ షాకిచ్చింది. హరారే వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన ఏకైక టెస్ట్ మ్యాచ్లో ఇన్నింగ్స్ 85 పరుగుల తేడాతో జింబాబ్వే చారిత్రాత్మక విజయాన్ని సాధించింది. టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే పరుగుల పరంగా జింబాబ్వేకు ఇదే అతిపెద్ద విజయం కావడం విశేషం. ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ తమ తొలి ఇన్నింగ్స్ లో 140 పరుగులకే కుప్పకూలింది. యువ పేసర్ న్యూమన్ న్యామురి నాలుగు వికెట్లతో బంగ్లా పతనాన్ని శాసించగా.. కెప్టెన్ నగరవా, బ్రాడ్ ఎవాన్స్, ముజురాబ్నీ తలా రెండు వికెట్లు సాధించారు.

బంగ్లా బ్యాటర్లలో మోమినల్ హక్(60) ఒక్కడే రాణించాడు. అనంతరం జింబాబ్వే తమ తొలి ఇన్నింగ్స్‌లో 410 పరుగుల భారీ స్కోర్ చేసి ఆలౌటైంది. జింబాబ్వే బ్యాటర్లలో ఓపెనర్ ఇన్నోసెంట్ కాయా (140) భారీ సెంచరీతో కదం తొక్కాడు. బ్రియాన్ బెన్నెట్(60), మాధవీరే(77), ఎర్విన్ (60) హాఫ్ సెంచరీలతో రాణించారు.

బంగ్లా బౌలర్లలో స్పిన్నర్ తైజుల్ ఇస్లాం 7 వికెట్లతో సత్తాచాటాడు. ఆ తర్వాత 270 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన బంగ్లాదేశ్ 185 పరుగులకే ఆలౌటైంది. సెకెండ్ ఇన్నింగ్స్ లో కూడా బంగ్లా బ్యాటర్లు విఫలమయ్యారు. జింబాబ్వే బౌలర్లలో ముజుర్బానీ 4, రిచర్డ్ నగరవా 3 వికెట్లు పడగొట్టారు.

జింబాబ్వే టెస్ట్ క్రికెట్ చరిత్రలో వరుసగా రెండు మ్యాచ్‌లు గెలవడం ఇది మూడోసారి కావటం గమనార్హం. జింబాబ్వే గత టెస్ట్‌లో (అక్టోబర్ 2025) ఆఫ్ఘనిస్తాన్‌పై విజయం సాధించింది.

చైతన్య రథం
సినిమా
బుధవారం 1 జూలై 2026 X

# మీరు నిజమైన హీరో..

తెరపైనే కాదు.. బయట కూడా ఎన్నో జీవితాలను నిలబెట్టిన నిజమైన హీరో పవన్ కళ్యాణ్ అని ఆయన అభిమాని, నిర్మాత బండ్ల గణేష్ అన్నారు. పవన్‌కు రొటేటర్ కఫ్‌తో పాటు భుజానికి సంబంధించిన రెండు కండరాల్లో గాయం తీవ్రత ఎక్కువగా ఉన్నందున శస్త్ర చికిత్స అవసరమని వైద్యులు నిర్ధారించారు. ఈ నేపథ్యంలో నిర్మాత బండ్ల గణేశ్ స్పందించారు. పవన్ అంత బాధను పదిహేనేళ్లుగా ఎలా భరించారోనని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో సుదీర్ఘ పోస్ట్ పెట్టారు.

పవన్ భుజానికి జరిగిన గాయం ఇప్పటిది కాదని, గబ్బర్ సింగ్ సినిమా చిత్రీకరణ సమయంలో జరిగిందని వెల్లడించారు. ఒక సంవత్సరం కాదు... రెండు సంవత్సరాలు కాదు... దాదాపు పదిహేనేళ్లుగా మీరు నడుము నొప్పి, భుజం నొప్పితో ఎంత నరకం అనుభవించారో తలచుకుంటే నా గుండె బరువెక్కిపోయిందన్నారు. బండ్ల గణేష్ అన్నారు. పవన్ కళ్యాణ్‌కు సర్జరీ అవసరం అని వైద్యులు సూచించారని తెలిసిన తరువాత రాత్రంతా నిద్ర రాలేదు... ఒకటే ఆలోచన...ఒక సంవత్సరం కాదు... రెండు సంవత్సరాలు కాదు... దాదాపు పదిహేనేళ్లుగా మీరు నడుము నొప్పి, భుజం నొప్పితో ఎంత నరకం అనుభవించారో తలచుకుంటే నా గుండె బరువెక్కిపోయింది. చిన్న పంటి నొప్పి వచ్చినా మనిషి విలవిల్లాడిపోతాడు. అలాంటిది మీరు ఇన్ని సంవత్సరాలు ఆ బాధను చిరునవ్వు వెనుక దాచుకుని జీవించడం నిజంగా అసాధారణం. నాకు ఇప్పుడు కూడా గబ్బర్ సింగ్ షూటింగ్ రోజులు కళ్లముందే కనిపిస్తున్నాయి. గుజరాత్‌లో జరిగిన ఆ ప్రమాదం... గుర్రం మీద నుంచి పడిపోయిన ఆ క్షణం... వైద్యులు వెంటనే ఆపరేషన్ చేయించుకోవాలని చెప్పిన సందర్భం... ఇవన్నీ ఇప్పటికీ నా మనసును వెంటాడుతూనే ఉన్నాయి. ఆ సమయంలో



మీరు ఒక నిర్ణయం తీసుకున్నారు. అది ఒక హీరో తీసుకున్న నిర్ణయం కాదు... మాటకు ప్రాణం ఇచ్చే మహామనిషి తీసుకున్న నిర్ణయం. ముందు సినిమా పూర్తి చేద్దాం... నిర్మాతకు ఇబ్బంది కలగకూడదు... ఇన్ని వందల మంది కష్టపడుతున్నారు... అని మీ శరీరం భరించలేని నొప్పిని గుండెల్లో దాచుకుని, ఆపరేషన్‌ను వాయిదా వేసి, షూటింగ్ పూర్తి చేసి, సినిమా విడుదలయ్యే వరకు మాకు అండగా నిలిచారు. ఒక నిర్మాతగా ఆ రోజున మీరు నాకు ఇచ్చింది ఒక హిట్ సినిమా మాత్రమే కాదు... జీవితాంతం మర్చిపోలేని ఋణం. ఆ ఋణాన్ని నేను ఏ జన్మలోనూ తీర్చలేను. ఈ రోజు మీ ఆరోగ్యం గురించి ఆలోచిస్తుంటే నా హృదయం ముక్కలవుతోంది. ఆ రోజున మీ బాధను నేను పూర్తిగా అర్థం చేసుకోలేకపోయానేమో... కానీ ఈ రోజు ఆ బాధ ఎంత పెద్దదో అర్థమవుతోంది. దేవుడిని ఒక్కటే కోరుకుంటున్నాను... మీరు అనుభవించిన ప్రతి నొప్పికి ప్రతిఫలంగా ఇకపై మీ జీవితంలో ఆరోగ్యం, ఆనందం, ప్రశాంతత మాత్రమే ఉండాలి. ఎందుకంటే మీరు తెరపై మాత్రమే కాదు... నిజ జీవితంలో కూడా ఎందరో మనుషుల జీవితాలను నిలబెట్టిన నిజమైన హీరో. మీరు ఆరోగ్యంగా నవ్వుతూ ఉండటమే... మీపై ప్రేమ ఉన్న మా అందరికీ అతిపెద్ద సంతోషం" అని పోస్టులో పేర్కొన్నారు.

పవన్ కళ్యాణ్ భుజాల కండరాలు చిట్లడంతో పరిస్థితి ఇబ్బందికరంగా మారడంతో ఆయన సోమవారం సతీమణి అన్నా కొణిదెలతో కలిసి ముంబయిలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రికి వెళ్లారు. రెండు భుజాలను పరీక్షించిన వైద్యులు రొటేటర్ కఫ్‌తో పాటు భుజాల కండరాలు తీవ్రంగా గాయపడినట్లు నిర్ధారించారు. తక్షణం శస్త్ర చికిత్స అవసరమని సూచించారు.

## టాక్సిక్.. లేడీగ్యాంగ్ కథేంటి?




కన్నడస్టార్ యష్ హీరోగా నటిస్తున్న అత్యంత ప్రతిష్ఠాత్మక, భారీ సినిమా 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ – అప్స్'. గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో కియారా అద్వానీ, రుక్మిణి వసంత్, నయనతార, హుమా ఖురేషి, తారా సుతారియా ఇలా ఎక్కువమందే హీరోయిన్స్ ఉన్నారు. ఈ చిత్రంలో వీరి పాత్రలేంటి? ఎలా ఉండబోతున్నాయి? ఏవరేం చేస్తాం అన్నది రివీల్‌చేయడానికి చిత్రబృందం ముహూర్తం ఖరారు చేసింది. జూలై 1 ఉదయం 11గంటల 33నిమిషాలకు లేడీ గ్యాంగ్ రివీల్ చేస్తున్నట్లు యశ్ ట్విట్టర్ వేదికగా పోస్ట్‌చేశారు. ఇందులో నటించే హీరోయిన్ల రోల్స్ ఎలా ఉండబోతున్నాయి అనేది తెలియాలంటే మరికొన్ని గంటలు వరకూ వేచిచూడాల్సిందే. కెవిఎన్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రం ఆగస్ట్ 26న విడుదల కానుంది.

ఇదిలా ఉండగా ఈచిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్న హ్యూమా ఖురేషీ ఈ చిత్రం గురించి ఆసక్తికరవ్యాఖ్యలు చేశారు. ఈ చిత్రం ఓ విజువల్ ట్రీట్ అని చెప్పారు. ఆమె మాట్లాడుతూ యశ్‌తో కలిసి పనిచేశాక ఆయనకు విపరీతమైన అభిమానినయ్యానన్నారు అంతకుముందు ఆయనొక పెద్దస్టార్. ఆయనకు భారీ ఫాలోయింగ్ ఉంది అని మాత్రమే నేను అనుకునేదాన్ని. కానీ ఆయన పని చేసే విధానాన్ని,డెడికేషన్ చూశాక చాలా విషయాలు నేర్చుకున్నా.ఈ సినిమా తర్వాత యశ్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతారు.

ఇటీవల ఈ చిత్రానికి సంబంధించిన 9నిమిషాల కట్‌ను వీక్షించిన ఆమె, సినిమా విజువల్ ట్రీట్‌గా ఉండనుందని స్పష్టం చేశారు. నేను ఇప్పటి వరకూ అలాంటి విజువల్స్ ఏ సినిమాలోనూ చూడలేదు. ఆ సన్నివేశాలకు ప్రేక్షకులకు ఫిదా అయిపోతారన్నారు.

ఆగస్టు 26న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో యశ్ రెండు భిన్నమైన లుక్స్‌లో కనిపించనున్నారు. ఓనం, ఈద్, రక్షాబంధన్ పండగలతో పాటు లాంగ్ వీకెండ్ కావడంతో ఈ వరుస సెలవుల్ని సద్వినియోగం చేసుకునేందుకే ఆగస్టు 26ను విడుదల తేదీగా ఖరారు చేసినట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. పీరియాడిక్ గ్యాంగ్ స్టర్ డ్రామాగా ముస్తాబైన ఈ సినిమాని గీతూ మోహన్ దాస్ తెరకెక్కించారు.

## హనీ రోజ్‌కు బిజినెస్‌మ్యాన్ క్షమాపణ

మలయాళ నటి హనీ రోజ్‌కు బిజినెస్‌మ్యాన్ చెమ్మనూర్ బహిరంగ క్షమాపణలు తెలుపుతూ ఫేస్‌బుక్ వేదికగా పోస్ట్ చేశారు. ఆమెను బాధపెట్టాలనే ఉద్దేశం తనకు లేదని, తనపై పెట్టిన క్రిమినల్ కేసును ఆమె ఉపసంహరించుకుంటారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఓ జ్యువెలరీ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో చెమ్మనూర్ తనపై లైంగిక భావనతో కూడిన వ్యాఖ్యలు చేశారని హనీరోజ్ ఆరోపించారు. దీనిపై ఆమె పోలీసులను ఆశ్రయించి కేసు నమోదు చేశారు. దీనిపై చెమ్మనూర్ క్షమాపణలు తెలిపారు. 'హనీ రోజ్‌పై నేను చేసిన వ్యాఖ్యలు ఆమెను, ఆమె కుటుంబాన్ని బాధపెట్టాయని అర్థమైంది. మనస్ఫూర్తిగా ఆమెను క్షమాపణలు కోరుతున్నా. ఈ విషయంలో సానుకూలంగా ముందుకు సాగడానికి కట్టుబడి ఉన్నానన్నారు. దీనిపై హనీరోజ్ స్పందిస్తూ.. నా లుక్స్‌పై వేసే సరదా జోక్స్, మీమ్స్‌ను నేనూ స్వాగతిస్తాను. కానీ దేనికైనా ఓ హద్దు ఉంటుంది. నాపై అసభ్యకరమైన కామెంట్స్ చేస్తే సహించను.. వారిని వదిలిపెట్టబోనన్నారు.

## ఆరు నెలలు గుర్రపుస్వారీ శిక్షణ

హీరో విజయ్ దేవరకొండ, నటి రష్మిక జంటగా నటిస్తున్న చిత్రం 'రణబాలి'. ఈ సినిమాకు రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వం వహిస్తున్నారు. వివాహం తర్వాత విజయ్–రష్మిక కలిసి నటిస్తున్న తొలి చిత్రమిదే. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలే ఉన్నాయి. ఈ చిత్రంలోని కొన్ని సన్నివేశాల కోసం విజయ్ ఆరు నెలలు గుర్రపు స్వారీ శిక్షణ తీసుకున్నట్లు సమాచారం. బేసిక్స్ నుంచి మొదలుపెట్టి, ఒకే చేత్తో గుర్రం నడపడం, అతివేగంతో పరుగెత్తడం,



యాక్షన్ సీన్స్‌లో గుర్రాన్ని పూర్తిగా కంట్రోల్లో ఉంచడం వరకు నేర్చుకున్నాడని తెలుస్తోంది. కెమెరా ట్రిక్స్‌పై ఆధారపడకుండా స్వయంగా గుర్రపు స్వారీ నేర్చుకోవాలని విజయ్ భావించినట్లు సమాచారం. 1854 – 1878 మధ్యకాలంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా, 'రణబాలి' తెరకెక్కుతోంది. ఈ మూవీలో 'ది మమ్మీ' ఫేమ్ ఆర్నాల్డ్ వోస్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. సెప్టెంబర్ 11న ఈ సినిమా థియేటర్లలో విడుదల కానుంది.

ఇక, ఈ సినిమా తర్వాత రవి కిరణ్ కోలా దర్శకత్వంలో 'రౌడీ జనార్దన'లో విజయ్ నటించనున్నారు. కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ యాక్షన్ డ్రామా డిసెంబర్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే, 'హాయ్ నాన్న' దర్శకుడు శౌర్యువ్‌తో విజయ్ కొత్త ప్రాజెక్ట్ ప్రకటించాడు. ఇందులో కృతి సనన్ హీరోయిన్ అని టాక్ వినిపిస్తోంది. కానీ, అధికారికంగా దీనిపై ఇంకా ఎలాంటి ప్రకటన రాలేదు.

# డిసెంబర్‌లో బిగ్ ఫైట్?

ఈ ఏడాది డిసెంబర్‌తో బిగ్ ఫైట్ జరగనుందా? ప్రస్తుతం వస్తున్న వార్తలను బట్టి చూస్తుంటే అలానే అనిపిస్తోంది. టాలీవుడ్‌లో ఒకప్పుడు నవంబర్, డిసెంబర్ నెలలను సినిమాల విడుదలకు అనుకూలమైనవిగా భావించేవారు కాదు. ఏ పెద్ద హీరోల చిత్రాలు కూడా ఆ సమయంలో థియేటర్ల ముందుకు వచ్చేవి కావు. అయితే కాలక్రమేణా పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. గత కొంతం కాలంగా 'అఖండ', 'పుష్ప: ది రైజ్', 'సలార్' వంటి భారీ బడ్జెట్ చిత్రాలు డిసెంబర్ నెలలో అద్భుతమైన వసూళ్లు సాధించడంతో, ఇప్పుడు ఈ సమయంపై మేకర్స్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే, ఈ ఏడాది చివర్లో ఇద్దరు దిగ్గజ హీరోల మధ్య బాక్సాఫీస్ వద్ద ఆసక్తికరమైన పోరు నెలకొననుంది.

రెబెల్ స్టార్ ప్రభాస్, దర్శకుడు హను రాఘవపూడి కాంబినేషన్‌లో వస్తున్న ప్రతిష్టాత్మక పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'ఫౌజీ'ని డిసెంబర్ 3న విడుదల చేయాలని చిత్ర బృందం నిర్ణయించుకున్నట్లు సమాచారం. స్వాతంత్ర్యానికి పూర్వం జరిగిన నేపథ్యంలో సాగే ఈ కథపై టాలీవుడ్ వర్గాల్లో భారీ అంచనాలు ఉన్నాయి. 'సీతారామం' వంటి గొప్ప విజయాన్ని అందించిన దర్శకుడు కావడం వల్ల ఈ చిత్రంపై ఆసక్తి రెట్టింపు అయ్యింది. ప్రస్తుతం వేగంగా షూటింగ్ పూర్తి చేసుకుంటున్న ఈ సినిమాకు సంబంధించి, ఆగస్టు 15న ఓ గ్లింప్స్ విడుదల కానున్నట్లు తెలుస్తోంది. ఈ గ్లింప్స్ కోసం అభిమానులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ప్రభాస్ సరసన ఇమాన్వీ ఇస్మాయిల్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం, విజువల్ వండర్‌గా ఉండబోతుందని చిత్ర యూనిట్ నమ్ముతోంది.సినిమా అప్డేట్స్

మరోవైపు, మాస్ యాక్షన్ సినిమాల స్పెషలిస్ట్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో నందమూరి నటసింహం బాలకృష్ణ నటిస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ కూడా డిసెంబర్ రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. మొదట దసరాకు విడుదల చేయాలని భావించినప్పటికీ, షూటింగ్ ఆలస్యం కావడం వల్ల డిసెంబర్ 4ను ఖరారు చేసుకున్నట్లు సమాచారం. 'వీరసింహారెడ్డి' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. కాజల్ అగర్వాల్ కథానాయికగా, థమన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఈ మూవీ గ్లింప్స్ సినిమాపై అంచనాలను పెంచేసింది. దీంతో నందమూరి అభిమానులు ఈ సినిమాపై భారీ ఆశలు పెట్టుకున్నారు.




ఒక్క రోజు వ్యవధిలోనే ప్రభాస్, బాలకృష్ణ వంటి అగ్ర హీరోల సినిమాలు బాక్సాఫీస్ వద్ద పోటీ పడనుండటం తెలుగు చలనచిత్ర పరిశ్రమలో చర్చనీయాంశమైంది. ఈ ఇద్దరు స్టార్ హీరోల సినిమాలతో డిసెంబర్ నెలాఖరు బాక్సాఫీస్ వద్ద పండుగ వాతావరణం నెలకొనడం ఖాయంగా కనిపిస్తోంది. డిసెంబర్ నెలను బ్యాడ్ సీజన్ అనే కాలం పోయి, ఇప్పుడు అది బిగ్ సీజన్‌గా రూపాంతరం చెందడం సినీ పరిశ్రమలో పెద్ద మార్పుకు నిదర్శనం.